# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, డిసెంబరు 8, 2005

12 వ శా. స. V స. వాల్యూం -- VIII నంబరు --5

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 17

## THURSDAY, THE 8th DECEMBER, 2005

**12 L.A. V S. VOL-- VIII No. - 5**

**17 - Agrahayan , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీమతి కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. అశోక్‌రావు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( ఐదవ సమావేశము : ఐదవరోజు )**

**గురువారము, డిసెంబరు 8, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. సభా సమక్షములో ఉంచిన పత్రములు

6. ప్రభుత్వ బిల్లు

1. 2005, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ) బిల్లు

(ప్రదిపాదించబడినది)

7. లఘు చర్చ

అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, రిజర్వేషన్ల గురించి

8. ప్రభుత్వ బిల్లులు

1. 2005, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.22 )
2. 2005, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాలకై మార్పిడి ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.25 )
3. 2005, ఆంధ్రప్రదేశ్ జీవన ఎరువుల (మానిటరింగు, నాణ్యత నియంత్రణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.30 )
4. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (మూడవ సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.26 )

(ఆమోదించబడినవి )

----------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Sri T. Devender goud Garu and others regarding precarious conditions in Government Hospitals is dis-allowed.

The other Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding withdrawal of G.O.Ms.No.137 posting of wife and husband to one place ie., Hyderabad against the recommendations of Girglani Commission is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding appointing of doctors and providing of medicines etc., in teaching hospitals and also banning of private practice is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding providing of various equipment, medicines, posting of medical and non-medical staff and other basic amenities in Government hospitals is dis-allowed.

The last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding establishment of a University in Karimnagar is dis-allowed.

Today we have a lot of Agenda. We have 304s listed and Short Discussions are also there.

( తెలుగుదేశం, సిపిఐ, సిపిఐఎం, టిఆర్ఎస్ పక్షాలకు చెందిన గౌరవ సభ్యులు తమ తమ సీట్ల వద్ద లేచి నిలబడ్డారు.)

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘన చేయగలిగిన జీవో సార్.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్సు చాలా ఉన్నాయి. దయచేసి సహకరించండి. ఏవైతే కామన్ ఇష్యూస్ ఉన్నాయో వాటి మీద I will take a decision. I will speak to you and I will find a way out. విజయరామారావు గారూ, yesterday I told you and found the way out. నిన్న కూడా మీరు లేవనెత్తిన అంశాలకు మార్గం చూపించాను. నేను మొదటే చెప్పాను, కామన్ ఇష్యూస్ ఏవైతే ఉన్నాయో వాటికి పరిష్కారం చెబుతాను అని.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట) : ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చాలా మంది ఆసుపత్రులలో చనిపోతున్నారు అధ్యక్షా.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): పేదల వైద్యానికి సంబంధించింది.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : వైద్యం గురించి సార్.

మిస్టర్ స్పీకర్ : మీరు లేవనెత్తిన కామన్ ఇష్యూస్ గురించి నన్ను కలవండి. I will find a way out. You meet me in my Chambers . నిన్న కూడా వారు లేవనెత్తిన అంశాలకు మార్గం చూపించాను. ఈ రోజు కూడా I will find a way out. నేను చెప్పాను, you can meet me. ఈ రోజు ఎజెండా చాలా ఎక్కువ ఉంది. Between 10. 45 and 11.00 I am closing the entire Question Hour. తర్వాత 304లు, షార్టు డిస్కషన్లు ఉన్నాయి. మీరు సహకరిస్తేనే ఈ రోజు ఎజెండా కంప్లీట్ చేయడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే, it won't be possible. You are being given an opportunity to raise various issues. విజయరామారావు గారూ, నర్సింహయ్య గారూ, వెంకట రెడ్డి గారూ, కేశవ్ గారూ, దీనిపైన నేను ఇంతకు ముందే చెప్పాను. దీనికి ఒక మార్గం ఉంది. I have already stated. I will find a way out.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు ' మురికి కూపాలుగా మారిన ప్రభుత్వ ఆసుపత్రులు, చోద్యం చూస్తున్న పాలకులు, ప్రభుత్వ మొద్దు నిద్ర లేవాలి, ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరాలి మారాలి, మందుల కొరత, వైద్యుల కొరత, పరికరాల కొరత, పేషెంట్ల ప్రాణాలను హరిస్తున్న ప్రభుత్వం ' ; టిఆర్ఎస్ పక్షానికి చెందిన గౌ. సభ్యులు ' 137 జీవోను వెంటనే రద్దు చేయాలి' అంతర్జిల్లా బదిలీల అనుమతులు, స్థానికేతర ఉద్యోగుల దిగుమతులు, గిర్గ్లాని నివేదిక చెత్తబుట్టలోకేనా?, తెలంగాణా యువత చెట్టు పుట్టలేనా? 610 జీవోను తక్షణమే అమలు చేయాలి, 610 జీవో అమలుకు మోకాలు అడ్డవద్దు, తెలంగాణా యువత పొట్ట కొట్టవద్దు ' అనే నినాదాలు కలిగిన ప్లకార్డులను ప్రదర్శించారు.)

మిస్టర్ స్పీకర్ : మీరిచ్చిన అడ్జర్నుమెంటు మోషన్సును చదివేను. చదివి, వాటిని డిసెలవ్ చేశాను. మీరు ఎంత చెప్పినా I will be repeating the same.

డా. జి. విజయరామారావు : రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించారు.

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ రోజు డాక్టర్సు గురించి క్వశ్చన్ ఉంది. దానిలో టైము ఇవ్వండి.

MR. SPEAKER: Question Hour is to start now. క్వశ్చన్స్‌కి ఎంత సమయం ఇస్తే అన్ని ప్రశ్నలు అడగవచ్చు. దయచేసి కూర్చోండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి : దానికి సంబంధించిన ప్రశ్న ఉంది. దానిలో అవకాశం ఇవ్వండి.

డా. జి. విజయరామారావు : 137 జీవో రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించిందా లేదా? ప్రభుత్వం ఎందుకు గమనంలోకి తీసుకోలేదు?

మిస్టర్ స్పీకర్ : మీకు చెప్పాను, నిన్న కూడా కలిశారు, you are only wasting the time of the House. ఏ అంశాన్ని ఏ విధంగా చర్చించాలో చెబుతాను. ఈ విధంగా అయితే సమయం కోల్పోతారు.

డా. జి. విజయరామారావు : తెలంగాణాకు అన్యాయం చేసే 137 జీవోను రద్దు చేయాలి.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావు గారు, Please conserve some energy. The House will run for some more days. మీకు చెప్పాను. మీరు మాట్లాడింది ఏదీ రికార్డుల్లోకి పోవడం లేదు. అడ్జర్నుమెంటు మోషన్సు చదివేను. డిస్‌ఎలవ్ చేశాను. Yesterday you came and met me. I have showed the way. ఈ సమస్యలన్నీ చర్చ ద్వారా పరిష్కారం అవుతాయి. అల్లరితో కాదు. కూర్చోండి.

డా. జి. విజయరామారావు : రాష్ట్రపతి ఉత్తర్వుల కంటే ఎక్కువ ఉందా?

మిస్టర్ స్పీకర్ : చర్చకు వచ్చినపుడు మాట్లాడండి. Not now. You are a senior Member. You know how the House functions. ఈ 15 రోజులూ అల్లరికే కేటాయిద్దామా? మీరు నిర్ణయం చేసి చెప్పండి. ప్రశ్నోత్తరాల టైములో మీరు సమయం కోల్పోతున్నారు. I have already told you. సమస్యలు చర్చ ద్వారా పరిష్కారం అవుతాయి. ఈ చర్చ ఎప్పుడు ఏ సమయం అన్నది నన్ను కలవండి. నిన్న కలిశారు, I have showed the way. Kindly take your seat.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## దొమ్మాట నియోజకవర్గంలో కరువు

ప్రశ్న నెం.31(3968)

శ్రీ ఎస్ . రామలింగారెడ్డి (దొమ్మాట)- గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. మొత్తం రాష్ట్రం భారీ వరదలతో బాధ పడుతూ ఉండగా దొమ్మాట నియోజకవర్గంలో అనావృష్టి, కరువు పరిస్థితులు ఇంకా నెలకొని ఉన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ. అయితే, దొమ్మాట నియోజకవర్గంలో అనావృష్టి పరిస్థితిని నివారించి, ఉపశమింప చేయడానికి కార్యక్రమాలను చేపట్టడానికి ఏదేని ప్రతిపాదన ఉన్నదా ;

ఇ. అయితే, కరువు, అనావృష్టి సమస్యను తగ్గించడానికి ఉపాధి హామీ పథకం క్రింద పనులను, ఇతర సహాయక పనులను ఎప్పటిలోగా చేపడతారు?

**రెవిన్యూ, సహాయ, పునరావాసం, యువజన సర్వీసుల శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు ) :**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పనం కాదు.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురిసి, ప్రాజెక్టులు, పెద్ద పెద్ద చెరువులు నిండినప్పటికీ దొమ్మాట నియోజకవర్గంలో ఉన్న 500 కుంటలు, 76 చెరువులలో కేవలం 3-4 చెరువులు తప్ప మిగిలిన వాటిలో నీళ్లు రాలేదు. అక్కడ కరువు పరిస్థితుల వల్ల రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావులు ఏర్పడుతున్నాయి. 76 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆత్మహత్యలు చేసుకున్న వారికి కాంపెన్సేషను ఇచ్చే స్కీమును మొదట దొమ్మాట నుంచే స్టార్టు చేశారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అలా ఉండగా, కరువే లేదని మంత్రి గారు సమాధానం చెబితే, ఒక ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ' ఈ జిల్లాలో అసలు ప్రభుత్వం ఉందా? ' అని. ఇది మేము అడిగింది కాదు, సుప్రీం కోర్టు ఒక కమిషనును నియమించింది.

ఉ.8.40

హమీందార్ అనే సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ అక్కడ పరిస్థితిని పరిశీలించి, అక్కడ జరుగుతున్న ఆకలి చావులను చూసి చలించిపోయారు. అసలు జిల్లాలో ప్రభుత్వం వుందా అని వారు క్వశ్చన్ చేసారు కూడా. వాస్తవంగా జిల్లా కలెక్టర్ కూడా అక్కడ చెరువులు, కుంటలూ నిండలేదని, పడిన వర్షపాతం కూడా సాధారణ వర్షపాతం కంటే మైనస్‌లో వుందని గవర్నమెంట్‌కు నివేదిక పంపించారు. మంత్రిగారికి అది చేరిందో లేదో తెలియదు. వాస్తవంగా అక్కడ కరువు పరిస్థితులు వుండి రైతులు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, అక్కడ అటువంటి పరిస్థితులు లేవని మంత్రిగారు చెప్పడం కరెక్ట్ కాదు.

కాబట్టి అక్కడ వెంటనే ప్రభుత్వం పెర్‌ఫెక్ట్‌గా సర్వే జరిపించి, ఆహార హామీ పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నాను. గతంలో చేసిన పనులకు కూడా అక్కడ బియ్యం ఇవ్వలేదు. దుబ్బాక మండలంలో ఎం.పి.పి. కార్యాలయానికి కూలీలు వచ్చి, ఎం.పి.పి.ని, అధికారులనూ దిగ్బంధించారు. పర్యాటక శాఖా మంత్రి గారి గజ్వేల్ నియోజక వర్గం మా నియోజక వర్గానికి ప్రక్కనే వుంది, అక్కడ వున్న పరిస్థితి మేడమ్ గారికి కూడా తెలుసు. సిద్ధిపేట నియోజక వర్గం మొత్తం మీద ఇదే పరిస్థితి వుంది. అందువల్ల మేడమ్ గీతారెడ్డి గారి దగ్గర అవసరమైన సమాచారాన్ని సేకరించి మా కరువు ప్రాంతంపై కనికరం చూపి అదనపు నిధులు కేటాయించాలని నా రిక్వస్ట్.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రాష్ట్రంలో మిగతా ప్రాంతాలతో పోల్చినపుడు మెదక్ జిల్లాలో వర్షపాతం తక్కువ వున్న మాట వాస్తవమే. దొమ్మాట నియోజక వర్గానికి సంబంధించి 5 మండలాలలో రికార్డయిన వర్షపాతాన్ని మనవిచేస్తాను. దుబ్బాక

మండలంలో సాధారణ వర్షపాతం తో పోల్చినపుడు (–) 11, మ(రిదొడ్డి మండలంలో (–) 46, సిద్ధిపేటలో (–) 15, దౌలతాబాద్‌లో (–) 9.4, దుగటలో (–) 8.6 వర్షపాతం నమోదు కావడం జరిగింది.

గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నేను తప్పకుండా పరిశీలిస్తాను. కాని సమస్య ఏమిటంటే, ఈ సి.ఆర్.ఎఫ్. నార్మ్స్ అనేవి 4 అంశాల మీద ఆధారపడి ఫిక్స్ చేయడం జరుగుతుంది. మొదటిది వర్షపాతం. ఈ వర్షపాతం కండిషన్ దొమ్మాట నియోజక వర్గానికి ఫిట్ ఇన్ కాలేదు. ప్రధానమైన కండిషన్ ఫిటిన్ కానప్పుడు మనం డ్రౌట్‌గా డిక్లేర్ చేసినప్పటికీ ఉపయోగం లేదు. అయినా మనం డిక్లేర్ చేసినట్లయితే అందుకు అబ్జెక్షన్ వస్తుంది. అట్లాగే 3, 4 అంశాలను పరిగణనలోకి తీసుకుంటాము. ఆ ప్రాంతంలో క్రాప్డ్ ఏరియాను తీసుకుంటే, ఆ పర్టిక్యులర్ కాన్‌స్టిట్యుయెన్సీలో 50 శాతం కంటే ఎక్కువ ఏరియా క్రాప్డ్ ఏరియా లోకి వచ్చినట్లుగా నివేదికలో వుంది. ఇంక ఈల్డింగ్ రిపోర్టు కూడా మనం పరిగణనలోకి తీసుకోవలసి వుంది. అది ఇంకా మనకు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి అందవలసి వుంది. ఆ రిపోర్టు విషయంలో మనం శాటిస్‌ఫై అయినట్లయితే కనుక మనం తగు చర్యలను తీసుకునే అవకాశం వుంది.

మనకు కలెక్టర్ ఇచ్చిన నివేదిక ప్రకారం దానిని డ్రాట్ ఏరియాగా డిక్లేర్ చేయడం సాధ్యమయ్యే విషయం కాదు. దేశ వ్యాప్తంగా మనం రూపొందించుకున్న నార్మ్స్ ఫిట్ ఇన్ అయితే తప్ప డ్రౌట్ డిక్లేర్ చేయడం సాధ్యపడదని మీకు తెలియజేస్తున్నాను. డ్రౌట్‌గా డిక్లేర్ చేయలేదు కాబట్టి అక్కడ కూలీలకు ఎటువంటి కార్యక్రమాలనూ అమలు చేయడం లేదని పేర్కొనడం కరెక్ట్ కాదు. ఇప్పటి కే అనేకమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అక్కడ ఫుడ్ గ్రెయిన్స్ కూడా రిలీజ్ చేయడం జరిగింది. ఇంకా అవసరమైన కార్యక్రమాలను చేపట్టడం కూడా జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ, గౌరవ సభ్యుల అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తూ, కలెక్టర్ నుంచి మరొకసారి నివేదికను తెప్పించుకుని పరిశీలించడం జరుగుతుంది.

అట్లాగే ఇప్పుడు 20,000 టన్నుల బియ్యాన్ని మెదక్‌కు ఎలాట్ చేయడం జరిగింది. అది రేపో, ఎల్లుండో వారింకి చేరే అవకాశం వుంది.

శ్రీ ఎస్.రామలింగారెడ్డి : అధ్యక్షా, నా రిక్వస్ట్ ఏమిటంటే, వర్షపాతం నమోదు చేసే పరికరాలు ఎప్పుడో తుప్పు పట్టిపోయాయి. వాస్తవంగా వర్షపాతం నమోదు చేసే పరికరాలు సరిగా పనిచేయడం లేదు. వర్షం, వర్షపాతాన్ని నమోదు చేసే కేంద్రం వున్న భవనం వద్ద పడుతోంది కాని, వేరే చోట్ల పడడం లేదు. వర్షం కూడా ఒక చోట పడితే మరొక చోట పడడం లేదు. చెరువులు ఎండిపోయి వున్నాయి, అదే మీకు చక్కని ఉదాహరణ. వర్షపాతం నమోదును బట్టి చూస్తే చాలా అన్యాయం అవుతుంది. ఎండిపోయిన చెరువులు కళ్లకు కట్టినట్లు కనపడతాయి, పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు (సిద్దిపేట) : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, 20,000 టన్నుల బియ్యాన్ని పంపించడం జరిగిందని అన్నారు. వాస్తవంగా 30,000 టన్నుల బియ్యం అవసరమైతే 20,000 టన్నుల బియ్యాన్ని పంపించామని అంటున్నారు కాని ఇప్పటి వరకూ అందులో ఒక్క టన్ను కూడా మెదక్ జిల్లాకు చేర లేదు. 4, 5 మండలాల్లో మండల కేంద్రాలకు తాళాలు వేయడం, రోజూ కూలీలు వచ్చి గొడవ పడడం జరుగుతోంది.

నిజంగా పేదలు పనులు చేసిన తరువాత 2, 3 నెలలకు వారికి బియ్యం ఇస్తే, వారు అమ్ముకోక ఏమి చేస్తారు ? వారు ఆకలి మీద వున్నపుడు, పని చేసిన వెంటనే బియ్యాన్ని అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. చాలా జిల్లాలలో వారికి పంపించిన 20000 టన్నులు, 30000 టన్నుల బియ్యం వాడుకోకుండా అట్లాగే వుంది. వాటిని అవసరం వున్న చోట్లకు తరలించవచ్చు కదా ? పనికి ఆహార పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో విడుదల చేసిన బియ్యం చాలా జిల్లాలలో

వాడకుండా అట్లానే వుంచారు. అటువంటి జిల్లాలలో వున్న బియ్యాన్ని మైనస్ వర్షపాతం వున్న మెదక్ జిల్లా వంటి జిల్లాలకు కేటాయించవచ్చు కదా ? ఆ విధంగా బియ్యాన్ని పంపించి, ఆ ప్రాంతాలలో వున్న పేద వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, వర్షపాతాన్ని మెజర్ చేసే ఎక్విప్‌మెంట్ తుప్పు పట్టి పోయిందని అన్నారు, దానిని పరిశీలించడం జరుగుతుంది, దానిని రెక్టిఫై చేయడం కూడా జరుగుతుంది. జిల్లా కలెక్టర్ నుంచి ఇంకొక సారి నివేదికను తెప్పించుకుని గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను పరిశీలించడం జరుగుతుంది. డ్రౌట్ అనేది ప్రభుత్వం డిక్లేర్ చేస్తే సరిపోదు. డ్రౌట్ డిక్లేర్ చేసిన తరువాత దానిని సస్టెయిన్ చేసేటందుకు కొన్ని రికార్డులను మెయిన్‌టెయిన్ చేయగలగాలి. దానికి అన్ని నార్మ్స్ సరిపోవాలి.

మరొకసారి జిల్లా కలెక్టరు నుంచి నివేదికలను తెప్పించుకోవడం జరుగుతుంది. అట్లానే మెదక్‌లో చేపట్టిన డ్రౌట్ వర్క్స్‌కు సంబంధించి 20,000 టన్నుల బియ్యం ఇవ్వడం జరిగింది. బ్యాలెన్స్‌ను పరిశీలించి వారికి అవసరమైన మేరకు బియ్యాన్ని రిలీజ్ చేయడం జరుగుతుంది. అట్లాగే రిలీజ్ చేసిన బియ్యం సరిగ్గా యుటిలైజ్ అయ్యేటట్లుగా ఆదేశాలు కూడా ఇవ్వడం జరుగుతుంది.

### పర్యాటక స్థలంగా ఉదయగిరి అభివృద్ధి

ప్రశ్న నెం.32(4171)

శ్రీ ఎం.చంద్రశేఖర రెడ్డి (ఉదయగిరి)- గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ఉదయగిరి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఏదైనా ప్రతిపాదన వుందా ?

ఆ) అయితే, ప్రస్తుతం ఆ ప్రతిపాదన ఏ దశలో వుంది ?

ఇ) సర్వే పని పూర్తి అయిందా, అంచనాకు సంబంధించిన సమగ్ర నివేదిక అందిందా ?

ఈ ) పర్యాటక కేంద్రంగా ఉదయగిరిని ఎప్పటిలోగా ప్రకటిస్తారు ?

**గౌరవ పర్యాటక, చక్కెర శాఖా మాత్యులు ( డా. జె.గీతారెడ్డి):**

అ) అవునండి

ఆ) ప్రాథమిక దశలో వుంది

ఇ) లేదండీ

ఈ) ఉదయగిరిని ఒక పర్యాటక ప్రాంతంగా గుర్తించే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ ఎం.చంద్రశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఉదయగిరి నియోజక వర్గం నెల్లూరు జిల్లాలో జిల్లా కేంద్రం నుంచి సుమారు 100 కిలో మీటర్ల దూరంలో వుంది. ఉదయగిరికి చాలా గొప్ప చరిత్ర వుంది. హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నంగా ఉదయగిరి వుంది. అక్కడ చాలా కట్టడాలు వున్నాయి. విజయనగర రాజులు దాదాపు 365 దేవాలయాలు, 365 కోనేర్లు నిర్మించడం జరిగింది. అక్కడకు ప్రతి ఆదివారం కూడా హిందూ ముస్లిం సోదరులు పిక్నిక్‌గా వెళుతూండడం జరుగుతూ వుంటుంది.

చోళ రాజులు, చాళుక్యులు పరిపాలించిన ప్రాంతం. శ్రీ కృష్ణదేవరాయలు హయాంలో చాలా కట్టడాలను నిర్మించడం జరిగింది, అవి ఈనాడు చాలా వరకూ శిథిలావస్థలో వున్నాయి. అక్కడ కైకాస్ అనే ఆయన జిల్లా కలెక్టర్‌గా వుండేటపుడు ఒక

అద్దాల మేడను కూడా నిర్మించి, అనేక మసీదులను కూడా నిర్మించడం జరిగింది. ఉదయగిరి ప్రాధాన్యతను గురించి చాలా పత్రికలు కూడా వ్రాయడం జరిగింది. కాని ఇంత వరకూ టూరిజం శాఖ తరపున ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలూ చేపట్ట లేదు. టూరిజం శాఖ వెంటనే తగు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మా ప్రాంతాన్ని ఒక ప్రత్యేకమైన పర్యాటక కేంద్రంగా గుర్తించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. జె.గీతారెడ్డి : అధ్యక్షా, మాకు కూడా ఉదయగిరి యొక్క చరిత్ర తెలుసు. విజయనగర రాజులు, చాళక్యులు, చోళులు నిర్మించిన సుమారు 300 గుళ్లు వున్నాయి, ఒక పెద్ద మసీదు, ఒక చిన్న మసీదు, మొత్తం 2 మసీదులు వున్నాయి. ఉదయగిరి హిందూ ముస్లిం యూనిటీకి ప్రతీక. కాని That is an ASI protected monument. తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసేది, it comes under ASI protected monument. మేము ఏమైనా చేయాలంటే ఎ.ఎస్.ఐ. వారి పర్మిషన్ తీసుకోవలసి వస్తుంది. It has to be about 300 meters away from the monument. .

ఉ.8.50

టూరిజం శాఖలో డీసెంట్రలైజేషన్‌చేసి కలెక్టర్‌కి అధికారాలు ఇచ్చాము. ఆయన ఒక కోటి రూపాయల వరకు టూరిజం పర్పస్‌కి వాడవచ్చు. టూరిజంకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ అక్కడ తయారు చేస్తున్నారు. నెల్లూరు జిల్లా కలక్టర్, ఉదయగిరిని కూడా టూరిజంగా అభివృద్ధి చేయాలని ప్రపోజల్ పెట్టడం జరిగింది. సుమారు రూ.11లక్షల పై చిలుకు సొమ్ము వారి దగ్గర ఉంది. ఆయన, వాటర్, టాయిలెట్స్ వంటి బేసిక్ ఫసిలిటీల కల్పన గురించి అడిగారు. తప్పకుండా ఇస్తాము. ఉదయగిరి చాలా అందమైన ప్రాంతము. దాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉన్నాము. ఉదయగిరి దగ్గర ఉన్న రంగనాయకుల స్వామి వారి విగ్రహాన్ని తీసుకు వచ్చి నెల్లూరులో పెట్టారు. టూరిజం శాఖ ద్వారా నెల్లూరులోని 'నేలకోట', 'పులికాట్' వంటి పర్యాటక ప్రాముఖ్యత గల ప్రదేశాలు ఉన్నాయి. ఉదయగిరిని కూడా అభివృద్ధిచేస్తామని తెలియజేస్తున్నాను.

## స్వాతంత్ర సమరయోధులకు పింఛను హెచ్చింపు

ప్రశ్న నెం. 33(4084)

సర్వ శ్రీ చాడ వెంకటరెడ్డి, జి. దేముడు (చింతపల్లి),పి. వెంకటరెడ్డి(మునుగోడు), షేక్ నాజర్‌వలి (విజయవాడ పశ్చిమ), ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ), పి.వెంకట్వేర్లు (బూర్గంపహాడ్) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) కేంద్ర ప్రభుత్వ పింఛనుదార్లతో సమానంగా స్వాతంత్ర్య సమరయోధులకు పింఛనును పెంచేందుకు సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందా ;

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి ?

ఇ) రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదార్లకు పింఛనును పెంచె అంశాన్ని సానుభూతితో పరిశీలిస్తామని సభకు ఇంతకుమునుపు ఆర్థిక శాఖ మంత్రిగారు హామి ఇచ్చిన విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, ఆ హామిని ఎప్పటిలోపు అమలు పర్చి స్వాతంత్ర్య సమరయోధులకు ఫించెనును పెంచడమవుతుందా?

**రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ దర్మాన ప్రసాదరావు):**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) లేదండి.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చూస్తే, చాలా ఆవేదన, బాధ కలుగుతోంది. అధికారులు వ్రాసి ఇచ్చిన వాటినే చదువు తున్నారు. స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణా విముక్తి పోరాటం వంటి అనేక పోరాటాలు చేసి, అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన వారు కొంత మంది మాత్రమే ఉన్నారు. వారు పూట గడవక, పూరి గుడిసెల్లో ఉంటున్నారు. వీరి గురించి ఒక పర్యాయం ఆలోచించాలి. దాదాపు 2500 మంది పెన్షనర్స్ ఉన్నారు. వారికి కేవలం నెలకు వెయ్యి రూపాయల చొప్పున పెన్షన్‌గా ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు15వతేదీ, 2005న స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్‌ని రూ. ఆరు వేలకు పెంచింది. రాష్ట్రంలో పెన్షన్ పొందుతున్న వారి పెన్షన్‌ని మూడు వేల రూపాయలకు పెంచాల్సిందిగా కోరుతూ, ఆర్థిక శాఖ మంత్రి గార్కి, రాజేశ్వరరావు గారితో కలిసి పెన్షనర్స్ కూడా కూడా రిప్రజంటేషన్ ఇచ్చారు. మనవతా దృక్పథంతో పెన్షనర్స్‌ని ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ విషయాన్ని ఆలోచిస్తారా, లేదా చెప్పాలి. మన పొరుగు రాష్ట్రాల్లో స్వాతంత్ర్య సమరయోధులకు అందిస్తున్న పెన్షన్ వివరాలను తెప్పించుకొని పరిశీలించండి. అక్కడ వారికి ఎక్కువగా ఇస్తున్నారు. మన రాష్ట్రంలో స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే పెన్షన్‌ని కనీసం మూడు వేల రూపాయలకైనా పెంచడానికి ఆలోచన చేస్తారా? కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులకు ఉచిత రైల్వే ట్రావలింగ్ సౌకర్యాన్ని కల్పించారు. వారితో ఒక అటెండెంట్‌ని కూడా తీసుకువెళ్ల వచ్చు. రాష్ట్రంలోని పెన్షనర్స్‌కి ఆర్.టి.సి. బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పించారు. కానీ వారి వెంట అటెండెంట్‌ని తీసుకు వెళ్లే అవకాశం కల్పించలేదు. కాబట్టి అటెండెంట్‌ని ఉచితంగా తీసుకువెళ్లే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. స్వాతంత్ర్య సమరయోధుడు మరణిస్తే, ఆయన భార్యకు పెన్షన్ ఇస్తున్నప్పటికీ, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం లేదు. కాబట్టి ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.దేముడు :- అధ్యక్షా, మొదటి బడ్జెటు సమావేశాల్లో నేను జీరో అవర్ లో ఈ అంశాన్ని ప్రస్తావించాను. అప్పుడు రోశయ్య గారు స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వం పెన్షన్ అందించే మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్‌ని అందించడం జరుగుతుందని చెప్పారు. ఇది వాస్తవమా, కాదా, మంత్రి గారు చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులకు ఉచిత రైల్వే ట్రావలింగ్ సౌకర్యాన్ని కల్పించారు. వారితో ఒక అటెండెంట్‌ని కూడా తీసుకువెళ్ల వచ్చు. రాష్ట్రంలోని పెన్షనర్స్‌కి ఆర్.టి.సి. బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పించారు. కానీ వారి వెంట అటెండెంట్‌ని తీసుకు వెళ్లే అవకాశం కల్పించలేదు. కాబట్టి అటెండెంట్‌ని ఉచితంగా తీసుకువెళ్లే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులకు వైద్య సౌకర్యాలు కల్పిస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదు. స్వాతంత్ర్య సమరయెధులు అందరూ దేశ స్వాతంత్ర్యంకోసమే పోరాడినా ఇంత వ్యత్యాసం ఎందుకని అడుగుతున్నాను. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందా, లేదా, చెప్పాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, స్వాతంత్ర్య సమరయోధులంటే ప్రభుత్వానికి గౌరవం ఉంది. కేవలం పెన్షన్ పెంచనంత మాత్రాన నిర్లక్ష్య ధోరణి అని, వారి పట్ల ఇతరత్రా భావమని చెప్పడం సబబు కాదు. గత సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తెస్తే, ప్రభుత్వం స్పందిస్తూ, సరైన సందర్భంలో ఈవిషయాలు పరిశీలిస్తామని ఆర్థిక మంత్రిగారు, నేను అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పెంపుదల చేయడానికి సాధ్యం కాదు. వారి పట్ల సానుభూతి ఉంది. మరో సందర్భంలో ఈ విషయాన్ని పరిశీలిస్తాము. ప్రభుత్వం వారిని గౌరవంగానే ట్రీట్ చేస్తోంది. ఇతర సౌకర్యాల విషయంలో కూడా ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- ఒకే రాష్ట్రం నుండి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు కేంద్ర ప్రభుత్వం ఆరు వేల రూపాయలు పెన్షన్ ఇస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెన్షన్ పొందే స్వాతంత్ర్య సమరయెధులకు వెయ్యి

రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సబబు. ఇది బాధాకరమైన విషయం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే ప్రజాస్వామ్యం బ్రతికి బట్ట కడుతోంది. తప్పకుండా వారి పెన్షన్ పెంచడానికి ప్రభుత్వం చర్యలు గైకొనాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- అధ్యక్షా,మనరాష్ట్రప్రభుత్వానికి స్వాతంత్ర్య సమరయోధుల పట్ల సంపూర్ణ గౌరవం, వారి పట్ల సానుభూతి ఉందని మంత్రి గారు చెప్పినందుకు సంతోషంగా ఉంది. వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. దాదాపు 75, 80 సంవత్సరాల పై బడిన వారు ఉన్నారు. చాలా మందికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పథకం వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వంపెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని నిలిపివేసి కేంద్రానికి వీరి కేసులు రికమండ్ చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వం ద్వారా పెన్షన్ పొందుతున్న వారి సంఖ్య అత్యధికంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలలో లేని వారికి, వారు ఏ నాలుగు రోజులో స్వాతంత్ర్య సమరం జరిపిన వారుగా గుర్తించి పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేశారు. వీరు రెండు మూడు వేల మంది కంటే ఎక్కువగా ఉండరు. గతంలో మేము ఎనిమిది సంవత్సరాల క్రితం విజ్ఞప్తి చేయగా రూ.500ల నుండి వెయ్యి రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూ.4వేల నుండి ఆరు వేల రూపాయలకు పెన్షన్ ని పెంచింది. ఒకే ఉద్యమంలో వీరంతా పాల్గొన్నప్పటికి ఒకరి పట్ల సానుభూతి ఉండి, వేరొకరిపట్ల లేకపోవడం, వారిని విస్మరించడం మంచిది కాదు. యావత్ భారత దేశంలో ఈపెన్షన్స్ ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో మన రాష్ట్రంలో కంటే ఎక్కువగా రూ. 3500ల వరకు ఇస్తున్నారు. మేము ముఖ్యమంత్రిగార్కి, రిప్రజంట్ చేయగా ఆయన పరిశీలిస్తామని, వచ్చే బడ్జెటు నుండి ఇస్తామని చెప్పారు. ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారు కూడా పరిశీలిస్తామని చెప్పారు. సానుభూతికి కొరత లేదు కానీ సహాయానికి కొరత ఉంది. భర్త చనిపోతే భార్యకు పెన్షన్ ఇస్తున్న మాదిరిగానే ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించాలి. పెన్షనర్స్ కోసం ఎంతో సొమ్ము ఖర్చు చేయడం లేదు.
ఉ.9.00

ఇవ్వాల్సి వచ్చినా రెండు లేక మూడు కోట్ల రూపాయలకు మించి ఉండదు. అందు కొరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిస్థితిని పరిశీలించి తగు విధంగా సానుకూలమైన నిర్ణయానికి రావాలని, కనీసం వారికి ఇచ్చే పెన్షన్‌ను రూ. 3 వేలకు అయినా పెంచాలని నేను మరొకసారి తమరిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సానుభూతి చూపిస్తున్నారు బాగుంది. కానీ ప్రభుత్వం కూడా సానుభూతిని చూపించడం అన్నది అర్థరహితం అయినది. అలా ఎందుకంటున్నానంటే ఈ పెన్షనును ఎవరికైతే ఇచ్చామో, ఆ పొందిన వారు అర్థాకలితో ఉన్నారు, రాని వారు ఆకలి చావులు చస్తున్నారు. నేను ఒకటే మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. మీ వద్ద వాస్తవంగా ఉన్నటువంటి, అనేక త్యాగాలు చేసి స్వాతంత్ర్య పోరాటంలో పని చేసిన వారి దరఖాస్తులు ఎన్ని పెండింగులో ఉన్నాయి? అసలు ఉన్నాయా లేవా? అలాగే మీరు ఢిల్లీకి ఎన్ని దరఖాస్తులను పంపించారు? తర్వాత నకిలీ స్వాతంత్ర్య యోధులు అనే పేరుతో ఉన్న వారికి ఈ పెన్షన్స్ పంపకం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. అసలు స్వాతంత్ర్య సమర యోగ్యులు ఎంత మంది ఉన్నారు? నిజంగా యోగ్యత కలిగిన వారంతా ఎమ్మార్వో ఆఫీసు, కలెక్టరు ఆఫీసులకు, రాష్ట్ర సచివాలయాలకు తిరిగేసరికి చాలా మందికి ఎన్నో చెప్పుల జోళ్లు అరిగిపోయాయి. ఆ విధరగా వారు తిరుగుతున్నారు. కలెక్టరాఫీసుల ముందు, సచివాలయం ముందు చూసినట్లైతే ఎంతో మంది జీవచ్ఛవాల్లా ఉన్న వారు మనకు కనిపిస్తున్నారు. నకిలీ పేరు అన్న ఆరోపణలతో , అసలు వారిని కూడా ఆపి వేయడం , వేరే ఏదో నకిలీ అంటూ కారణాలు చూపడం చేస్తున్నారు. పెంక్షన్ వచ్చిన వారు అర్థాకలితో ఉన్నారు. రాని వాళ్లను అసలు పట్టించుకునేట్లు లేరు. బిజెపి ప్రభుత్వంలో ఉండి ఇది అంతా తెలంగాణా సాయుధ పోరాటానికి చెందిన వారు అన్న మాటతో తిలోదకాలు ఇచ్చే ప్రయత్నం చేసింది. దానిని ఆ విధంగా అనవసరమైన ఇంటర్‌ప్రిటేషన్స్ ఇచ్చింది. మీరు వచ్చిన తర్వాత చూస్తారు అనుకుంటే అదీ అడియాశే అయింది. వాస్తవ విషయాలు ఒకసారి మంత్రి గారు తెలియజేయాలి. నేను సెక్రటేరియట్ పోతే అక్కడ వారు చెబుతున్నాను ఢిల్లీకి పంపించామని, అది రెవిన్యూ శాఖా మంత్రి గారికి సంబంధించినది అవునా కాదా చెప్పండి.

శ్రీ జలగం వెంకట్రావు (సత్తుపల్లి) : అధ్యక్షా, ఫ్రీడం ఫైటర్స్ విషయం చూస్తే మా ఖమ్మం జిల్లాలో అన్ని చోట్ల కంటే ఎక్కువగా ప్రాబ్లెం ఉంది. చాలా మంది ఫ్రీడం ఫైటర్స్ ఉన్నారు. ఎవరైతే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారో వాళ్లకు పెంక్షన్సు శాంక్షన్ అయినా డబ్బులు రావడం లేదు. చాలా మంది 45 సంవత్సరాల వయసు ఉన్న వారికి పెంక్షన్స్ శాంక్షన్ అయ్యాయి. అవి ఎలా అయ్యాయో ఏమో ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇంకో పెద్ద ప్రాబ్లెం ఒకటి ఉంది. దాదాపు 2,300 మంది ఫ్రీడం ఫైటర్స్ పేర్లు సెంట్రల్ గవర్నమెంటుకు పంపించడం జరిగింది. అక్కడ ఢిల్లీలో ఈ విషయమై కనుక్కుంటే, అక్కడి వారితో మాట్లాడితే ఆ 2,300 మంది అప్లికేషన్సునూ రిజెక్టు చేశారు అన్నారు. ఎందుకంటె ఫ్రీడం ఫైటర్సు ఎవరైతే ఉన్నారో వారందరికీ కేంద్ర ప్రభుతవం స్కీము అమలు పరచినప్పుడు మన అందరికీ ఇచ్చామని వారు చెప్పడం జరిగింది.

గతంలో రాజేశ్వర రావు గారి అధ్యక్షతన కమిషన్ ఒక దానిని పంపించారు. కానీ అందులో ఏజ్ రిస్ట్రిక్షన్ ఒకటి ఉంది. అక్కడ ఒక్క కేసు కూడా ప్రాసెస్ కావడం లేదు. ఇక్కడేమో మనం ఇస్తున్న డబ్బు చాలడం లేదు. కాబట్టి ఎక్కువ ఇవ్వండని అంటున్నాము. అసలు న్యాయంగా రావలసిన వారికి రావడంలేదు. వేరే వారికి రావడం అన్యాయం . దీని గురించి రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాల వద్ద డేటా బేస్డ్ లిస్ట్ లేదు. అలాంటి లిస్టలు ఉండవలసిన అవసరం ఉంది. ముందుగా మనందరం ఈ రోజు అసలు ఫ్రీడమ్ ఫైటర్సును గుర్తించవలసిన అవసరం ఉంది. ఈ విధంగా లిస్టును మనం మెయిన్టెయిన్ చేస్తే ఫ్రీడమ్ ఫైటర్స్ సర్వీసు సదుపాయాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే కష్టం అవుతుంది. పెండింగ్ ఫైల్స్ ఎక్కువ అవుతాయి. ప్రాబ్లెం ఫేస్ చేయాల్సి ఉంటుంది.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఈ ఫ్రీడమ్ ఫైటర్సు పెన్షనును పెంచాలనే ప్రతిపాదన చూసినప్పుడు, మన ఆర్థిక శాఖా మంత్రి , గౌరవ ముఖ్య మంత్రి గారు సరైన సందర్భంలో దీనిని పరిశీలిస్తామని అన్నారు. ఈ బడ్జెట్‌లో ఇది పెంచేందుకు అవకాశం లేదన్న మాట వారు చెప్పారు. తర్వాతి బడ్జెటులో చూస్తామని అని చెప్పారు. తప్పకుండా సరైన సందర్భంలో దానిని చేయడం జరుగుతుంది. పెంక్షనును ఇవ్వడంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రభుత్వం గమనించింది. సరైన సందర్భంలో తగు విధంగా చేస్తుందని తెలియజేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వం పరిశీలన కోసం ఈ పెన్షనర్సు లిస్టును పంపించడం జరిగింది. అయితే అక్కడ కొన్ని ఆరోపణలు రావడం మూలంగా విజిలెన్సు వారికి దీనిని రెఫర్ చేసే నిమిత్తం ఇవ్వడం జరిగింది. వారు రెఫర్ చేయడం జరుగుతున్నది. ఇందులో కొంతమంది అర్హతలేని వారికి పెన్షన్సు వస్తున్నాయని ఆరోపణలు రావడం వల్ల ఆ పరిధిలో పరిశీలన చేయడం జరుగుతోంది. ఆ విధంగా విషయం పరిశీలనలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని నార్మ్సు ఉన్నాయి. ఆ కండిషన్సు ఏమిటో, అవి ఫుల్‌ఫిల్ అయిన అప్లికేషన్సు ఎలా ఉండాలన్న విషయాలను అధికారులకు చెప్పారు. అవి వారికి తప్పకుండా పంపించే ఏర్పాటు చేస్తున్నాము. మాకు తెలిసి , ఆ పెన్షన్సును పుచ్చుకుంటున్న వారు కేవలం 1760 మంది చిల్లర మాత్రమే ఉన్నారు. సరైన సందర్భంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ పెంక్షన్‌ను ఇన్‌క్రీజ్ చేసే విషయం పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question No.34( 4273) is postponed at the request of the Member.

## పోలీసు కానిస్టేబుళ్లపై మోటారు వాహనాల నుండి వెలువడుతున్న పొగల ప్రభావం

ప్రశ్న నెం.35(4112)

శ్రీ గుమ్మడి నరసయ్య (ఇల్లందు) – గౌరవనీయులైన హోం శాఖ ఇమంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రమంతటా ముఖ్యంగా హైదరాబాదు, సికిందరాబాదు, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాలలో వాహనాలు విడుదల జేసే వాయువుల వల్ల పొగత్రాగని ట్రాఫిక్ కానిస్టేబుళ్లలో కార్బోక్సీ హిమోగ్లోబిన్ విపరీతంగా పెరిగిపోయి వారిలో గుండె పని చేయడం ఆగిపోతున్న విషయం వాస్తవమేనా?

ఆ. రక్త పరీక్షలో ఈ పెరుగుదలను కనుగొనడానికి పోలీసు శాఖ యొక్క వైద్య కేంద్రాలలో అట్టి సౌకర్యం లేని విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి గారు (శ్రీ కె. జానారెడ్డి ) :**

అధ్యక్షా సమాధానంలో కొంత మార్పు చేయడం జరిగింది, దానిని సభ్యులకు అందజేయడం జరిగింది.

అ. ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిలో నిశ్వాస కార్బన్ మోనాక్సైడ్ స్థాయిని గురించి, పొగ, వాయు కాలుష్యంతో దానికి గల సంబంధం గురించి హైదరాబాదులోని ఉస్మానియా వైద్య కళాశాల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జనరలు, ఛాతీ ఆసుపత్రి 2003 మార్చిలో ఒక అధ్యయనాన్ని నిర్వహించింది. ట్రాఫిక్ పోలీసు వారి రక్తంలో కార్బన్ మోనాక్సైడ్ పరిమాణం పెరిగినట్లుగా తెలిసింది. కాని, గుండె పని చేయకుండా ఆగిపోతుందన్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదు.

ఆ. రక్త పరీక్షలో ఈ పెరుగుదలను కనుగొనడానికి పోలీసు శాఖలో ప్రస్తుతం ఆ సౌకర్యం లేదు. వైద్య పరీక్ష కోసం ట్రాఫిక్ పోలీసులను హైదరాబాదులోని ఉస్మానియా వైద్య కళాశాల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జనరలు, ఛాతీ ఆసుపత్రికి పంపడమవుతున్నది.

ఇ. హైదరాబాదు ట్రాఫిక్ బ్రాంచిలో 25-7-2004 తేదీన స్వాస్ కేంద్రాన్ని ప్రారంభించడమయింది. ఆ కేంద్రంలో వారానికొకసారి ట్రాఫిక్ సిబ్బందికి తాజా ఆక్సిజన్ ను ఇవ్వడమవుతున్నది. రక్తంలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయిని తగ్గించడంలో ఇది ఉపయోగకరంగా ఉంటుంది ఆక్సిజన్ బార్‌గా స్వాస్ కేంద్రంలో ట్రాఫిక్ బ్రాంచికి చెందిన అందరు అధికారులకు , సిబ్బందికి ఉచితంగా ఆక్సిజన్‌ను సమకూర్చడమవుతున్నది . ట్రాఫిక్ బ్రాంచికి చెందిన అందరు అధికారులకు, సిబ్బందికి కాలుష్య నిరోధక నోస్ మాస్క్‌లను పంపిణీ చేయడమయింది.

రాష్ట్రంలోని ట్రాఫిక్ పోలీసు వారందరికీ అటువంటి మాస్క్‌లను పంపిణీ చేయడానికి నిర్ణయించడమైనది అంబర్‌పేట లోని పోలీసు హాస్పిటల్‌లో వైద్య పరీక్ష కోసం పరికరాలను ఏర్పాటు చేయడానికి కూడా నిర్ణయించడమైనది.

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో ఈ ట్రాఫిక్ పోలీసులకు సంబంధించి నటువంటి విషయంలో డాక్టర్సు ఉస్మానియా హాస్పటల్‌కు సంబంధించిన డాక్టర్సు, అక్కడ శ్వాసకు సంటబంధించి నటువంటి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అంటున్నారు. అలాగే నోస్ మాస్క్‌లను సప్లై చేస్తున్నామని అంటున్నారు. ఈ రోజు ఇక్కడ పని చేస్తున్నటువంటి కానిస్టేబుల్స్ అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితి ఉంది. ఇక్కడ మన వద్ద పోలీసు స్టేషన్సులో పోలీసు శాఖలో అటువంటి అవకాశం లేదని అన్నారు. నిజంగానే లేదు. ఉస్మానియాలో కూడా అలాంటి పరికరాలు, వైద్య సదుపాయాలు లేవని నాకు తెలిసిన విషయం.

ముఖ్యమైనటువంటి విషయం ఏమంటే అవసరం వచ్చినప్పుడు కానిస్టేబుల్స్ యశోదా హాస్పటల్‌లో చూపించుకుంటున్నారు. అక్కడ వారు ఆ పరీక్షలు చేయడానికి రూ. 400 తీసుకుంటున్నారు. ఆ విధంగా పరీక్షకు రూ. 400 పెట్టి వైద్యం చేయించుకునేందుకు కానిస్టేబుల్స్‌కి ఏ విధంగా అవకాశం ఉంటుందో ఒకసారి మనం గమనించాలి. అదే విధంగా ఈ పరిస్థితిలో వాళ్లకు సంబంధించిన విషయాలను అన్నింటినీ పరిశీలించి, పరీక్షించిన గ్రూప్ ఆఫ్ డాక్టర్సు, రఘూత్తమ రెడ్డి , తిప్పన్న, జంపన్న, ఈశ్వర రెడ్డి, ప్రసాద్ గార్లు వారు పరీక్షించిన 660 మందిలో 175 మంది కానిస్టేబుల్స్‌కు ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులు ఉన్నాయని తెలిపారు. అలాగే మనకు వైద్య పరీక్షలు చేసేటువంటి వసతులు తక్కువగా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ వసతులు కల్పించడానికి రాబోయే కాలంలో రిఎంబర్స్‌మెంట్ బెనిఫిట్స్ ఏమైనా చూపించగలరా? అలాగే మాస్కుల విషయంలో , ఇక్కడ ఆ మాస్కులు అన్నవి చాలా తక్కువ పరిమితి కలిగిన కాలుష్యాన్ని నిరోధించగలిగినవి ఉన్నాయి, పూర్తి స్థాయి రక్షణ కల్పించలేకపోతున్నాయి. అందువల్ల వారు పూర్తి బాధ్యతగా ఉండి సేవలు చేయించుకోవాలంటే వారికి సంబంధించిన విషయాలలో ప్రభుత్వం స్పందించాలనే విషయాన్ని నేను తమకు గుర్తు చేస్తున్నాను.
ఉ.9.10

వారికి సంబంధించిన విషయంలో ప్రభుత్వాన్ని స్పందించాలనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, నగరంలో కాని నగరం చుట్టుప్రక్కల రోజు రోజుకు పెరుగుతున్నటువంటి వాహన కాలుష్యం అట్లాగే నగర పరిసర ప్రాంతాలలో అనేక పరిశ్రమల ద్వారా బయటకు వస్తున్నటువంటి కాలుష్యం ద్వారా ఈ సమస్య ఉత్పన్నం అవుతుంది. ఇది కేవలం పోలీస్ శాఖకే కాదు నగర వాసులందరిని పట్టిపీడిస్తున్న సమస్య. పోలీస్ కానిస్టేబుల్ కాని పోలీస్ సిబ్బంది డ్యూటి నుంచి దిగిపోగానే వారికి రక్త పరీక్ష చేస్తే కార్బన్ మోనాక్సైడ్ అధికంగావున్నా ఇంకా మీరు బ్రహ్మాండంగా నిర్ధారించగల్గుతారు. డ్యూటి చేసిన తరువాత ఇంటిలో ఉన్న వాళ్లను పరిక్ష చేస్తే మీ రిపోర్టులో తక్కువ వచ్చే అవకాశం వున్నది. వాళ్లకి నోస్ మాస్క్‌లు ద్వారా దీనిని మనం అరికట్టలేము. దీనిని పూర్తి స్థాయిలో అరికట్టాలంటే నగరంలో ఉన్నటువంటి పురాతన వాహనాల సంఖ్యను క్రమబద్దీకరిస్తే తప్ప,ఈ బెడద తగ్గదు. నగరం చుట్టుప్రక్కల ఉన్న పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యాన్ని కట్టుదిట్టం చేయకపోతే ఈ సమస్య నుంచి తప్పించుకోలేము. పురాతన వాహనాలను క్రమబద్దికరించే దానికి ప్రభుత్వ పరంగా మీరు తీసుకున్న చర్యలు ఏమి? అలాగే కంప్రెస్ట్ గ్యాస్ ద్వారా కూడా వాహనాలను నడిపించగల అవకాశాలు ఉన్నాయి. అనేక నగరాలలో ఈ విధంగా అవలంభిస్తున్నట్టు సమాచారం ప్రభుత్వం దగ్గర వున్నది. డీజల్, పెట్రోల్, ఇతర మార్గాల ద్వారా వాహనాలు నడిపి ఈ కాలుష్యాన్ని అరికట్టలేము.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, కార్బన్ మోనాక్సైడ్ యొక్క పరిమాణం ట్రాఫిక్ పోలీసుల్లో కొంత పెరుగుతున్న మాట. ఇవి అన్నీ నేను స్పష్టంగా చెప్పాను. అదే విధంగా వాస్తవం కేవలం పోలీస్‌శాఖే కాదు ప్రజలందరికి సంబంధించిన విషయం వాతావరణ కాలుష్యం పెరుగుతూ వుండడం మూలనా వాహనాల రద్దీ పెరిగి విడుస్తున్న కాలుష్యం ఎక్కువ భాగం అక్కడ ఉన్నటువంటి ట్రాఫిక్ పోలీసులకు, ఇతరులకు, మొత్తంగా పొల్యూషన్ తగ్గించే విధానం చేపట్టాలి. దీని కొరకు ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు నుంచి ఈ క్రమబద్దీకరణ వాయు కాలుష్యం తగ్గించడానికి కొన్ని చట్టపరమైన నిర్ణయాలు చేయడం జరిగింది. ఇంకా పూర్తిగా అమలులోకి తీసుకోలేదు. దీనికి మున్సిపల్ కార్పొరేషన్, ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు, చర్యలు తీసుకుంటాయి. అందులో నేను ఒక సభ్యుడ్ని. ఇది ప్రభుత్వ పరిశీలనలో వున్నది . కాలుష్యాన్ని తగ్గించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాను. కాని ఈ ప్రశ్నకు సంబంధించినంతవరకు ట్రాఫిక్ పోలీస్ విషయంలో ఉస్మానియా అసుపత్రిలో లేదని చెప్పి సభ్యుడు చెబుతున్నాడు. ఉస్మానియా అసుపత్రిలో, ఛాతి ఆసుపత్రిలో ఈ పరికరాలు ఉన్నాయి. అయినా సరిపోవడం లేదు కాబట్టి ఈ ప్రశ్న వచ్చిన తరువాత డిపార్టుమెంటు నుంచి నేను తీసుకున్నాను. అంబర్‌పేటలో ఉన్న పోలీసు హాస్పటల్‌లో ఎక్విప్‌మెంటు ఏర్పాటు చేసి వెంటనే వారికి పరిక్ష చేయడానికి ఏర్పాటు జరుగుతుంది. నోస్ మాస్క్‌వల్ల పూర్తిగా తగ్గించలేమని తెలిసినప్పటికి కొంత బాగాన్ని కంట్రోల్

చేయడానికి వీలు వుంటుంది. అదే విధంగా స్వాస్ కేంద్రం నుంచి ఆక్సిజన్ అందచేయడంలో కొంత భాగాన్ని కంట్రోల్ చేయడానికి వున్నది. టెంపరరీగా అవసరమైనటువంటి కంట్రోల్ తీసుకొని దీనిని అరికట్టడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

## హైదరాబాదులో ఇ.ఎస్.ఐ. సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణానికై భూమి

ప్రశ్న నెం. 36(4012)

Sri Devineni Rajasekhar (Kankipadu) and Sri K. Partha Sarathy (Vuyyuru)- Will the Minister for Labour, Employment, Training and Factories be pleased to state :

a) whether it is a fact that the land for construction of ESI Super Speciality Hospital in Hyderabad City, has not been allotted; and
b) if so, the time by which the land will be allotted for construction of the above hospital ?

**MINISTER FOR LABOUR, EMPLOYMENT, TRAINING AND FACTORIES (SRI G. VINOD):**

a) The land is identified in Ranga Reddy District and the same has been communicated to Employees' State Insurance Corporation (ESIC), Government of India, New Delhi, for approval.
b) The identified land will be allotted for construction, immediately after Employees' State Insurance Corporation (ESIC), Government of India, New Delhi, fulfills all the required formalities in this regard.

శ్రీ ఎం .ఎ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, ఇన్సూరెన్సు అనేటటువంటిది ఇప్పుడు వర్కర్సుకు చాలా అన్యాయం జరుగుతుంది. మామూలుగా ధర్మాసుపత్రులకు ప్రజలు ఎవరైనా పోవచ్చు. ఎప్పుడైతే వర్కర్స్ ఇన్సూర్ చేస్తారో. ఆ వర్కర్స్ చూడవలసిన అవసరం వారికి సంక్షేమం, వైద్యం అందించవలసిన అవసరం, ఇన్సూరెన్సు డిపార్టుమెంటు (ఇఎస్ఐ) డబ్బులు వర్కర్స్ దగ్గర నుంచి తీసుకుంటారు. కాని సూపర్‌స్పెషాల్టీ ఆసుపత్రి లేనందువల్ల ఉస్మానియా ఆసుపత్రికో, గాంధీ ఆసుపత్రికో రిఫర్ చేస్తున్నారు. నిజామ్ తదితర కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయమంటే మాకు డబ్బులేదు, ఖర్చు అయితే చేయం . మీకు 65, 85 వేలు రూపాయలు ఇస్తాము అంతకు మించి ఇవ్వమని చెబుతున్నారు. ప్రభుత్వ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి హైద్రాబాదు వస్తే న్యాయం జరుగుతుంది. ఎందుకంటే వాళ్ల డబ్బులు ఇన్‌వాల్వుమెంటు ఉంది. వాళ్లు ఇన్స్యూర్ చేసివున్నారు. ప్రభుత్వం సైట్ ఇవ్వడం లేదని వాళ్లు అంటున్నారు. ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కట్టడం లేదని వీళ్లు అంటున్నారు. వర్కర్స్ విషయం నిర్మాణాత్మకంగా లేదు. కాబట్టి ఫార్మాలిటీస్ తరువాత ఇస్తామని అంటున్నారు. ఫార్మాలిటీస్ ఎవరు చేయాలి? ఫార్మాలిటీస్ చేయవలసింది ప్రభుత్వం. తక్షణం సైట్ ఎలొకేట్ చేయండి. సెంట్రల్ గవర్నమెంటు డబ్బులు ఇస్తే సంవత్సరం లేకపోతే రెండు సంవత్సరాల లోపల కట్టివేయండి.

SRI G. VINOD : It is a fact that the employees need immediate attention on the medical side. The Government of India has been advised and requested that we need to have their concurrence for setting up of a Super Speciality Hospital and the Hospital is going to come up with a cost of Rs.50 crores. The land which is being allotted by the State Government is being put to see that the best Speciality is provided to the workmen and the Government is totally concerned about it. The ESI Corporation in Delhi has been requested because they take the major share of the contribution which is being provided by the workmen and the Delhi authorities take up this because the ESI Corporation is under the control of the Ministry of Labour, the Government of India. The Government of Andhra Pradesh has got a role to play. But they will have to do in concurrence alongwith the Government of India. They are taking all possible steps to see that this Hospital is inaugurated in the quickest timeframe and the construction work will commence in the shortest possible time. Should be in three months' time.

శ్రీ కె.పార్థసారధి: అధ్యక్షా, నిన్న ఒక ప్రశ్నకు సమాధానంగా వైద్య శాఖా మాత్యులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన పూర్తి సదుపాయలు లేవని వారు చెప్పారు. ఈ పరిస్థితులలో కార్మికులు తప్పనిసరి పరిస్థితులలో ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితులలో ప్రయివేటు ఆసుపత్రిలలో పెట్టిన ఖర్చు రియంబర్సుమెంటు చేయమంటే ప్రభుత్వ ఆసుపత్రులలో చేయించుకోలేదు ప్రయివేటు ఆసుపత్రులలో చేయించుకున్నారు అని చెప్పి కార్మికులకు రియంబర్సుమెంటు ఇవ్వడం లేదు .

ఉ.9.20

అంతేకాకుండా ఇ.ఎస్.ఐ. డాక్టర్స్ పర్మిషన్ లేకుండా ప్రైవేట్ హాస్పటల్స్‌కు వెళితే పేమెంట్స్ అడుగుతున్నారు. ఆరోగ్యం చెడిపోయి ఆందోళనకర పరిస్థితులు ఉన్నప్పుడు ఏ సౌకర్యం ఉంటే అది వినియోగించుకోవాలి. పర్మిషన్ తీసుకునేంతవరకు ఆగలేరు. వెంటనే సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి కట్టాలి, లేకపోతే ప్రైవేట్ హాస్పటల్స్‌లో చేయించుకున్నప్పటికీ ఆ బిల్స్‌ను రీఇంబర్స్ చేసుకునే సౌకర్యం కార్మికులకు కలుగచేయాలి.

శ్రీ టి. హరీష్‌రావు: కేంద్రంలో మంత్రిగా ఉన్నటువంటి చంద్రశేఖరరావుగారు ఇ.ఎస్.ఐ. సూపర్ స్పెషాలిటి హాస్పటల్స్ దేశంలో నాలుగు నిర్మించదలచి, అందులో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో రూ.50 కోట్లతో నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మిగిలిన రెండు చోట్ల హాస్పటల్ నిర్మాణంకొరకు స్థలం కేటాయించటం జరిగింది. పనులు కూడా ప్రారంభించారు. కాని మన రాష్ట్రంలో ఇంతవరకు స్థలం కేటాయించలేదు. ఆ విషయమై కేంద్ర మంత్రివర్యులు రెండుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగారితో మాట్లాడటం కూడా జరిగింది. వెంటనే స్థలం కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామని కూడా చెప్పారు. స్థలం వెంటనే కేటాయించమని రిమైండర్స్ వచ్చినప్పటికి కూడా రాష్ట్రప్రభుత్వంనుండి అంతగా స్పందనలేదు. ఈ విషయంలో ప్రత్యేకమైన చొరవతో వారు సూపర్ స్పెషాలిటి హాస్పటల్ కట్టటానికి నిధులు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నప్పటికీ రాష్ట్రప్రభుత్వ స్పందన సరిగాలేనందున లేట్ అవుతున్నది. కనుక వెంటనే స్థలం కేటాయించాలని కోరుతున్నాను. మన రాష్ట్రంనుండి మంత్రివర్యులుగాని, సెక్రటరీగారుగాని కేంద్రానికి వెళ్లి పర్స్యూచేసి పనులు వెంటనే ప్రారంభించే విధంగా, కేంద్రప్రభుత్వంనుండి వచ్చిన ఈ అవకాశాన్ని వెంటనే ఉపయోగించుకునే విధంగా ప్రయత్నించాలని కోరుతున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్(నెహ్రూ): అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ. లాస్ట్ టైమ్ కేంద్రప్రభుత్వం ఇ.ఎస్.ఐ. సూపర్ స్పెషాలిటి హాస్పటల్స్‌క్రింద సుమారు రూ.500 కోట్లు మిగులు బడ్జెట్ ఉన్నదని ఎనౌన్స్ చేయటం జరిగింది. అందులో రూ.200 కోట్లతో సూపర్ స్పెషాలిటి హాస్పటల్ కట్టటానికి సిద్ధంగా ఉన్నట్లు సెంట్రల్ గవర్నమెంట్ ప్రకటించినది. ముంబాయి, కలకత్తా, హైదరాబాద్ నగరాలలో సూపర్‌స్పెషాలిటి హాస్పటల్స్ నిర్మించాలని నిర్ణయించిన కేంద్రప్రభుత్వం ఆ విషయమై రాష్ట్రప్రభుత్వాన్ని అడిగితే ఇప్పటివరకు స్పందించలేదు. 25 ఎకరాల స్థలం అడిగినప్పటికీ మనవైపునుండి స్పందన లేదు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు పోటీపడి 25 ఎకరాల స్థలం ఇస్తామని ముందుకువచ్చాయి. ఈ సమస్య లక్షలాదిమంది కార్మికులకు సంబంధించిన సమస్య కాబట్టి దయచేసి ప్రభుత్వం వెంటనే స్పందించి 25 ఎకరాలను కేటాయించాలి. బడా వ్యాపారస్తులకొరకు మనం వందల ఎకరాలు ఇస్తున్నాము. ఇది మన కార్మికులకు సంబంధించిన సమస్య. కాబట్టి 25 ఎకరాలను సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌కు ఎలాట్‌చేయాలి. సెంట్రల్ మినిస్టర్ చంద్రశేఖరరావుగారు రియాక్ట్ అవుతున్నారు. మన స్టేట్ గవర్నమెంట్ వెంటనే ఏర్పాటుచేయకపోతే ఆ ప్రాజెక్ట్ మన చెయ్యిదాటిపోతుంది. తప్పకుండా దానిమీద ఇంట్రెస్ట్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, కార్మికులకుగాని లేక వారి కుటుంబ సభ్యులకుగాని ఏవైనా వైద్యపరమైన అవసరాలు వస్తే వారు ఇ.ఎస్.ఐ. హాస్పటల్‌కు వెళితే అవసరాన్నిబట్టి గాంధీ లేక ఉస్మానియా ఆసుపత్రులకు రికమెండ్

చేస్తున్నారు. పేషెంట్ కండిషన్‌నుబట్టి ఇమ్మీడియెట్‌గా అవసరమైనప్పుడు ఏదైనా ప్రైవేటు హాస్పటల్‌కు తీసుకువెళ్లినట్లయితే రీఇంబర్స్ చేయటంలేదు. దీనివలన కార్మికులకు నష్టం జరుగుతోంది. కాబట్టి దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అవసరాన్నిబట్టి కార్మికులు దగ్గరలో ఉన్న హాస్పటల్‌లో వైద్యం చేయించుకున్నప్పుడు కూడా రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలి. ఎక్కువ కార్మికులు ఉన్న ప్లేసెస్‌లో ఈ హాస్పటల్స్‌ను నెలకొల్పాలి. కాని పర్మనెంట్ బిల్డింగ్స్ లేనటువంటి కారణంగా రెంటెడ్ బిల్డింగ్స్‌లో దూరంగా ఈ హాస్పటల్స్‌ను ఏర్పాటుచేయటం జరుగుతోంది. దీనివలన కార్మికులకు సరైన సమయంలో అందవలసిన వైద్య సదుపాయం అందటంలేదు. ఎక్కడైతే హాస్పటల్స్ ఉండాలని నిర్దేశించబడిందో అక్కడే పర్మనెంట్ బిల్డింగ్స్ కట్టినట్లయితే వారికి న్యాయం జరుగుతుంది. ఆవిధంగా బిల్డింగ్స్‌ను వెంటనే శాంక్షన్‌చేయాలి.

SRI G. VINOD: The Hon'ble Members have raised certain important issues. We do respect their sentiments. It is important that the workmen who were having diseases are not being treated properly and that they are being charged heavily is an important matter and it is taken up by the Government. We are trying to see how best we can re-compensate them and try to see as to how the guidelines which have been prepared by the ESIC, Delhi can be fulfilled. We have made a request to the Delhi authorities to give us their concurrence so that the benefits can be passed on to the patients.

As far as the allotment of land is concerned, we are taking up immediately with the Collector, Ranga Reddy District and we have got the land at a place called Qutbullapur. An extent of Ac. 12 of land is readily being provided. We are making a request that it should go to Ac. 25 of land. We are confident that this will be done in the shortest possible time.

Coming to the issue of Rs.200 crores which is to be provided for Super Speciality Hospitals which need to come up, there is a Board in Delhi which will see as to what kind of hospital needs to be set up. They have to take the entire project into consideration and give their recommendations. It is a long drawn procedure. There is a Committee constituted in ESIC which will go through the details of the hospital. We have been in fact, contacting them very regularly to see that this Hospital is very quickly finalized.

As far as the Statement made by Sri T. Harish Rao, Hon'ble Member that there are hospitals which are coming up in the entire country in four areas, we do appreciate the concern expressed by the Hon'ble, the Labour Minister in Delhi. But we are willing to take it up with an open arms to whatever support that will be given by the Central Government. We will ensure that the system which will go into the setting up of the hospital will be taken care of.

To the querries raised by Smt. Sunita Laxma Reddy, Hon'ble Member with regard to medical reimbursement to the employees and also about the buildings, I have already mentioned that it has been cleared by the Delhi authorities and we are going to inaugurate the building very shortly.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, ఇది చాలా లాంగ్ పెండింగ్ ఇష్యూ. లాంగ్ పెండింగ్ మూలంగా ఈ ప్రాజెక్ట్ మూలనపడిపోతోంది. ఎన్ని రోజుల లోపు స్థలం కేటాయించి ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇస్తారని అడుగుతున్నాను?

SRI G. VINOD : I have taken up the matter with the Minister in Delhi. We have spoken on this matter. We are not denying the fact. We will certainly take it up. But we have to follow the procedure prescribed the ESIC, Delhi. We are helpless. We will take it up in the quickest possible time. There is a procedure prescribed for the allotment of land also. Certain guidelines have been laid down by the ESIC and we have to follow them.

MR. SPEAKER : You can expedite the matter.

SRI G. VINOD : We will take steps for expediting the matter as quickly as possible.

## సహకార ఎన్నికలలో అవకతవకలు

ప్రశ్న సంఖ్య.37 (4136)

సర్వశ్రీ కె. కళా వెంకట్రావు (ఉణుకూరు), ఇ. దయాకరరావు (వర్ధన్నపేట), కె. సుబ్బారాయుడు(నర్సాపురం), ఎ.ఎస్. మనోహర్ (చిత్తూరు), ఎస్. అమర్‌నాథరెడ్డి (పుంగనూరు), బి.సి. గోవిందప్ప (కళ్యాణదుర్గం) –గౌరవనీయులైన సహకారశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఇటీవలి ఎన్నికల సందర్భంగా అనేక సహకార సొసైటీల ఓటర్ల జాబితాలనుండి అధిక సంఖ్యలో ఓటర్లను తొలగించిన విషయం వాస్తవమేనా?

ఆ) సహకారసంఘాలలో సభ్యత్వం పొందటానికి ప్రస్తుతం ఉన్న మార్గదర్శక సూత్రాలేమిటి?

ఇ) ఎన్నికలపై ప్రభుత్వం స్టే ఉత్తర్వులు జారీచేసిన విషయం, అంతేకాకుండా ఎన్నికల నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన విషయం వాస్తవమేనా? అయితే, అటు తరువాత ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

**సహకారశాఖామంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ) లేదండీ.

ఆ) సహకారసంఘంలో వ్యక్తి సభ్యత్వం పొందడానికి,

1. మేజరై ఉండి, మానసికస్థితి సక్రమంగా ఉండాలి.
2. నిబంధనావళి ప్రకారం సంఘం ఎవరికొరకు ఏర్పాటుచేయటం జరిగిందో ఆ తరగతికి చెందిన వ్యక్తులై ఉండాలి.
3. నియమావళిలో నిర్దిష్టపరచిన విధంగా లేదా సంబంధిత సంఘాల తరగతికి నిర్దిష్టపరచిన విధంగా అట్టి అర్హతలను కలిగి ఉండాలి. అంతేకాకుండా ఏదేని ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలు/భారీస్థాయి సహకార సంఘాలు/సహకార గ్రామీణ బ్యాంకులు/రైతుల సేవా సహకార సంఘాలలో ప్రవేశాన్ని కోరుతున్నట్టి వ్యక్తి సొంతంగా లేదా కౌలుదారుగా భూమిని కలిగి ఉండాలి.

ఇ) ఓటర్లను భయపెట్టడానికి అవకాశం ఉన్నదని ప్రభుత్వానికి అందిన సమాచారం ఆధారంగా 101 పిఏస్ఎస్/ఎల్ఏస్సిఎస్ /సిఆర్‌బి/ఎఫ్ఏస్సిఎస్‌లకు ఎన్నికలను వాయిదావేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. దరిమిలా, వాటిని ఏ దశలో నిలిపివేయడం జరిగిందో ఆ దశనుండి ఎన్నికలను నిర్వహించడానికి వీలుకల్పిస్తూ ఈ సంఘాలన్నింటికీ వాయిదావేస్తూ జారీచేసిన ఉత్తర్వులను ప్రభుత్వం రద్దుచేసింది.

ఎన్నికలను నిర్వహించడంలో ఎలాంటి అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి రాలేదు.

శ్రీ కె. కళా వెంకట్రావు: సర్, సహకారసంఘాల ఎన్నికల్లో ఏమి అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి రాలేదని అన్నారు. ప్రభుత్వం ఆ టైమ్‌లో కళ్లు మూసుకున్నారో ఏమో నాకు తెలియదుగాని సహకారసంఘాలలో మొత్తం 400 వరకు గెలుచుకుని మస్టర్ వేయించుకున్నారు. సహకారసంఘాల వ్యవస్థకే మచ్చ కలిగేవిధంగా మొన్న జరిగిన ఎన్నికలు నిరూపించాయి. మంత్రిగారు ఇప్పుడే జవాబు చెబుతూ, మానసిక స్థితిగురించి చెప్పారు. 23 ఏళ్లనుండి అసెంబ్లీలో ఉంటున్నాను. ఓటర్ మానసిక స్థితి అనే మాట నేను ఇప్పటివరకు వినలేదు. ఇటువంటి చర్యలవలననే ప్రభుత్వం గెలిచించదని నేను మీద్వారా సభకు తెలియచేస్తున్నాను. ఒక సొసైటీలో 250 మంది ఓటర్స్‌కు ఒక డైరెక్టర్ ఉంటే ఇంకొక సొసైటీలో 11 మంది ఓటర్స్‌కు ఒక డైరెక్టర్ ఉన్నారు. 9 మందికి ఒక డైరెక్టర్, 13 మందికి ఒక డైరెక్టర్‌తో సొసైటీ గెలిచేవిధంగా 120 మందితో ఒక సొసైటి ఏర్పాటుచేశారు. అలాగే 1500, 2000, 2500 సభ్యులుగా ఉండే సొసైటీలను ఏర్పాటుచేశారు. గెలుస్తారో, లేదో అన్న అపనమ్మకం ఉన్నచోట్ల

మానసిక స్థితి అనే పేరుతో ఓటర్లను తొలగించే ప్రయత్నం చేశారు. ఇది ప్రజాస్వామ్యమా, అరాచకత్వమా? ఈ రాష్ట్రంలో ఏ రాజ్యం ఉన్నదనేందుకు ఇదే పరాకాష్ట అని మీద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను.

ఉ.9.30

అదేవిధంగా మీ ద్వారా నేను మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ఆఖరి క్షణంలో ఎన్ని సొసైటీలకు స్టే ఇచ్చారు? ఆ సొసైటీలేవన్నది పేర్లతో సహా చెప్పాల్సిన అవసరముంది. అదేవిధంగా నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ఎన్ని సొసైటీ స్థలాలను ఎందుకు మార్చవలసి వచ్చింది? దానికి శాంతిభద్రతల కారణం అన్నారు. మరి శాంతిభద్రతల కారణంగా పోలీస్ స్టేషన్లలో పెట్టారా? మండల హెడ్‌క్వార్టర్స్‌లో పెట్టారా? ఈ విధంగా మీరు సొసైటీ ఎన్నికలు పెట్టడానికి క్రైటీరియా ఏమిటి? సొసైటీ బిల్డింగులలోనే పోలింగ్ బూత్‌లు పెడతారా? లేక హెడ్‌క్వార్టర్స్‌లో పెడతారా? లేక మండల హెడ్‌క్వార్టర్స్‌లో పెడతారా? ఇన్ని విధాలైన నార్మ్స్ పెట్టుకొని మీరు ఏవైతే గెలుస్తారో, లేదా ఏదైతే మీరు గెలవడానికి అనువుగా వుంటుందో, ఇవన్నీ కాకపోతే ఆఖరికి పిచ్చివాడిగా ముద్ర వేసి ఓటర్లను తొలగించే పని చేసే దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం వుందంటే ఏం చేయాలో మరి మాకు అర్థం కాడం లేదు. మంత్రి గారిని ఎన్ని సొసైటీలకు స్టే ఇచ్చారు, అదేవిధంగా ఎన్ని సొసైటీల హెడ్‌క్వార్టర్స్‌ను ఎందుకు మార్చవలసివచ్చింది,అదేవిధంగా 250 మంది, 300 మంది సభ్యులు ఒక డైరెక్టర్‌కు వుండాల్సిన పరిస్థితులో కేవలం 11 మంది సభ్యులకే ఒక డైరెక్టర్‌ను ఎందుకు చేయవలసివచ్చిందో చెప్పాలని కోరుతున్నాను.ఈ వివరాలు తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌరవసభ్యులు వెంకట రావు గారు మంత్రిగా కూడా పని చేశారు. ఈ మానసిక స్థితి అనేది మేం వచ్చిన తరువాత పెట్టింది కాదు. సహకార సంఘాల చట్టం ఎప్పటినుంచో వుంది.ఇది బై లాస్‌లో కూడా వుంది. వారు ప్రభుత్వంలో వున్నప్పుడు కూడా వుంది. ఇది కొత్తగా వచ్చింది కాదు. గైడ్‌లైన్స్‌లో సెక్షన్ 19 ఆఫ్ eligible members క్రింద ఈ గైడ్‌లైన్స్‌లో ఎప్పటి నుంచో వుంది. పది సంవత్సరాలు వారు ప్రభుత్వంలో వున్నారు. సీనియర్ సభ్యులు. పైగా మంత్రిగా చేశారు. ఇది ఈ రోజు కొత్తగా పెట్టింది మాత్రం కాదు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏదైతే వారి ప్రభుత్వంలో సర్వనాశనం అయిపోయిందో ఈ సహకార రంగ వ్యవస్థ, దానిని మేము పునరుద్ధరించాలనే వుద్దేశంతో, కొన్ని రిఫార్మ్స్ తీసుకురావాలనే వుద్దేశంతో కేబినెట్ సబ్ కమిటీని అపాయింట్ చేయడం జరిగింది. ఈ కేబినెట్ సబ్ కమిటీని అపాయింట్ చేసిన తరువాత ఈ రిఫార్మ్స్‌లో భాగంగా ..... అధ్యక్షా, ఇది మన రాష్ట్రంలోనే కాదు భారత దేశం మొత్తంలో కూడా సహకార రంగంలో రిఫార్మ్స్ తీసుకురావాలని Government of India is also more concerned about these reforms. దానిలో భాగంగానే చేసినటువంటిది. కాకపోతే మనం ఒక చరిత్రాత్మక నిర్ణయం మన రాష్ట్రంలో తీసుకున్నాము. ఎందుకంటే ఇది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. It is meant purely for farmers. అందుకనే రైతుకే ఓటు హక్కు వుండాలనే నిర్ణయం తీసుకున్నాము. కాని ఈ మానసిక స్థితి అనేటటువంటిది మొదటి నుంచి వుంది. వారు ప్రభుత్వంలో వున్నప్పుడు కూడా వుంది. ఇప్పుడూ వుంది. అది గవర్నమెంటు పెట్టింది కాదు. సరే, ఎన్ని సొసైటీలకు స్టే ఇచ్చారన్నారు. మేం 101కి ఇచ్చాము. వారు ప్రభుత్వంలో వున్నప్పుడు 1995లో ఎన్నికలు జరిపినప్పుడు 218కి ఇచ్చారు. కాని వారికి మాకు తేడా వుంది. అదేంటంటే మేము 101 సొసైటీలకు కూడా సెంట్రల్ బ్యాంకు ఎలక్షన్ల లోపే స్టే వెకేట్ చేసి సెంట్రల్ బ్యాంక్ ఎలక్షన్లలో ఓటు వేసే అవకాశం వారికి కల్పించాము. కాని వారు స్టే ఇచ్చిన 218 సొసైటీలకురెండు సంవత్సరాల తరువాత సెంట్రల్ బ్యాంక్ ఎన్నికలు అయిన తరువాత కూడా ఎన్నికలు జరపలేదు. వారు పది సంవత్సరాల కాలంలో కో ఆపరేటివ్ ఎన్నికలు జరపలేదు. కాని ఈ రోజు మేము జరిపాము. ఎవరితో జరిపాము, పూర్తిగా రైతులతో. పది సంవత్సరాల పాటు సొసైటీలను వారి చేతుల్లో పెట్టుకొని ఎన్నికలు జరపకుండా వారి యొక్క సభ్యులతో, వారి పార్టీ పరంగా లోన్స్ ఇచ్చినటువంటి సభ్యులతో ఎన్నికలు జరిపాము. ఒక రకంగా మేము తీసుకున్న నిర్ణయానికి మా శాసనసభ్యులందరూ కూడా తప్పు పట్టారు.

ఏపండీ, పది సంవత్సరాల పాటు సొసైటీలు వారి చేతుల్లో వున్నాయి . పూర్తిగా పార్టీపరంగా వారికి లోన్స్ ఇచ్చారు. ఆ సభ్యులతో మీరు ఎన్నికలు జరుపుతున్నారు. కాని రేపు రిజల్ట్స్ ఏవిధంగా వుంటాయో అన్నారు. అయినారాజశేఖర రెడ్డి గారు తీసుకున్న రైతు అనుకూల నిర్ణయాలవల్ల ఏదైతే మేము వారి సభ్యులనుకున్నామో మేము వారితోనే ఎన్నికలు జరిపినందువల్ల ఈ రోజు రిజల్ట్స్ ఏమిటన్నది ఆంధ్ర రాష్ట్రంలో మీరు చూశారు. అందుకు మీరు సిగ్గుతో తలవంచుకోవాలి. ఇంకా సహకార రంగం గురించి వారి పార్టీ తరపున మాట్లాడుతున్నారంటే ఇక నేను వారి గురించి ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు.

శ్రీ కె. కళావెంకట రావుః సార్, మంత్రి గారికి సహకార సంఘాల ఎన్నికల గురించి, 250 మంది సభ్యుల నుండి 300 సభ్యులకు ఒక డైరెక్టర్ చొప్పున వుండాల్సిన పరిస్థితుల్లో కేవలం పదిమంది సభ్యులకు ఒక డైరెక్టర్ చొప్పున ఎందుకు చేయవలసివచ్చిందో చెప్పమని అడిగితే, ఏదో మేం ఇది చేశాం, అది చేశామని చెబుతున్నారు.

MR. SPEAKER : The main question has been answered. Anything more.

శ్రీ కె. కళా వెంకట రావుః సార్, సహకార సంఘాలను భ్రష్టు పట్టించిన వారెవరు? సహకార సంఘాల సొమ్మును బినామీ పేర్ల మీద తినేసి సెక్షన్ 57 క్రింద ఎంక్వయిరీని ఎదుర్కొన్న వారు అటు వైపు నుండి కాని ఇటువైపు నుండి కాని ఎంతమంది వున్నారు? సహకార సంఘ అధ్యక్షులుగా గాని, సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులుగా గాని వున్నప్పుడు బినామీ పేర్ల మీద తీసుకుని తినేసిన వ్యక్తులు ఇప్పుడు ఎమ్ ఎల్ ఏలుగా, మంత్రులుగా ఈ సభలో వున్నారు. ఇక్కడున్న సిట్టింగ్ ఎమ్ఏ ఎల్ ఏలలో ఎవరెవరున్నారు? అలాగే మంత్రులలో కూడా ఎవరెవరున్నారు. ఈ విషయాలన్నీ మీరు ఎంక్వయిరీ జరిపించి ఈ వ్యవస్థను భ్రష్టు పట్టించిందెవరో చెప్పండి. ఈ సహకార వ్యవస్థ అనేది మహారాష్ట్రలో బాగానే నడుస్తోంది. కాని ఆంధ్రప్రదేశ్‌లో భ్రష్టుపట్టడానికి కారణం ఎవరు? ఈ సభలో కూడా చాలామంది వున్నారు. ఈ హౌస్‌లో వున్న వారిలో గతంలో జిల్లా సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులుగా పని చేసినటువంటి వారు కొందరు ఏ పార్టీ వారైనా అవనీయండి, సెక్షన్ 57 క్రింద ఎంత మందికి ఎంక్వయిరీ చేయమని ఆదేశాలున్నాయి? ఆ వివరాలన్నీ పేర్లతో సహా సభకు మంత్రి గారిని సమర్పించమనండి. 57 సెక్షన్ క్రింద ఎంక్వయిరీకి ఆదేశించబడిన వారు ఇప్పుడు సిటింగ్ ఎమ్ ఎల్ ఏలలో కాని, మంత్రులలో కాని, గతంలో కాని, ఇప్పుడు కాని, ఇక్కడున్న వారు కానివ్వండి, అక్కడున్న వారు కానివ్వండి ఎంతమంది వున్నారో వారి పేర్లతో సహా ఆ వివరాలన్నీ సభకు సమర్పించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఇటు ఆరోపణలు, అటు ఆరోపణలు చేస్తూ వుంటే ఈ క్వశ్చన్ డీవియేట్ అవుతుంది. వుయ్ విల్ స్టికాన్ ఓన్లీ టుది క్వశ్చన్. అటువైపు కాని, ఇటువైపు కాని నో డీవియేషన్స్ ప్లీజ్..... మినిస్టర్ గారూ, ఈ ప్రశ్నకు సంబంధించి మీరు ఇంకా ఏమైనా చెప్పదలచుకున్నారా? ఎనిథింగ్ యు హేవ్ టు యాడ్?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, వెంకటరావు గారు 11మంది సభ్యులకు, తొమ్మిది మంది సభ్యులకు ఒక డైరెక్టర్ చొప్పున ఎన్నికలు జరిపించామన్నారు. కాని ఆ సొసైటీలలో వున్న రైతులకు టైం కూడా ఇచ్చాము. ఆసొసైటీలలో వున్న సభ్యుల సంఖ్యను వార్డులవారీగా డివైడ్ చేసి ఎలిజిబుల్ మెంబర్స్ ఎవరైతే వున్నారో ఫార్మర్స్ కాని, టెనెంట్ ఫార్మర్స్ కాని ఎంతమంది ఓటు హక్కు కలిగివున్నారో వారినందరిని డివైడ్ చేసి ఎన్నికలు జరిపాము. ఆ ప్లేసెస్‌ను డిసైడ్ చేసింది మాత్రం స్థానికంగా వున్న ఎలక్షన్ అధికారులే. అక్కడున్న కన్వీనియంట్ ప్రకారం ఎలక్షన్స్ జరిపారు. తతిమాది వెంకట రావు గారడిన సెక్షన్ 57 క్రింద ఎంక్వయిరీ గురించి సెపరేట్‌గా క్వశ్చన్ వేస్తే సమాధానం చెబుతాను. కాబట్టి వారిని కోరేదేమంటే You can put a separate question. ఇక సహకార సంఘాల ఎన్నికలకు సంబంధించినంత మటుకు ఈ రాష్ట్రంలో అన్నింటికీ ఎన్నికలు జరిపాము.

ఆ ఎన్నికలలో ఏ రకమైన అవకతవకలు జరగలేదు. సహకార ఎన్నికలు మాత్రం ఫెయిర్‌గానే జరిపామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం సభ్యులు మాట్లాడడానికి అవకాశమివ్వాలని సభాపతిదృష్టిని ఆకర్షించసాగారు)

MR. SPEAKER : I cannot accommodate every one. Any one of you.

ఉ 9.40

సుబ్బారాయుడుగారూ, మీ ఉపప్రశ్నలన్నీ కూడా మెయిన్ ప్రశ్నకు సంబంధించినవై ఉండాలి, అటువంటి ఉపప్రశ్నలను మాత్రమే రెయిజ్ చేయండి.

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, ఈ క్వశ్చన్‌కు సంబంధించి మంత్రిగారిని స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. ఇచ్చి న టువంటి స్టే లకు సంబంధించి వాటిని నిర్దిష్టమైన నిబంధనలు లేకుండా ఇచ్చారన్నది సత్యం . మా పశ్చిమ గోదావరి జిల్లాలో పెనుగొండ శాసనసభ్యులు పితాని సత్యనారాయణగారు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు గొట్టి సత్యనారాయణగారు, చింతల పూడి శాసనసభ్యులు మురళీగారు, ఈ ముగ్గురూ వారి అభ్యర్థులకు నూటికి నూరు శాతం డిపాజిట్లు కూడా దక్కవని తెలుసు కున్న సొసైటీలకు సంబంధించి స్టేలు కోరిన మాట వాస్తవం కాదా? స్టే లు ఇచ్చిన మాట వాస్తవం కాదా? నిబంధనలను సడలించి ఈవిధంగా జరగకుండా భవిష్యత్తులో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని కోరుతున్నాను. ఈనాడు రైతులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలన్న నిబంధన ఉండడం మంచిదే, దానికి మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాం . అయితే ల్యాండు పరిమితి పెట్టలేదు. హైదరాబాదులోనో, మరెక్కడైనా సెంటుగాని, అర సెంటు గాని ఇంటి స్థలం ఉన్నా వారిని ఓటర్లుగా పరిగణించారు. అలాగాకుండా ఐదు సెంట్లు లేదా పది సెంట్ల వ్యవసాయ భూమి ఉన్న వారందరికి ఓటు హక్కు కలుగ జేయడం మంచిదని మా అభిప్రాయం .

శ్రీ ఇ. దయాకర రావు : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, గత ప్రభుత్వంలోనే కోఆపరేటివ్ సంస్థలలో ఎక్కువ అవకతవకలు జరిగాయి, ఇప్పుడు మేము బాగా చేస్తున్నాం, ఎన్నికలు సక్రమంగా నిర్వహించామని చాలా ధీమాగా చెప్పారు. నేను ఒకటే మంత్రిగారిని అడుగుతున్నాను. ఎవరి పీరియడ్‌లో అవకతవకలు జరిగాయి, ఈ చట్ట సభలో ఉన్న శాసన సభ్యులు, మంత్రులు గాని, తెలుగుదేశం పార్టీ నాయకుల మీద గాని, కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద గాని ఎవరి మీద సెక్షన్ –57 క్రింద ఎంక్వైరీస్ ఉన్నాయి? ఎవరి మీద అవినీతి ఆరోపణలున్నాయి? ఆ సమాచారాన్ని సభ ముందు పెడితే బాగుంటుందని కోరుతున్నాను. ఆవిధంగా ఉంచలేకపోతే దీని మీద ఒక హౌస్ కమిటీ వేయాలని నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రూ. 300 షేర్ కేపిటల్ ఉంటే ఈ కోఆపరేటివ్ ఎన్నికలలో ఓటు హక్కుంటుందని చెప్పడం జరిగింది. రూ. 300 ల కన్నా తక్కువ షేర్ కేపిటల్ ఉన్న వారి లిస్టును మొదలే మీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చి , రూ. 300 లు షేర్ కేపిటల్ కలిగి ఉండేలా చేసి ఓట్లను సంపాదించిన విషయం వాస్తవం కాదా? దాని ద్వారా మీరు గెలిచిన విషయం నిజం కాదా? చెప్పాలని మంత్రిగారిని కోరుతు న్నాను.

ఈ కోఆపరేటివ్ ఎన్నికలకు సంబంధించి ఎక్కడెక్కడ పోలీసు కేసులు బుక్ అయ్యాయి? పులివెందుల, నర్సరావు పేట లలో బుక్ అయినట్లు తెలుసు . రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు దౌర్జన్యం చేసి, రిగ్గింగ్ చేసి గెలవడం జరిగింది.

వాటి వివరాలను కూడా సభ ముందుంచితే బాగుంటుంది. వారు ఆరోపణలు చేయడం, మేము ఆరోపణలు చేయడం కంటే దీని మీద ఒక హౌస్ కమిటీ వేయమనండి, వాస్తవాలు తెలుస్తాయి . హౌస్ కమిటీ వేయమని మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ జి. మురళీ రామకృష్ణ (చింతలపూడి): అధ్యక్షా, గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాటు కోఆపరేటివ్ సంఘాలకు ఎన్నికలు జరపని కారణంగా రైతాంగమంతా కూడా కోఆపరేటివ్ బ్యాంకుల్లో లోను తీసుకోవడానికి వీలు లేక కమర్షియల్ బ్యాంకులను ఆశ్రయించవలసి వచ్చింది. మొత్తం కోఆపరేటివ్ వ్యవస్థనే భ్రష్టు పట్టించారు తెలుగుదేశం వాళ్లు . సభ్యులు సుబ్బారాయుడుగారు మా పేర్లు తీసుకున్నారు. గతంలో సంఘాలకు ఎన్నికలు జరగకుండా స్టేలు తెచ్చారు. ఉదాహరణకు మా చింతలపూడి నియోజకవర్గంలో 21 కోఆపరేటివ్ సొసైటీలుంటే, గతంలో ఎన్నికలు జరిపించ కుండా స్టేలు తెచ్చిన సొసైటీలు ఆరున్నాయి. మరో ఏడు సొసైటీలు సెక్షన్-21 క్రింద ఎంక్వైరీలో పడి వున్నాయి. ఆ సొసైటీలలో రైతుల పేరు మీద ఎన్నో బినామీ లోన్లు తీసుకున్నారు. వారి ఇష్టారాజ్యంగా కోఆపరేటివ్ మేనేజ్‌మెంటు చేసి, తొమ్మిది పది సంవత్స రాల నుంచి ఎన్నికలు జరగకుండా చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజశేఖర్ రెడ్డిగారి అధ్యక్షతన మంత్రి కన్నా లక్ష్మీనారాయణగారు ఒకటిన్నర సంవత్సరం ఎక్సర్‌సైజ్ చేసి ఈ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు సుబ్బారాయుడుగారు మాట్లాడుతూ ఒక ముగ్గురు శాసనసభ్యుల పేర్లు చెప్పారు. అందులో వాస్తవం లేదు. పిటిషన్స్ వచ్చిన తర్వాత అక్కడ ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, అక్కడ లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని ప్రభుత్వం భావించి 101 సొసైటీలకు సంబంధించి స్టే లు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత రిపో ర్టులు తెప్పించుకుని సెంట్రల్ బ్యాంకు ఎన్నికల షెడ్యూల్ లోపే వాటికి ఎన్నికలు జరిపాం . ఇందులో ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని మీరంతా గుర్తించాలి. వారి హయాంలో 218 సొసైటీలకు స్టేలు ఇచ్చి రెండు సంవత్సరాల తర్వాత కూడా ఎన్నికలు జరిపించలేదు . కాని మేము సెంట్రల్ బ్యాంకు ఎన్నికల లోపే స్టేలు ఇచ్చిన సంఘాలకు ఎన్నికలు నిర్వహించాం . వాళ్లు కూడా సెంట్రల్ బ్యాంకు ఎన్నికలలో పాల్గొనే అవకాశం కల్పించాం . వారి చిత్తశుద్ధిని, మా చిత్తశుద్ధిని ఒకసారి గమనించాలని ఈ సభను కోరుతున్నాను.

ల్యాండ్ విషయానికి వస్తే, కేబినెట్ సబ్‌కమిటీలో మేము మొట్టమొదట అనుకున్నాం, మినిమమ్ అర ఎకరం వెట్, ఒక ఎకరం డ్రైల్యాండ్ ఉంటేనే మెంబర్‌గా / ఓటరుగా పరిగణించబడతారనే కండిషన్ పెట్టాలనుకున్నాం . అయితే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కనీసం 25 సెంట్ల కొబ్బరి తోట ఉన్న వాళ్లు కూడా ఉంటారు వారిని ఏమి చేస్తారు, వారు కూడా రైతులే, వారు కూడా సొసైటీల నుంచి రుణాలు పొందుతున్న వారే, వారిని కూడా కన్సిడర్ చేయాలని చెప్పి చాలా రిక్వెస్టులు కేబినెట్ సబ్‌కమిటీకి వచ్చాయి. దాన్ని దృష్టిలో ఉంచుకుని ల్యాండు పరిమితిని తీసేశాం . అగ్రికల్చర్ ల్యాండ్ ఉండాలి, ఇంటి స్థలం వున్న వారికి ఎలిజిబి లిటీ లేదు. కాని anybody can become an associate member in a society by paying Rs. 300/-. దయాకర్‌రా వుగారు అన్నట్లు పార్టీపరంగా సభ్యులను చేర్చుకున్నామన్నది అవాస్తవం . ఒక అవకాశం ఇచ్చాం, నోటిఫికేషన్ ఇచ్చే లోపు రూ. 300 లు చెల్లించి అసోసియేట్ మెంబర్ కావచ్చనే వెసులుబాటు కల్పించాం . ఈవిధంగా సభ్యత్వం కోసం రూ. 300 లు కట్టడా నికి చట్టంలో సవరణ తెచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమే, దాన్ని మేము as it is గా కంటిన్యూ చేస్తున్నాం, దాన్ని మేము ఏమీ ముట్టుకోలేదు, వారే చట్టాన్ని సవరించారు. దయాకర్‌రావుగార్కి ఈవిధంగా చట్టాన్ని సవరించిన విషయం ఎంతవరకు తెలుసో, ఆయన తెలిసి మాట్లాడుతున్నారో తెలియక మాట్లాడుతున్నారో నాకు తెలియదు. ఆయన దీన్ని తెలుసుకుంటే బాగుంటుంది. సెక్షన్-57 గురించి అడుగుతున్నారు, కోఆపరేటివ్ యాక్ట్‌లో సెక్షన్-57 లేదు, దాన్ని మీద్వారా సభ్యులకు క్లారిఫై చేస్తున్నాను. సెక్షన్-51 గురించి నేను ఇంతకు ముందే చెప్పాను, వారు వేరే ఫార్మ్‌లో వచ్చినా, లేదా సెపరేటుగా క్వశ్చన్ వేస్తే దానికి సమాధానం చెబుతాను.

శ్రీ ఇ. దయాకర రావుః స్పీకర్ సార్, ఈరోజు ''ఈనాడు'' దినపత్రికలో – బ్యాంకుకు ఎంఎల్ఏ 'గండి ' అని వచ్చింది. విశాఖపట్నంలో డిసిసిబి కు కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ ఇచ్చిన చెక్కు చెల్లకుండా పోయింది. ..

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్‌గారు ఏమన్నారంటే ఎంక్వైరీకి సంబంధించి మీరు సెపరేటుగా క్వశ్చన్ వేయండి, ఆన్సర్ చేస్తామన్నారు. ఈ మెయిన్ ప్రశ్నకు సంబంధించి వేసిన ఉపప్రశ్నలకు మాత్రమే మంత్రిగారు సమాధానం చెబుతారు, మీరు డీవియేట్ కావద్దు. If you want an enquiry, put a different question, he will answer.

శ్రీ ఇ. దయాకర రావు ః అధ్యక్షా, మంత్రిగారిని నేనొక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు తిన్నారా, మేము తిన్నామా, ఎవరేమి చేశారన్నది ప్రక్కన పెడుతున్నాం . మీ పీరియడ్‌లో అవకతవకలు జరిగాయా, లేక మా పీరియడ్‌లో అవకతవకలు జరిగాయా, ఎవరి హయాంలో జరిగిన ఎన్నికలలో అక్రమాలు జరిగాయో తదితర వివరాలను సభ ముందుంచమంటే ఉంచలేకపోతున్నారు. నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను, దీని మీద ఒక హౌస్ కమిటీ వేయమని మంత్రిగారిని కోరుతున్నాను, ఎవరు తప్పు చేశారో దాంట్లో తేలుతుంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అలా కాదు సార్, దేని మీద హౌస్ కమిటీ? అసలు ప్రశ్న ఏమంటే – ఎన్నికలలో అవకతవకలు జరిగాయా? అని. ఎన్నికలలో ఏవిధమైన అవకతవకలు జరగలేదు. ఎన్నికలలో అవకతవకలు జరిగినట్లు వారి దృష్టికి ఏదైనా వస్తే దాని మీద ఎంక్వైరీ చేయించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఈరోజు వరకు కూడా హైకోర్టులో ఒక్క ఎలక్షన్ పిటిషన్ కూడా దాఖలైన సందర్భం లేదు.

ఉ.9.50

ఎన్నికలలో అవకతవకలు జరిగాయని మా దృష్టికి కాని, ప్రభుత్వ దృష్టికి కాని రాలేదు. దయాకర్ రావు గారూ, మీరు ఎలక్షన్లలో అవకతవకలు జరిగాయని మీరు డిసిఒకి కాని, కలెక్టరుకు కాని కంప్లైంటు ఇచ్చి ఉన్నారా? కంప్లైంట్ ఇవ్వకుండా హౌస్ కమిటీ వేయమనడం ఏమిటి?

MR.SPEAKER: That request has been turned down. Now no more on this. I am sorry.

శ్రీ ఇ. దయాకర రావుః మా వరంగల్ జిల్లాలో నేను 20 సొసైటీలలో అవకతవకలు జరిగాయని నే ను స్వయంగా డిసిఒకి కంప్లైంటు ఇచ్చాను. అది మీ దృష్టికి రాకపోతే ఏమి చేయాలి? మీరు తెలుగుదేశం పీరియడ్‌లో అవినీతి జరిగిందని అంటున్నారు. మేము కాంగ్రెసు పార్టీ ఎమ్ఎల్ఏలు, మంత్రులు అవినీతి చేశారని అంటున్నాము. అందువల్ల లిస్టు సభ ముందు పెట్టమనండి. వారు మా మీద అభాండం వేస్తున్నారు. కాబట్టి హౌస్ కమిటి వేయమనండి.

మిస్టర్ స్పీకర్ః వేరే రూపంలో రండి టేకప్ చేస్తామని అంటున్నారు. మీరు డీవియేట్ అవుతున్నారు, వారు డీవియేట్ అవుతున్నారు. We will leave it there. మెయిన్ క్వశ్చన్‌కు సంబంధించి అడగండి. వారికి కూడా అదే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. Any deviation either from this side or that side cannot be allowed. You stick only to the supplementary relating to the main question.

శ్రీ ఇ. దయాకర రావు.ః మంత్రిగారు రిప్లైలో మా మీద ఆరోపణ చేశారు.ఆరోపణ చేసినప్పుడు నిలబెట్టుకునే ఏర్పాటు చేయండి లేదా పొరపాటు అని ఒప్పుకోండి.

మిస్టర్ స్పీకర్ః 51 ఎంక్వైరీ అని అడిగారు. దీనికి సంబంధించి యు కమ్ ఇన్ ఎ డిఫరెంట్ ఫార్మ్. లెటజ్ నాట్ డీవియేట్ ఫ్రమ్‌ది క్వశ్చన్. హౌస్ కమిటీ అడిగారు. Government feels that there is no need for the House Committee. So the issue is closed.

శ్రీ ఇ. దయాకర రావుః తెలుగుదేశం పార్టీ పీరియడ్‌లో కోపరేటివ్ వ్యవస్థ కుప్ప అయిందని అన్నారు. కాంగ్రెసు పీరియడ్‌లో ఎమ్ఎల్‌ఏలు, మంత్రులు దోచుకుతిన్నారని మేము అంటున్నాము. మీ లిస్టు, మా లిస్టు సభ ముందు పెట్టమనండి. ఎవరెవరు తిన్నారనేది తేలుతుంది.

మిస్టర్ స్పీకర్ః ఎవరు కుప్ప చేశారని కాదు. యు ఆర్ డీవియేటింగ్ ఫ్రమ్ ది మెయిన్ క్వశ్చన్. It is a deviation from the main question. I will not allow any deviation. మెయిన్ ప్రశ్న మీద మూడుసార్లు అడిగారు. కోపరేటివ్ వ్యవస్థలో ఇర్రెగ్యులారిటీస్ ఉంటే you come under a different question. He will be directed to answer. But no more deviation on this. I have given you ample time. Any deviation either from Government side or from your side will not be allowed. ఇప్పటికే చాలా సమయం అయిపోయింది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః హౌస్‌లో సభ్యులు క్వశ్చన్ అడిగినప్పుడు సమాధానం కరెక్టుగా చెబుతాము. పెద్దలు కళా వెంకట్రావుగారు మాట్లాడుతూ ఎంతమంది మంత్రులు దీనిలో దోచుకున్నారని అన్నారు. దీనిలో దోచుకున్నవారు సెంట్రల్‌బ్యాంకులో ఇక్కడ ఉన్నారు. వారి మానసిక స్థితిని బట్టి ఈ స్థితికి దీనిని తెచ్చారని అన్నారు. ఈ చట్టం 1964లో పెట్టినప్పటి నుండి ఉంది. వారు 17 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు కాడా ఉంది. ఈ క్లాజు మేము పెట్టింది కాదు. ప్రభుత్వం మీద ఆరోపించడానికి సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు. ఈ వ్యవస్థలో సహకార రంగం అవినీతి మీద ఒక స్పెషల్ ఎంక్వైరీ నడుస్తుంది. అన్నీ బయటకు వస్తాయి. తొందరపడవద్దు. యు కమ్ ఇన్ ఎ సెపరేట్ ఫార్మ్. 20 వ తేది వరకు ఉంది. ఎప్పుడు అయినా దీనిలో ఎవరెవరు ఎంతెంత సహకార రంగంలో పాలుపంచుకున్నారు? ఎంతమంది సభ్యులు, మాజీ సభ్యులు, ఎంత మంది ఎమ్ఎల్‌ఏలు, మంత్రులు చేశారనేది ఖచ్చితంగా హౌస్‌లో సమాధానం చెబుతాము.

(Interruptions from Sri Kala Venkat Rao)

MR.SPEAKER: We will leave it here. The matter is closed. Kala Venkat Rao Garu, you are a senior member. The issue is very clear now. మీరు డీవియేట్ అయితే బాగుండదు. I don't want to lose any more time. The matter is closed. మీరు సిగ్నెటరీ కాబట్టి మీ పేరు చెప్పారు. What is wrong in it?

/అంతరాయం/

శ్రీ కె. కళా వెంకట్రావుః వాళ్లు అధికారంలో ఉన్నారు. గత తొమ్మిది సంవత్సరాలు వాళ్లు అవినీతి చేశారని మంత్రిగారు చెప్పారు.అది హౌస్ ప్రాపర్టీ తమకు తెలియంది కాదు. ఎన్నికలలో ఏ విధంగా అక్రమాలు జరిగాయో చెప్పేటప్పుడు ఈ పొలిటికల్ వ్యవస్థలో ఈ సొసైటీలో 57 అని చెప్పినట్టుగా చెప్పారు. అది 51 ఎంక్వైరీ . శాసనసభలో ఉండే అధ్యక్షుడు, సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షుడు కాని ఎవరు చేసినా 51 ఎంక్వైరీ వేస్తాము. మహారాష్ట్రలో బాగున్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధానం భ్రష్టుపట్టడానికి కారకులు ఎవరు? అది ఎందుకు బయటకు రావడం లేదు? ప్రభుత్వానికి ఎందుకు భయం? హౌస్ ప్రాపర్టీ అది.

MR.SPEAKER: Again you are deviating from the main question. Please cooperate. Kindly complete now. హౌస్ ప్రాపర్టీ అయినా anything which is deviated cannot be allowed. You come in a different form. The Government will be directed to give reply once the question is admitted. The

Government has turned down the offer. If there is anything more that you want to add, you can do it. Otherwise I am going to the next question.

శ్రీ కె. కళా వెంకట్రావుః హౌస్ ప్రాపర్టీగా మారిన తరువాత, శాసనసభ్యులకు సంబంధించిన ప్రశ్నలు అవుతాయి. వ్యక్తులు, పార్టీకి సంబంధించిన వ్యక్తులు కాని , సొసైటీ అధ్యక్షులు,, సెంట్రల్ వ్యక్తులు, సొసైటీ అధ్యక్షులుగా, సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులుగా గతంలో కాని ఏ ప్రభుత్వంలో చేసినా, వారి మీద ఈ ఎంక్వైరీ వేయలేదు. హౌస్ కమిటీ వేయమని అడిగాము. హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వం ముందుకు రానందుకు నిరసనగా మేము కూర్చుంటున్నాము.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం .38(4180) ఈ ప్రశ్న పైన చాలామంది అడిగారు. ఐ హోప్ ఎ సజెషన్. ఈ క్వశ్చన్ రిలేటెడ్‌గా అడిగారు . కాబట్టి ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేసి వి విల్ టేక్ ఇట్ అప్ నెక్స్ట్ డే.

SRI K.ROSAIAH: I leave it to the Chair. నేను కూడా సింగిల్ సప్లిమెంటరీస్‌తో ముగించాలని అనుకోవడం లేదు. దీనిపై అందరు సభ్యులు వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేస్తే it will be helpful to the Government.
ఉ.10.00

MR. SPEAKER: It will be postponed and posted.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, పోస్ట్‌పోన్ చేసి ప్రొలాంగ్ చేసేకంటే షార్ట్ నోటీస్ క్రింద కన్వర్ట్ చేసి రేపే ఎల్లుండో పోస్ట్ చేస్తే బాగుంటుంది.

MR. SPEAKER: I will workout the possibility.

## జంట నగరాలలో తెలుపు రంగు రేషను కార్డుల జారీ

ప్రశ్న నెం. 39(4188)

సర్వశ్రీ / శ్రీమతి జి.సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), పడాల అరుణ(గజపతినగరం), ఎ. ఉమా మధవరెడ్డి (భువనగిరి), ఎల్. లలిత కుమారి (పలమనేరు), సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు)– గౌరవనీయులైన వ్యవసాయ, ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో తెల్లరేషన్ కార్డులను ఇస్తున్నప్పటికీ హైదరాబాదు జిల్లాలో వాటిని జారీ చేయని విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

ఇ. పేద ప్రజలకు తెల్లరేషన్ కార్డులను జారీ చేయనందువల్ల వారు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలను పొందలేకపోతున్న విషయం వాస్తవమేన్నా

ఈ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ ఎన్.రఘువీరారెడ్డి):**

అ. అవునండీ.

ఆ.	ఈ కార్యక్రమానికి అవసరమైనందున అధిక సంఖ్యలో ఉద్యోగులు, పరికరాల సమీకరణను దృష్టిలో వుంచుకొని రాష్ట్రంలో మిగతా పట్టణ ప్రాంతాలలో కార్డుల జారీ పూర్తి అయిన వెంటనే హైదరాబాదు జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభించాలని నిర్ణయించడమయింది.

ఇ.	లేదండీ.

ఈ.	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి.సాయన్న: అధ్యక్షా, జూన్ నెలలో హైదరాబాద్ జిల్లా డి.ఆర్.సి మీటింగ్‌లో జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ గారు ఒక నెలలో రేషన్ కార్డులు హైదరాబాద్ జిల్లా వాసులకు ఇస్తున్నామని చెప్పడం జరిగింది. హైదరాబాదులో ఎన్నికలు లేనందు వల్ల అక్కడ రేషన్ కార్డులు ఇవ్వడం ఆపేసి ఎక్కడెక్కడైతే ఎన్నికలు ఉన్నాయో అక్కడ ఇవ్వడం జరిగింది. కేవలం లబ్ధి పొందాలనే ఉద్దేశ్యంతో ఎన్నికలు ఉన్న మున్సిపాలిటీలలోనే రేషన్ కార్డులు జారీ చేసింది. తరువాత డిసెంబర్ ఫస్ట్ నుండి ఇస్తామని అన్నారు. మొన్న జరిగిన డి.ఆర్.సి మీటింగ్‌లో జనవరి ఒకటవ తేదీ నుండి ఇస్తామని చెప్పడం జరిగింది. చాలా మంది పేద వాళ్లకి రేషన్ అందడం లేదు. హాస్పిటల్‌కి వెళ్లి వైద్య సదుపాయం తీసుకోవడం కూడా చాలా కష్టం అవుతుంది. కాబట్టి ఈ జనవరి నుండైనా కరెక్ట్‌గా ఇస్తారా? రిక్షా తొక్కే వాడికి హైదరాబాదులో కనీసం రోజుకు వంద రూపాయలు వస్తుంది. కాబట్టి ముప్పై వేల వరకు ఆదాయాన్ని పెంచుతారా? వేలాది మంది హైదరాబాదుకు వచ్చి కూలీనాలి చేసుకొని బ్రాతుకుతున్నారు. ఎంత మంది పేదవాళ్లకు తెల్లరేషన్ కార్డులు ఇస్తారు? పింక్ రేషన్ కార్డులున్న వాళ్లకి రాబోయే కాలంలో 5 లీటర్ల కిరోసిన్ ఇస్తామని గతంలో చెప్పడం జరిగింది. వాటిని కూడా రద్దు చేస్తామని ఇప్పుడు అంటున్నారు. అదే విధంగా గత నెలలో వ్యవసాయ శాఖ మంత్రి, సివిల్ సప్లైస్ మినిస్టర్ గారు రేషన్ కార్డు ఉంటేనే గ్యాస్ ఇస్తామని ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ పేపర్‌లో వచ్చింది. ఇది వచ్చే సంవత్సరం నుండి అమలు చేస్తామని అన్నారు. వెంటనే రేషన్ కార్డులు ఇస్తారా లేక మళ్లీ పోస్ట్‌పోన్ చేసి ఎన్నికలు వరకు ఆపుతారా?ఈ విషయాలు తెలియజెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, అర్హులైన ప్రతివారికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని ఎన్నికలలో వాగ్దానం చేశాము. పారదర్శకంగా ఇవ్వాలని మా ఉద్దేశ్యం. మొదట విడితిగా పట్టణప్రాంతాలలో ప్రారంభించాము. పట్టణాలలో హైదరాబాద్ మినహాయిస్తే 21 లక్షల 30 వేల కార్డులున్నాయి. ఇంతవరకు 25 లక్షల 65 వేల కార్డులు ఇవ్వడం జరిగింది. అంటే, దాదాపు 20 శాతం అధనంగా కొత్త తెల్ల కార్డులు హైదరాబాద్ మినహాయించి మిగిలినటువంటి మున్సిపాలిటీలలో ఇవ్వడం జరిగింది. ఎలక్షన్స్ కోసం ఇచ్చామని గౌరవసభ్యులు అన్నారు. వైజాగ్‌లో, తిరుపతిలో, రాజమండ్రిలో, హిందూపూర్‌లలో ఎలక్షన్స్ జరగలేదు. హైదరాబాద్ చుట్టూ ఉన్న మున్సిపాలిటీలలో కూడా లేవు. 133 మున్సిపాలిటీలుంటే, ఎలక్షన్స్ జరిగినవి 109 మున్సిపాలిటీలలో. అన్ని చోట్ల ఇచ్చి ఒక్క హైదరాబాదులో ఇవ్వలేదు. ఒక్క హైదరాబాదులో 141 డి.పి.ఎల్స్ అవసరం. మొత్తం 560 డి.పి.ఎల్స్ ఉన్నాయి. ఆ డి.పి.ఎల్స్ ఏర్పాటుచేయడం లేక దీనికి కావలసిన మనుషులను సేకరించడం ఒక్కసారిగా చెయ్యలేము కాబట్టి పూర్తి అయిన తరువాత చెయ్యాలనుకున్నాము. డిసెంబర్ ఫస్ట్ నుండి ప్రారంభించాలనుకున్నాము. గౌరవసభ్యులకు కూడా తెలుసు. డి.డి.ఆర్.సి మీటింగ్‌లో వాళ్లే ఏకగ్రీవంగా తీర్మానం చేసి షబ్బీర్ అలీ గారిని రిక్వస్ట్ చేశారు. డిసెంబర్ 1 నుండి వద్దు జనవరి 1 నుండి ప్రారంభించాలని అన్నారు. వాళ్ల కోరిక మేరకు జనవరి 1 నుండి ప్రారంభించాలనుకున్నాము. ఇక్కడ ఎలక్టోరల్ రోల్ వర్క్ జరుగుతుంది కాబట్టి జనవరి నుండి ఖచ్చితంగా ప్రారంభిస్తాము. గతంలో పదకొండు వేలు ఉన్నటువంటి ఇన్‌కమ్‌ని 24 వేల రూపాయలకు పెంచాము. అంతేకాకుండా, మైగ్రేషన్ అయిన వాళ్లకు ప్రత్యేకమైన బార్ కోడ్ కూపన్స్ ఇస్తున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. హైదరాబాదుతో సహా మిగిలినటువంటి రూరల్ ఏరియాస్‌లో కార్డులు జనవరి నుండి ఇస్తాము. మార్చి లోపల అర్హులైన ప్రతి పేద వాడికి తెల్ల రేషన్ కార్డు ఇస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గ్యాస్‌కు కార్డ్‌కి కనెక్షన్ పెడుతున్నారని గౌరవసభ్యులన్నారు. ఆ మాటని ప్రభుత్వం ఎప్పుడూ చెప్పలేదు. పత్రికలలో వచ్చినవన్నీ ఊహించుకొని

మాట్లాడడం సరైనది కాదు. ప్రభుత్వానికి అటువంటి ఆలోచన లేదు. కాకాపోతే ప్రభుత్వానికి సూచనలు వచ్చాయి. ఆ సూచనలు వచ్చినప్పుడు పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జి.సాయన్న: కిరోసిన్ ఆయిల్ పేద వాడికి సరిగ్గా అందడం లేదు. రెండు లీటర్లు కూడా అందడం లేదు. డీలర్లు ఎవ్వరూ ఇవ్వడం లేదు. దీని విషయంలో ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకుంది?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు ఒకటి అర్థం చేసుకోవాలి. గతంలో మన రాష్ట్రానికి వస్తున్నటువంటి కిరోసిన్ కంటే ఇరవై వేల కిలో లీటర్ల కిరోసిన్‌ని తగ్గించారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడే కేంద్రప్రభుత్వం నుండి రావడం తగ్గిపోయింది. ఇటీవలే పెట్రోలియం శాఖ మంత్రి గారు అందరి సివిల్ సప్లైస్ మినిస్టర్లతో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ఇరవై కిలో లీటర్ల కిరోసిన్ ఏదైతే తగ్గించారో అది మళ్లీ మాకు ఇవ్వండని మేమంతా రిక్వస్ట్ చేశాము. గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు సందర్భాలలో ఉత్తరాలు రాసారు. కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తున్నాము. అది వచ్చినతరువాత అందరికీ ఇవ్వడం అనేది ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలిస్తుందని మనవిచేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## గర్భిణీ స్త్రీలకు జననీ సురక్ష యోజన కార్యక్రమం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.40–ఎ( 4353-ఐ)

శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజరి), శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), శ్రీమతి ఎస్. స్వర్ణసుధాకర్(అమరచింత) – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. శిశువుల మరణాలను నియంత్రించడంతోపాటు, గర్భిణి స్త్రీల మెరుగైన ఆరోగ్యం కోసం జనని సురక్ష యోజనను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయిదే, సదరు కార్యక్రమం కోసం అనుసరించిన పద్ధతులు ఏమిటి?

ఇ. సదరు కార్యక్రమాన్ని అమలు చేయడం కోసం రు. 795 కోట్ల మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ. అయితే, ప్రస్తుత సంవత్సరంలో విడుదల చేసిన మొత్తం ఎంత, వాటికి ఖర్చు చేయడం కోసం జారీ చేసిన మార్గదర్శక సూత్రాలు ఏమిటి?

**ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె.రోశయ్య )ః**

అ. అవునండీ. 1.11.2005 నుండి ఈ పథకాన్ని ప్రారంభించడమయింది.

ఆ. సంస్థాగతంగా ప్రసవానికి ఇష్టపడిన గర్భిణీ స్త్రీలకు రు. 1000 /- లను అందించడమవుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ వుండి దారిద్ర్య రేఖకు దిగువనున్న 19 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన మహిళలందరు ఈ ప్రయోజనాన్ని పొందటానికి అర్హులవుతారు. మొదటి రెండు ప్రసవాలకు మాత్రమే ఇది వర్తిస్తుంది.

ఇ. లేదండీ. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషను యొక్క బృహత్తర కార్యక్రమంలో ఇది ఒక భాగం మాత్రమే. ఇందుకు రు. 795.20 కోట్లను కేటాయించడమయింది.

ఈ. కేంద్ర ప్రభుత్వం నుండి రు. 10.82 కోట్ల మొత్తాన్ని అందుకొనడం జరిగింది. గ్రామ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అర్హత ధృవపత్రాన్ని జారీ చేస్తారు. ప్రసవం జరిగిన తరువాత సంబంధిత ఆసుపత్రి వైద్య అధికారి రు.1000ల ప్రోత్సహకాన్ని పంపిణీ చేస్తారు.

ఉ 10.10

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి:- అధ్యక్షా, గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్యంతోబాటు, పుట్టిన పసిపిల్లల మరణాలను తగ్గించడానికి, ప్రతి గర్భిణీ స్త్రీ హాస్పిటల్‌లో డెలివరీ అయ్యే విధంగా ఎంకరేజ్ చేయడానికి ప్రభుత్వం ఏదైతే జననీ సురక్షణ యోజన పథకం ప్రవేశ పెట్టడం జరిగిందో అది హర్షించదగిన విషయం. అంతే కాకుండా చాలామంది గర్భిణీ స్త్రీలు సరైన వైద్య సదుపాయాలు అందక హాస్పిటల్స్‌లో డెలివరీస్ చేయించుకోలేని పరిస్థితులలో పుట్టిన పిల్లలను కోల్పోయే పరిస్థితి ఉంది. ఇతర ప్రాంతాలలో అంటే కేరళ కానీ, కర్నాటకలో కానీ, తమిళనాడు కానీ పోల్చి చూసినట్లయితే వారి కంటే మన రాష్ట్రంలో శిశు మరణాల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. జననీ సురక్ష యోజన ద్వారా మరణాలు తగ్గించడానికి చక్కని అవకాశం. ఈ పథకం ద్వారా ఎంతమంది మహిళలకు ఉపయోగపడుతుంది? చాలా మంది ఆపరేషన్స్ చేయించుకున్నా హాస్పిటల్స్‌కు వెళ్లినా ఇప్పుడు మంత్రి గారు చెబుతున్నట్లు చూస్తే సెక్రటరీ గారు కానీ, సర్పంచ్ గానీ సిగ్నేచర్ చేస్తే వారికి ఈ పథకం అందుతుంది అంటున్నారు. టార్గెట్స్ ఫిక్స్ చేసుకుంటే చాలామందికి ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమం ఉండదు. అంతే కాకుండా సుఖీభవ కార్యక్రమం జరుగుతోంది. అటువంటిది దీనిలో ఏమైనా ఉందా? సుఖీభవ కార్యక్రమానికి రు.500 లు ఇచ్చేవారు. ఆ స్కీము కూడా ఉంటుందా? లేక దానిని కూడా ఇందులో విలీనం చేస్తున్నారా? ప్రభుత్వ ఆసుపత్రులు లేని సదుపాయాలు లేని ఏరియాస్‌లో ప్రైవేట్ హాస్పిటల్స్‌ను ఏమైనా ఎంకరేజ్ చేస్తున్నారా? ఎందుకంటే 1, 2 హాస్పిటల్స్ గుర్తింపు చేసి ఈ పథకాన్ని అక్కడ ఉన్న గర్భిణీ స్త్రీలకు అందే విధంగా అవకాశాన్ని కలుగజేస్తారా అని అడుగుతున్నాను. అదే విధంగా నేను ఈ మధ్య పేపర్లో చదివాను. గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లేప్పుడు ఆర్.టి.సి బస్సులలో వారికి ఫ్రీగా ప్రయాణం చేయవచ్చని చదవడం జరిగింది. అటువంటి సౌకర్యం గర్భిణీ స్త్రీలకు ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో డెలివరీలకు సరైన వైద్య సదుపాయం లేక చాలామంది గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం కోల్పోయే పరిస్థితి వస్తున్నది. వారికి ఎటువంటి సదుపాయాలు కలుగజేస్తున్నారు? అక్కడి డాక్టర్లకు స్పెషల్‌గా ఏమైనా ఎమౌంట్ ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం మాతా శిశు సంరక్షణ. డెలివరీ సమయంలో చాలా మరణాలు ఇదివరకు సంభవిస్తూ ఉండేవి. వాటిని నివారించే ఉద్దేశ్యంతో మన రాష్ట్రంలో ఇదివరకు సుఖీభవ అని గర్భిణీ స్త్రీలకు రు.300 ల చొప్పున ఇచ్చే పథకం అమలులో ఉంది. కేంద్ర ప్రభుత్వం హెల్త్ మెషిన్ ప్రోగ్రామ్ క్రింద జననీ సురక్షణ యోజన క్రింద మరొక రు.700 లు ఇస్తున్నారు. రెండిటికీ కలిపి రు. 1000 లు ఇస్తే ఇన్‌స్టిట్యూట్స్‌లో డెలివరీలు చేయించుకుంటారు. దాని వల్ల ప్రయోజనం పొందుతారో, లేదో అన్న ఉద్దేశ్యంతో ఈ స్కీములో ప్రధాన అంశంగా ఈ రాష్ట్రంలో 55,400 మంది వుమన్ హెల్త్ వాలంటీర్స్‌ను రిక్రూట్ చేసి వారు మామూలుగా వాడల్లో ఉండి కొద్దిగా చదువుకున్నప్పటికీ కూడా చురుకుగా ఉండి రోజూ రెండు, మూడు గంటలు తిరుగుతారు. లోకల్‌గా నివాసం ఉంటారు కాబట్టి అక్కడున్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన సలహాలు ఇచ్చి సేఫ్ డెలివరీ కోసం, పుట్టే బిడ్డ ఆరోగ్యం దృష్ట్యా మీరు ఇన్‌స్టిట్యూట్స్‌కు రండి అని ప్రోత్సహిస్తూ ఉంటారు. ఈ వాలంటీర్లకు కూడా కేస్ బై కేస్ మొదటిసారి తీసుకు వస్తే ఇంత, రెండవసారి అడ్వయిజ్ చేస్తే ఇంత అని వారికి కూడా కొంత ఆదాయం చేకూరే విధంగా పెద్ద ఆశయంతో చేపట్టిన కార్యక్రమం. అలాగే స్త్రీ మరణాలు తగ్గించడానికి శత విధాల ప్రయత్నం చేస్తున్న సందర్భంలో ఈ ప్రోగ్రామ్ కూడా ఉపయోగపడుతుంది. ఆర్.టి.సి బస్‌లో ఫ్రీ ప్రయాణం గురించి సభ్యురాలు చెప్పారు. అంబులెన్స్ సౌకర్యం ఉంది. దీనిలో టార్గెట్స్ లేవు. రానున్న 5 సంవత్సరాల వరకు మన రాష్ట్రంలో రు.795.20 కోట్లు ఖర్చు పెట్టేదానికి కేంద్ర ప్రభుత్వం

మంజూరు చేసింది. కనుక మన ప్రయత్నం అంతా కూడా ఎక్కువ నెంబర్ రావాలి. టార్గెట్ అంటూ లేదు. ఇంతకు మించి లేదు అని లేదు. వుమన్ వాలంటీర్స్‌ను కూడా ఎక్కువ మందిని ప్రచారం చేసి తీసుకురావడానికి నియమించాము. కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్‌ను ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. అంతే కాకుండా 500 అంబులెన్స్‌లను ఈ కార్యక్రమంలో మనం వాడుకుంటున్నాము. వుమన్ వాలంటీర్ కానీ వారి తరఫు వారు కానీ స్త్రీ డెలివరీ టైమ్‌లో టెలిఫోన్ చేస్తే అంబులెన్స్ వస్తుంది. రు.1000 లు ఇవ్వడం అన్నది ప్రధానంగా వచ్చి పోయే ఖర్చులకు ఉపయోగపడుతుంది. ఉదాహరణకు 50, 60 కి.మీటర్లు వెళ్లి రావాలంటే అంబులెన్స్ ఫ్రీగా వస్తుంది. ఇంధనం ఖర్చు వారు భరించవలసి వస్తుంది. దానిని దృష్టిలో పెట్టుకుని ఇంత పెద్ద కార్యక్రమం జయప్రదంగా నిర్వహించగలిగితే ఈ రాష్ట్రంలో మాతా శిశు సంరక్షణ సవ్యంగా, ఆరోగ్యంగా ఉంటుందన్న లక్ష్యంతో చేస్తున్నాము. దీనికి టార్గెట్ అక్కరలేదు. సోదరీమణులను మిగతా అందరూ కూడా ఈ కార్యక్రమం గురించి మన పరిధిలో మనం మాట్లాడేప్పుడు మన గ్రామాలకు వెళ్లినప్పుడు ఈ కార్యక్రమం గురించి ఎక్కువ ప్రచారం చేస్తే ఎక్కువ మంది అకర్షితులు కావడానికి వీలు ఉంటుంది.

డా. జి. కుతూహలమ్మ:- అధ్యక్షా, జననీ సురక్ష పథకం క్రింద మాతా శిశు మరణాలు తగ్గించడానికి నియమించిన పథకాన్ని సుఖీభవ పథకాన్ని అనుబంధం చేశారని చెబుతున్నారు. ఈ పథకం ఫస్ట్ వాయిదాగా సెంట్రల్ ఆరోగ్య మిషన్ ద్వారా రు.10 కోట్ల చిల్లర వచ్చింది అని అంటున్నారు. 5 సంవత్సరాలు అంటే 2005 నుంచి 2010 వరకు నిర్దేశించిన కాలపరిమితి ఉన్న పథకం. అలాంటప్పుడు రు.10 కోట్లు ఫస్ట్ వాయిదాకి ఐదవ వంతు వస్తే బాగుంటుంది.

ఈ హాస్పిటల్స్‌లో డెలివరీస్ జరిగేటప్పుడు కొన్నిసార్లు వారు హాస్పిటల్‌కు వచ్చిన వెంటనే డెలివరీ అయ్యే పరిస్థితి ఉండదు. కనీసం రెండు, మూడు రోజులు లేదా ఆపరేషన్ జరిగే పరిస్థితులు ఉంటాయి. అలాంటప్పుడు వారు ఉండడానికి వారితో వచ్చిన సహాయకులు ఉండడానికి నివాసయోగ్యంగా ఉండే సౌకర్యాలు అనుబంధంగా చేస్తే బాగుంటుంది. కొన్ని హాస్పిటల్స్‌లో సబ్‌సెంటర్స్ వాటిలో కూడా లేవు. పి.హెచ్.సి లలో కూడా ట్రీట్‌మెంట్ తీసుకున్న వెంటన్ వెళ్లిపోయేట్లు ఉండదు. అక్కడ రెండు, మూడు రోజులు ఉండి చికిత్స చేసుకునేదానికి అవకాశం లేని పరిస్థితులు ఉన్నాయి. బిల్డింగ్స్‌లో వసతి సౌకర్యం పెంచేదానికి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తారా? అంబులెన్స్‌లు అంటున్నారు. కానీ ఎక్కడా ముమ్మరంగా ప్రవేశపెట్టినట్లు కనిపించడం లేదు. అదే విధంగా ఆరోగ్య కార్యక్రమాలు కానీ ఇంకా వాలంటీర్స్‌ను కానీ పనిలో నియమించినట్లు కనిపించడం లేదు. ఆర్‌టిసి బస్‌లలో ఫ్రీగా ప్రెగ్నంట్ లేడీకి వారి సహాయకులకు ఇద్దరికీ రవాణా సౌకర్యం కల్పించే ఏర్పాటు చేయాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.
ఉ.10.20

శ్రీ బి. కృష్ణార్జున చౌదరి (ఆలమూరు): అధ్యక్షా, ఈ పథకం రూరల్ ఏరియాస్‌కు వర్తించే పథకం అని చెప్పారు. పట్టణ ప్రాంతాలలోని బిలో పావర్టీ లైన్ వుండే పేషెంట్స్‌కు ఈ పథకం వర్తించే విధంగా చూడవలసిందిగా ఆరోగ్య శాఖ మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ' జనని సురక్ష యోజన ' పథకం ద్వారా ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలోని మహిళలకు ఎంతో వీలు కల్పించారు. అయితే గిరిజన మహిళలు హాస్పిటల్స్‌కు రావాలంటే ఎంతో యిబ్బంది ఏర్పడుతోంది. ప్రభుత్వం యిప్పటికే అంబులెన్స్ పెట్టినప్పటికీ ఏరియా హాస్పిటల్స్ నుండి, సబ్ సెంటర్స్‌నుండి ఆ వెహికిల్స్ గ్రామ గ్రామాలకు రావడానికి బడ్జెట్ కొరత అడ్డు వస్తోంది. అంబులెన్స్ మెయిన్‌టెనెన్స్‌కు బడ్జెట్ రు. 4,000 నుండి రు. 5,000 వరకు యిస్తున్నారు. మంత్రిగారు పేర్కొన్న విధంగా సామాజిక ఆరోగ్య కార్యకర్తలు గిరిజన ప్రాంతాలలో సేవాభావంతో , అంకిత భావంతో పని చేస్తున్నారు. వారు డాక్టర్స్ కంటే ఎయన్‌యమ్స్ కంటే సబ్ సెంటర్స్ సూపర్‌వైజర్స్ కంటే ఎక్కువ శ్రమించి పనిచేస్తున్నందున

వారికి గౌరవ వేతనం నెలకు వెయ్యి రూపాయలు యివ్వాలని, ప్రసవం కోసం హాస్పిటల్స్‌కు మహిళలను తరలించవలసి వున్నందున అంబులెన్స్ మెయిన్‌టెనెన్స్‌కు ప్రత్యేక బడ్జెట్ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ: ' జనని సురక్ష పథకం ' చాలా మంచి కార్యక్రమం . తల్లీ బిడ్డల క్షేమం కోసం ఈ కార్యక్రమం రూపొందించారు. దీనికి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రు. 700 యిస్తే మన రాష్ట్ర ప్రభుత్వం రు. 300 యిస్తున్నది. ఆ రు. 1000 ప్రసవించిన బాలింతరాలికి నేరుగా యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఎనిమిక్‌గా వుండే బాలింతరాండ్లకు, పేదలకు యిస్తున్నారు కాబట్టి పౌష్టికాహారం తినడానికి అన్ని రకాలుగా వారికి పనికి వస్తుంది కాబట్టి బాలింతరాండ్లకే నేరుగా యివ్వవలసిందిగా కోరుతున్నాను. మారుమూల మహిళలకు ట్రాన్స్‌పోర్టేషన్ చాలా కష్టసాధ్యమైన పని. అంతేకాకుండా వఅంబులెన్సులు ఏరియా హాస్పిటల్స్‌లో, పిహెచ్‌సిలలో వుంటాయి కనుక , మారు మూల గ్రామాలకు వెళ్లే విధంగా అంబులెన్స్‌లు పెంచే పరిస్థితి వుండాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, పేపర్ల ద్వారా ఎన్నో హృదయవిదారకమైన వార్తలను చదువుతున్నాము. ఆర్‌టిసి బస్సులు సకాలంలో రానే రావు. నాలుగైదు గంటలు ఆలస్యంగా వస్తే వందల మంది ఎక్కుతారు. అనేక మంది గర్భిణులు బస్సులలోనే ప్రసవిస్తున్న సంఘటనలు చూస్తున్నాము. నేడు మారుమూల గ్రామాలలో కూడా జీప్స్, వెహికిల్స్ అందుబాటులో వున్నాయి. అందువల్ల రర్భిణీ మహిళలు స్వంత వాహనం సమకూర్చుకొని వస్తే ఆ ఖర్చులు ప్రభుత్వం భరించే విధంగా మంత్రిగారికి సలహా యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇవి కాలక్రమంలో వస్తున్న పరిణామాలు. ఇదివరలో పురాతన కాలంలో ఎవరింట్లో వారు పురుడు పోసుకోవడం, ప్రమాదాలు సంభవించడం జరుగుతూ వుండేవి. వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలు రూపొందించాయి. మొట్టమొదట మన రాష్ట్రంలో ' సుఖీభవ ' అనే కార్యక్రమం పెట్టడం జరిగింది. అంతకు ముందు చివరి మూడు మాసాల్లో రు.900 చొప్పున యిచ్చే పథకం వుంది. ఈ రకంగా మార్పులు వస్తూ వున్నాయి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పరిస్థితులను అర్థం చేసుకొని ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్‌ను ప్రోత్సహించడం కోసం చేపట్టిన కార్యక్రమం యిది. అంబులెన్సులు యిస్తూ వున్నా, వున్న ప్రొవిజన్ చాలదని , యింకా పెంచాలని గౌరవసభ్యులు చెప్పారు. కానీ యాక్చువల్‌గా వెయ్యి రూపాయలు యివ్వడం ఎందుకంటే , అంబులెన్స్‌కు ఆయిల్ ఖర్చు, రాకపోకలకు అయ్యే ఖర్చులను దృష్టిలో పెట్టుకొని యిస్తున్నాము. ఇది డెలివరీ చేయించుకున్న మహిళలకు యిచ్చే పారితోషికం కాదు. ఆ మహిళలకు యిబ్బంది లేకుండా సౌకర్యంగా వుండే నిమిత్తం యిస్తున్నాము. వుమెన్ హెల్త్ వాలంటీర్స్‌కు సంబంధించి మనం యిస్తున్నది జీతం కాదు. కేస్ బై కేస్ యిస్తున్నాము. వారి ట్రైనింగ్‌కు యిస్తున్నాము. ట్రైనింగ్ పొందిన తరువాత చాలా బాగా సర్వీస్ చేస్తున్నట్లుగా గౌరవసభ్యులు చెప్పారు. అందుకు నా ధన్యవాదాలు. 54,400 మంది వుమెన్ హెల్త్ వాలంటీర్స్ కు చక్కగా పనిచేసే విధంగా ట్రైనింగ్ యిప్పించి వారి సేవలను తీసుకోవాలని అనుకుంటున్నాము. చురుకుగా పని చేసే వారికి నెలకు ఐదారు వందల రూపాయలకు తక్కువ కాకుండా నెలసరి ఆదాయం వచ్చే పరిస్థితి వుంది. బస్సులలో ఫ్రీగా పంపుతే బాగుంటుందని కొందరు సభ్యులు తెలిపారు. మిత్రులకు తెలుసు, ఆర్‌టిసి పైన ప్రభుత్వం యిప్పటికే చాలా భారం మోపింది. అనేక కన్సెషన్స్ యివ్వడం వల్ల ఆర్‌టిసి కుదేలు అవుతోందని అనేక సందర్భాల్లో వింటున్నాము. ఆందోళన జరుగుతోంది. డెలివరీస్‌కు వెళ్లే వారిని ఆర్‌టిసి బస్సులలో ఫ్రీగా వెళ్లేందుకు అనుమతించడానికి ఆస్కారం వుండదు. ఈ ప్రోగ్రామ్ ఐదు సంవత్సరాల ప్రోగ్రామ్. సోదరీమణి మాట్లాడుతూ రు. 10 కోట్ల 20 లక్షలు ఎలా సరిపోతుందని అడిగారు. ఇది ఫస్ట్ యిన్‌స్టాల్‌మెంట్. యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపించిన మరుక్షణం డబ్బు వస్తుంది. ఐదు సంవత్సరాలకు కలిపి రు. 790 కోట్లు వస్తుంది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం, ఒకవేళ అవసరం అయితే మనం ముందు ఖర్చు చేస్తే రియంబర్స్‌మెంట్ తెచ్చుకోవచ్చు. అందులో సమస్య ఏమీ లేదు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కమిట్‌మెంట్.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు అందక, ఆ ప్రాంతాలకు డాక్టర్లు సరిగా వెళ్లక వారు అనేక యిబ్బందులకు గురియగుచున్న పరిస్థితులను పత్రికల ద్వారా చదువుతున్నాము. గిరిజన ప్రాంతాలలో పనిచేయడం కోసం డాక్టర్లకు ఎక్కువ ప్రోత్సాహకం యిస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం . ఆ విధంగా యిస్తామని ప్రభుత్వం చెప్పినట్లుగా పేపర్ల ద్వారా చదివాము. ఏవైనా ప్రోత్సాహకాలు వుంటే వారిని ఎంకరేజ్ చేసినట్లుగా వుంటుంది.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గిరిజన ప్రాంతాలకు డాక్టర్లు వెళ్లక చాలా ఖాళీలు వున్నందున, ప్రజలకు ఆరోగ్యం అందుబాటులో లేకుండా పోతుందనే విషయం ప్రభుత్వం అర్థం చేసుకొని, ఈ సమస్యను తీవ్రంగా భావించి ఏరియా వైజ్ రిక్రూట్‌మెంట్ చేసే ప్రయత్నం చేస్తోంది. అంటే అడ్వర్‌టైజ్‌మెంట్‌లోనే గిరిజన ప్రాంతాలలో పని చేయాలని, వారు సెలెక్ట్ అయిన తరువాత కౌన్సిలింగ్ సందర్భంగా ఎక్కడ పోస్టింగ్ యిస్తే అక్కడ చేరాలని, అక్కడ పది సంవత్సరాల పాటు తప్పక పనిచేయాలని చెప్పడం జరుగుతుంది. వారికి పే స్కేల్స్ కాకుండా ఇన్సెంటివ్ క్రింద నెలకు రు. 3,000 అదనంగా యిస్తున్నాము. అయితే దురదృష్టం ఏమంటే కౌన్సిలింగ్ తరువాత పది రోజుల క్రితం చేరిన వారికి సంబంధించి మన మిత్రులు ఫలానా వారిని హైదరాబాదులో వేయండి అంటూ ఉత్తరాలు తెస్తారు. గ్రామీణ ప్రాంతాలలో పది సంవత్సరాలు పనిచేయాలి. చేరి వారం కూడా కాలేదు కదా అంటే ' డాక్టర్ గారు అడుగుతున్నారు, చేయండి సర్ ' అంటారు. సభకు వినయపూర్వకంగా విజ్ఞాపన చేస్తున్నాను. ఇటువంటి వాటిని మనం ప్రోత్సహించకుండా అగ్రిమెంట్ చేసి బాండ్ ఎగ్జిక్యూట్ చేసిన తరువాత ఆ బాండ్‌లో పేర్కొన్నంత కాలం అక్కడ పని చేస్తే గిరిజన ప్రాంతాలలో తగు వైద్య సదుపాయాలు కల్పించగలుగుతాము. అలా కానప్పుడు రిక్రూట్‌మెంట్ వరకు చేసి వారిని సీటీస్‌కు తీసుకురావడం మొదలుపెడితే , గిరిజన ప్రాంతాలు యిప్పుడు వైద్యంలేకుండా ఎలా వున్నాయో, ముందు కూడా అదే పరిస్థితి ఏర్పడే ప్రమాదం వుంది. గిరిజన ప్రాంతాల్లో కొత్తగా 150 మంది డాక్టర్లను ఈ సంవత్సరం ఆగష్టు సెప్టెంబరు, నవంబర్ నెలల్లో అపాయింట్ చేయడం కూడా జరిగింది.

ఉ.10.30

## ఆర్.పి.హెచ్. కార్యక్రమం క్రింద బలహీన వర్గాలకు ఇళ్ల నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 40 బి ( 4353 ఎన్)

శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి (చేర్యాల) – గౌ. హోమ్, గృహ నిర్మాణం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) ప్రతి లబ్దిదారునికి రూ. 25 వేల మొత్తం చెల్లించే ప్రస్తుత విధానానికి బదులుగా ఆర్.పి.హెచ్. కార్యక్రమం కింద బలహీనవర్గాలకు గృహాలు నిర్మించేందుకు ఏదైన ప్రతిపాదన ఉందా?

(ఆ) అయితే, ఎప్పటిలోగా అమల్లోకి వస్తుంది?

**హోమ్, గృహ నిర్మాణం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి ):**

(అ) లేదండీ
(ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. ప్రతాపరెడ్డి : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడం కొరకు ఆర్‌పిహెచ్ స్కీమ్ ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద ఒక్కొక్క ఇంటికి రూ.25 వేలు ఇస్తున్నారు. దీంతో 215 చ.అ.ల విస్తీర్ణం గల ఇల్లు కట్టుకోవాలని ప్రభుత్వం నిర్దేశించింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల దగ్గర డబ్బులు లేక ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. ఈ స్కీమ్ కింద ముందుగా లబ్ధిదారులే తమ స్వంత డబ్బుతో బేస్‌మెంట్, స్లాబ్ వేసుకోవాలి. ఆ తరువాతే స్టేజ్ వైజ్‌గా ప్రభుత్వం డబ్బులు రిలీజ్ చేస్తోంది. దీంతో ముందుగా తమ వద్ద డబ్బు లేని కారణంగా ఈ స్కీమ్ కింద పేదవాళ్లు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. ఈ స్కీమ్ 1983వ సంవత్సరం నుండి అమలు జరుగుతున్నప్పటికీ, పేపర్ మీదే ఇళ్లు కనిపిస్తున్నాయి తప్పా, గ్రౌండ్ లెవల్‌లో వాస్తవానికి లేవు. పేపర్ల మీదే మింగేస్తున్నారు. ఒక వైపు ఇళ్లు కట్టుకోలేక, మరో వైపు దళారుల వల్ల పేపర్ మీద ఎన్ని ఇళ్లు అయితే శాంక్షన్ అయినట్లు చూపిస్తున్నారో అన్ని ఇళ్లు గ్రౌండ్ కావడం లేదు. దీనికి సంబంధించిన రికార్డులు ప్రభుత్వం దగ్గర కూడా ఉన్నాయి. రూ.25 వేలు ఇచ్చి, 215 చ.అ.ల విస్తీర్ణం గల ఇల్లు కట్టుకోవాలని చెపుతున్నారు. అంటే చ.అ.కు రూ. 116 లు చొప్పున ఇస్తున్నారు. కాని ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు కట్టుకోవాలన్నా చ.అ.కు రూ.250 నుండి 300 లు వరకు ఖర్చు అవుతోంది. దాని వల్ల లబ్ధిదారులు సరిగా ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. పేద వారికి ఉద్దేశించిన ఈ పథకం వల్ల పేదవారు సరైన లబ్ధి పొందలేకపోతున్నారు.

ఆర్‌పిహెచ్ స్కీమ్‌తోపాటు, ఫిషర్‌మెన్, వీవర్స్, బీడి కార్మికులకు ఉద్దేశించిన మరో మూడు స్కీమ్‌లున్నాయి. అయితే ఆర్‌పిహెచ్ కింద రూ.25 వేలు ఇస్తుంటే, మిగతా మూడు స్కీమ్‌ల కింద లబ్ధిదారులకు రూ. 40 వేలు ఇస్తున్నారు. ఆర్‌పిహెచ్ కింద లబ్ధిదారులు సరైన లబ్ధి పొందాలంటే ఈ స్కీమ్‌లో కూడా కొన్ని మార్పులు, చేర్పులు చేయాలి. ముందుగా ఇంటి విస్తీర్ణాన్ని 215 చ.అ.ల నుండి 250 కు పెంచాలి. అలాగే ప్రభుత్వమే ఇంటి స్థలం సేకరించి, లేఅవుట్ తయారుచేసి, ఆ లే అవుట్‌లోనే ఈ ఆర్‌పిహెచ్ గాని, మిగతా మూడు స్కీమ్‌ల కింద కాని ఇళ్లు మంజూరు చేసి, హౌజింగ్ కార్పొరేషన్ ద్వారా కట్టించి ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా యూనిఫామ్ సబ్సిడీ విధానాన్ని ప్రవేశపెట్టాలి. అది ఆర్‌పిహెచ్ అయినా కావచ్చు, ఫిషరీస్ కొరకు ఉద్దేశించిన స్కీమ్ అయినా కావచ్చు, బీడి కార్మికుల కొరకు అయినా, ఏదైనా బలహీనవర్గాలకు ఉద్దేశించిన పథకాలు కాబట్టి యూనిఫామ్ హౌజింగ్ స్కీమ్ అమలు చేయాలి.

అదే విధంగా స్టాఫ్ ప్యాట్రన్ కూడా మార్చాలి. ప్రస్తుతం ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్క ఎ.ఇ. , నల్గురు ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారు. సంవత్సరానికి 1600 ఇళ్లు కట్టాలని నిర్దేశించినపుడు, ఇంత తక్కువ మంది సిబ్బందితో పనులు ఎలా అవుతాయి? దీని వల్ల కూడా అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. కాబట్టి ఒక్కొక్క నియోజకవర్గంలో ఒక డి.ఇ.ఇ., ఒక ఎ.ఇ.ఇ. నల్గురు ఇన్‌స్పెక్టర్లు ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత ముఖ్యమంత్రిగారు కూడా గ్రామీణ నిరుపేదలకు తప్పనిసరిగా ఇళ్లు కట్టించి ఇవ్వాలనే సంకల్పంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు కాబట్టి ఈ విషయాలపై దృష్టి పెట్టాలి. గతంలో వారు చెప్పారు. లేవుట్‌లో 10 శాతం కూడా ఉండటం లేదు, దాని వల్ల ఇండివిడ్యుయల్‌గా ఇళ్లు ఇస్తున్నాము అని. లేఅవుట్ తప్పనిసరిగా చేయాలి. యూనిఫామ్ లేఅవుట్ శాంక్షన్ చేయాలి.

అసలు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలు ఎంత మంది ఉన్నారో కూడా చెప్పాలి. ఎందుకంటే ఎం.ఎల్.ఏ.ల ప్రతిపాదనలే కాకుండా, రెవిన్యూ డిపార్టుమెంట్ ద్వారా కూడా అయిదు సంవత్సరాలకు ఒకసారి నివేదికలు తెప్పించుకుంటే సరైన లెక్కలు తెలుస్తాయి.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, ఇందిరా గాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, బి.సి.లకు సంబంధించి ఇళ్లు మంజూరు చేశారు. అప్పుడు ఆరు వేల రూ.ల స్కీమే. దాని వల్ల లబ్దిదారులు మట్టి గోడలు కట్టారు. ఇప్పుడు అవి కూలిపోయాయి. ఇప్పుడు వాటికి రిపేర్స్ చేయిద్దామంటే దానికి కూడా పనికి రాకుండా ఉన్నాయి. ఎం.ఎల్.ఏ. కోటా కింద గాని, ఐ.ఏ.వై. కింద కాని కొత్తగా ఇవ్వాలంటే, ఆల్‌రెడీ ఒకసారి ఇచ్చేసాము కాబట్టి, కొత్తగా ఇళ్లు మంజూరు చేయడానికి కుదరదని అధికారులు అబ్జెక్షన్స్ చెపుతున్నారు. అటు కొత్తగా ఇళ్లు మంజూరు చేయక, ఇటు పాత వాటికి రిపేర్లు చేయించలేక లబ్దిదారులు ఇబ్బందులు పాలవుతున్నారు. కాబట్టి ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కారం చేయాలి. రెండవది, ఆర్‌పిహెచ్ స్కీమ్ కింద రూ.25 వేలు మాత్రమే ఇస్తున్నారు. దాని వల్ల స్లాబు కూడా వేసుకోలేకపోతున్నారు. గోడలు కట్టేసి, కర్రలు వేసి, పెంకులు వేసుకుంటున్నారు. అయితే పెంకులు వేసుకున్న ఇళ్లకు డబ్బులు ఇవ్వమని అధికారులు అంటున్నారు. అటు డబ్బు లేక, ఇటు స్లాబు వేసుకోలేక అవస్థలు పడుతున్నారు. కాబట్టి ఈ సమస్యను కూడా ప్రభుత్వమే పరిష్కారం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : సార్, మీకందరికీ తెలుసు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినపుడుల్లా, బలహీన వర్గాల హౌజింగ్ స్కీమ్‌లకే ప్రాధాన్యం ఇస్తూ, వేలాది ఇళ్లను కట్టించి ఇస్తుందన్న విషయం మరొకసారి గుర్తు చేస్తున్నాను.

మీ ద్వారా ప్రభుత్వానికి ఒక్కటే ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్‌పిహెచ్ స్కీమ్ కింద ఇచ్చే రూ.25 వేలు కనీసం స్లాబు వేసుకోవడానికి కూడా సరిపోవడం లేదు. కాబట్టి దానిని కనీసం రూ.40 వేలకు పెంచాలి. ఆర్‌పిహెచ్ కోటా అయినా, ఎం.ఎల్.ఏ.ల కోటా అయినా, డిడిఆర్‌సి కోటా అయినా, ముఖ్యమంత్రిగారు ఇచ్చే ఎస్.ఆర్.పి. కోటా కింద అయినా ప్రతి ఇంటికి రూ.25 వేల నుండి రూ.40 వేలకు పెంచే ప్రతిపాదనతో ప్రభుత్వం ముందుకు రావలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి : అధ్యక్షా, గతంలో ఇచ్చిన ఇళ్లు పునాది వరకు లేసినా, ఇంకా చాలా వాటికి తరువాత కట్టుకోవడానికి బిల్లులు ఇవ్వకపోవడం వల్ల లబ్దిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి తొందరగా బిల్లులు క్లియర్ చేసినట్లయితే వారు స్లాబ్ వరకు వేసుకునే వీలుంటుంది. కాబట్టి వర్క్ ఇన్‌స్పెక్టర్లను తొందర తొందరగా పంపించి, ఎంక్వయిరీ చేయించి, డబ్బులు ఇచ్చే విషయం పరిశీలించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్ విధానం వల్ల బి.సి.లకు కొద్దిగా తక్కువుగా వస్తోంది. చాలా మంది మిగిలిపోతున్నారు. ఎస్టీ కోటాలో మిగిలిపోయిన ఖాళీలను కన్వర్ట్ చేసి బి.సి.లకు ఇచ్చే అవకాశం గురించి ఆలోచించి, బి.సి.లకు ఎక్కువ కోటా ఇస్తారేమో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గత సంవత్సరమే లబ్దిదారుల అభ్యర్థన మేరకు మా ప్రభుత్వం రూ.22,500 ల నుండి రూ.25 వేలకు పెంచడం జరిగింది. ఇక ప్రస్తుతం ఇంతకంటే పెంచే యోచన లేదు. అయితే భవిష్యత్తులో ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆలోచిస్తాము.

ఆ తరువాత అధ్యక్షా, పెంకులు వేసుకున్న వారికి కూడా అవకాశం ఇవ్వాలని అడిగారు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్న దగ్గర ఒకటి రెండు చోట్ల పెంకులు వేసుకున్న వారికి కూడా మంజూరు ఇచ్చాము. అటువంటి అభ్యర్థనలు వస్తే మంజూరు ఇస్తాము...

శ్రీ జి. దేముడు : అలా మంజూరు చేసే అధికారాన్ని డి.ఎం.లకే ఇస్తే సరిపోతుంది.

శ్రీ కె. జానారెడ్డి : డి. ఎం.లెవల్‌లో ఇవ్వరు. ప్రభుత్వానికి అప్లికేషన్ ఇస్తే నేను మంజూరు చేయిస్తాను. ఆ తరువాత లేఅవుట్ల గురించి చెప్పారు. అక్కడక్కడ ఇండివిడ్యుయల్ హౌజింగ్‌కు అవకాశం లేదని చెప్పారు. ఈ సంవత్సరం నుండి లేఅవుట్‌లోనూ, స్కాటరింగ్‌లోనూ రెండు చోట్ల కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాము.
ఉ.10.40

బిల్లుల విషయంలో – పెండింగు బిల్లులు ఉంటే వాటిని వెంటనే పేమెంటు చేయడానికి ఏర్పాటు చేస్తాము. ఆ తర్వాత బి.సి.లకు ఇళ్ల ఇచ్చే విషయంలో ఈ సంవత్సరం నుంచి మోడల్ విలేజెస్ 'ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు' అని ఏవైతే తీసుకున్నామో దాని ద్వారా బిసిలు, ఎస్‌సి, ఎస్‌టిలు అనే ప్రసక్తి లేకుండా ఆ గ్రామంలో అర్హులైన ఇళ్లలేని పేదలందరికీ కూడా ఇళ్ల నిర్మాణం చేయడానికి సర్వే జరుగుతుంది. మొత్తం ఇళ్ల ఇచ్చే ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## జీరో అవర్

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : ఈ రోజు సభ్య సమాజంలో మనందరం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శాంతి భద్రతలను కాపాడటానికి పోలీసు యంత్రాంగాన్ని మనం ఏర్పాటు చేసుకున్నాం. రక్షించవలసిన పోలీసు యంత్రాంగమే పోలీసు వ్యవస్థ తలదించుకునే విధంగా పోలీసు యంత్రాంగం భ్రష్టు పరిచేవిధంగా జరిగిన సంఘటన గురించి ఆలోచిస్తే ప్రతి ఒక్కరం సిగ్గు పడాలని మనవి చేస్తున్నాను. ఈనాడు అన్ని పేపర్సులో విస్తృతంగా వచ్చింది. మా జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క కానిస్టేబుల్ స్థాయి నుంచి పోలీసు యంత్రాంగానికి సంబంధించిన అధికారులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్న విషయాన్ని ఆలోచించాలి.

తెలుగుదేశం పార్టీ కార్యకర్త అంజిబాబు హత్య జరిగిన సందర్భంగా వారి సతీమణి రొంపిచర్ల శేషమ్మ అనే మండల అధ్యక్షురాలు కంప్లయింట్ చేస్తే, పోలీసు యంత్రాంగం 342 నెంబరు ఇచ్చి, కేసు రిజిస్టరు చేసి, దానిలో స్థానికంగా ఉన్న డిఎస్‌పి, కాసు మహేశ్‌రెడ్డిలు నిందితులుగా ఎఫ్ఐఆర్ ఇచ్చారు. ఈవేళ అన్ని న్యూస్ పేపర్సులోనూ విస్తృతంగా వచ్చింది. దీనిని రిజిస్టరు చేసిన పోలీసులు స్థానికంగా ఉండే డిఎస్‌పి నిందితుడుగా ఉన్నా, ఆయనను అరెస్టు చేయాల్సిన పోలీసు యంత్రాంగం ఆ డిఎస్‌పిని అరెస్టు చేయకుండా మొత్తం కేసునే నీరు కార్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. దానిలో ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. నిందితుడుగా డిఎస్‌పి ఉన్న ఎఫ్ఐఆర్ రెండవది మాయం అయిందని చెప్పడం, దాని మీద స్థానికంగా ఉన్న ఐ.జి. ని విచారణ చేయమని చెబితే, 'బట్టలు ఊడదీస్తా , కోర్టు కానిస్టేబుల్‌ను బెదిరించిన ఉన్నతాధికారి ' అని అధ్యక్షా, ఇది అన్ని న్యూస్ పేపర్సులోనూ వచ్చింది. అధ్యక్షా, ఇది ప్రతి ఒక్కరూ సిగ్గు పడాల్సిన అంశం. అక్కడ ఉన్న డిఎస్‌పిని రక్షించేదానికి అక్కడ ఉన్న ఐ.జి. అర్జున్ సింగ్ గారు నరసరావుపేట వారిని ఎంక్వయిరీ వేస్తే, వెళ్లి, అక్కడున్న డిఎస్‌పికి అనుకూలంగా సాక్ష్యం రాలేదని, ఆ కేసులో ఉన్న కానిస్టేబుల్‌ను గుంటూరు పిలిపించి, నువ్వు కనక ఎఫ్ఐఆర్ పోయిందని కంప్లయింట్ ఇవ్వాలని వత్తిడి తెస్తే, ఆ కానిస్టేబుల్ నిరాకరించాడు. ఆ కానిస్టేబుల్ నిరాకరిస్తే చీరాల నుంచి సి.ఐ. వస్తే, వీడిని తీసుకువెళ్లి లోపల పడెయ్యండి, 3వ ఎఫ్ఐఆర్ ఉందని చెప్పే వరకూ థర్డ్ డిగ్రీని ఉపయోగించమని చెబితే ఆ కానిస్టేబుల్ మానసిక వత్తిడికి గుర్రై ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశాడంటే, ఇది పోలీసు యంత్రాంగానికి సిగ్గు చేటు కాదా? రక్షించవలసిన పోలీసు ఉన్నతాధికారే కేసును నీరు కార్చే విధంగా అక్కడున్న కానిస్టేబుల్‌ను చెప్పాలని, తప్పుడు కేసుగా, నీరు కార్చే విధంగా చేయడం చాలా దారుణం. ఈ యొక్క కేసులో నిందితుడైన డిఎస్‌పిని అరెస్టు చేయాల్సిన అవసరం ఉంది. క్రింది స్థాయి పోలీసు వ్యవస్థలో భాగస్వామి కానిస్లేబుల్. అటువంటి కానిస్టేబుల్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తామని ఐజి మాట్లాడితే, ఆ ఐజిని సస్పెండు చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

దీని మీద ప్రభుత్వం జుడీషియల్ ఎంక్వయిరీ వేయించండి. వాస్తవాలు బయటకు వస్తాయి. ఆ ఐజిని తక్షణమే సస్పెండు చేయాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, విషయాన్ని నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగిన న్యాయం చేస్తాను.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు లేచి తమ తమ స్థానాల నుంచి గట్టిగా అభ్యంతరాలు చెప్పారు.)

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్‌కి రెగ్యులేషన్స్ ఉంటాయి. Do you want answer for that? మీకు సమాధానం కావాలని అంటే ....

( తెలుగుదేశం పక్షం నుంచి అభ్యంతరాలు, అంతరాయం)

This is what you can get in zero hour. నేనేం చేస్తాను?

SRI P. KESAV (Uravakonda): Who is stopping the Government from giving reply to it?

MR. SPEAKER: I need not enlighten you on zero hour procedure. You have made your point and the Government has taken note of it. యాక్షను జరుగుతుంది. ప్రతాపరెడ్డి గారూ, మాట్లాడండి.

(అంతరాయం)

You are aware of the zero hour procedure. అక్కడ జరిగిన పొజిషన్ గురించి మీరు చెప్పారు. ఒక డిమాండు పెట్టారు. The Government said that they would examine it. You cannot expect any thing more in zero hour. మీరు ఈ సమస్య ఇంకా సీరియస్ అనుకుంటే, వేరే రూలు కింద రండి. జీరో అవర్లో I have allowed you to raise the issue in zero hour and the Government responded to it. మీరు జీరో అవర్లో రెయిజ్ చేశారు. దీనిలో ఉన్న లిమిటేషన్స్ అందరికీ తెలుసు. సమస్య ఎక్కువ తీవ్రత ఉందని అనుకుంటే, వేరే రూలు కింద రండి. Take your seats. మిగతా వారి అవకాశాలు కూడా చూడండి. The other Members also should get an opportunity in zero hour. జీరో అవర్లో ఇంతకంటే ఎక్కువ సమాధానం రాదు. మిగతా పార్టీల వారికి కూడా అవకాశం ఉంటుంది. వారు కూడా రెయిజ్ చేయాలి. I cannot help beyond this.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు 304 ఇచ్చారు. నరసరావు పేట హత్య, ఇతర విషయాల గురించి 304 ఉంది. అందులో భాగంగా వారు ఏమి అడగదలచుకున్నారో, దానికి సమాధానం రాబట్టుకోవచ్చును.

మిస్టర్ స్పీకర్ : లా అండ్ ఆర్డరు గురించి సెకండ్ 304 ఉంది. You can take it up in that.

(INTERRUPTIONS)

304 are listed in today's agenda and it will come up for discussion. మిగతా పార్టీలకు కూడా అవకాశం ఉంటుంది. You cannot take away the opportunities of other Members.

( అంతరాయం)

అవునండీ, ఈ రోజు లిస్టు అయి వుంది. మాట్లాడతారు. 304 ఉంది కదా! వచ్చినపుడు మీరు టేకప్ చేయండి ఈ ఇష్యూను. I have to complete the zero hour. మళ్లీ 304లో చర్చ కావాలంటే I cannot find time to take up the second 304. This is జీరో అవర్ అండీ. The Hon'ble Minister has replied further. Do you want discussion straight away? I am sorry, this is not proper.

ఉ.10.50

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: This is not proper. ఇష్యూ సీరియస్ అనుకుంటే మాట్లాడండని చెబుతున్నాను కదా. Now the issue has been raised during Zero Hour. దేవేందర్ గౌడ్ గారూ, whether we go by rules or go by the issues. ఈ హౌజ్‌లో రూల్స్ ప్రకారం ఇష్యూస్‌ను డిస్కస్ చేయాలి కాని, ఇష్యూస్‌ను బట్టి రూల్స్ మార్చుకోవాలంటే ఎట్లా అవుతుందండీ ? The Minister has said that 304 is listed. ఈ రోజు మనకు 304 లిస్ట్ అయి వుంది. మీరు ఈ సబ్జక్ట్‌ను ఇంపార్టెంట్‌గా భావిస్తే, 304లో డిస్కస్ చేయచ్చును. లిస్ట్ అయిన ఎజండా గురించి జీరో అవర్‌లో మినిస్టర్ గారు ఇంతకంటే ఎక్కువగా చెప్పేదేమీ లేదు.

( తిరిగి అంతరాయం )

The Minister stated that it can be taken up in 304 listed today. సమస్యలన్నీ రూల్స్ క్రింద చర్చించబడతాయి. మీరు ఇష్యూస్‌ను ముందర పెట్టి డైవర్ట్ చేస్తే ఎట్లా ?

( తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ‘ సస్పెండ్ చేయాలి, సస్పెండ్ చేయాలి – ఐ.జి.ని సస్పెండ్ చేయాలి ’ అని నినాదాలు చేసారు )

I request all the Floor Leaders/Deputy Leaders to kindly advise your Members. The issue is very clear. In Zero Hour మీరు ఇష్యూను లేవనెత్తారు, గవర్నమెంట్ నోట్ చేసుకుంది, మీరు మళ్లీ ఫర్దర్‌గా అడిగారు, వారు చెప్పారు.

( పోడియం వద్ద తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

This is not proper. I am warning you. The House has to go through certain rules and conventions. మీరు జీరో అవర్‌లో ఈ ఇష్యూని మెన్షన్ చేసారు. మనకు అదే సబ్జక్ట్ మీద 304 వుంది. మీరు మీ అభిప్రాయాలను అప్పుడు చేయవచ్చుని చెప్పాను. I request the Deputy Leader to advise your Members. I request the Members to go back to their seats. జీరో అవర్‌లో ఇటువంటి ప్రవర్తన బాగుండదు. You cannot hold the House to ransom. ఇది ఇంపార్టెంట్ అని మీరనుకుంటే, మీకు అవకాశం వుంది. This is not proper. I have taken a serious note of your behaviour. మీకు మాట్లాడడానికి అవకాశాలు లేకపోతే లేచి నిలుచోండి. This is not proper.

( పోడియం వద్ద నుంచి తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి నిలుచుని ‘ గుంటూరు ఐ.జి. ని సస్పెండ్ చేయాలి ’ అని నినాదాలు చేసారు )

శ్రీ కె.ప్రతాపరెడ్డి : అధ్యక్షా, .......

( అంతరాయం )

MR. SPEAKER: Devender Goud garu, you are a senior Member. I don't expect this kind of attitude from your Members. I will re-assure you that this will be taken up in 304.

( తిరిగి అంతరాయం )

శ్రీ కె.ప్రతాపరెడ్డి : అధ్యక్షా, .......

( అంతరాయం )

( ' చేయాలి, చేయాలి, గుంటూరు ఐ.జి.ని సస్పెండ్ చేయాలి ' అని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేసారు ' )

MR. SPEAKER: I request the Members to kindly take your seats.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నిన్న బి.ఎ.సి.లో కూడా చాలా వివరంగా మాట్లాడుకోవడం జరిగింది. జీరో అవర్‌లో లేవనెత్తిన అంశానికి మనకున్న ప్రొసీజర్ ఏమిటంటే, నోట్ చేసుకోవడం. ఈ రోజున ఇదే అంశానికి సంబంధించి 304ను ఎజెండాలో లిస్టవుట్ చేసారు. ఎజెండాలో లిస్టయిన అంశంపై జీరో అవర్‌లో మెన్షన్ చేస్తారనేది ఎవరూ ఊహించింది కాదు. ఈ సమస్య ప్రాధాన్యత ఇది వరకు వున్నంతగా కాక బహుశా డైల్యూట్ చేద్దామనే ఉద్దేశ్యంతో మెన్షన్ చేద్దామనుకున్నారేమో తెలియదు. నిన్న కూడా గంట సేపు సభా సమయాన్ని వృధా చేసారు. మొదటి రోజున కూడా మనకున్న అంశాలను పూర్తి చేద్దామనుకుంటే అందుకు అవకాశం లేకుండా చేసారు. రెండో రోజు కూడా మరలా సమయాన్నంతా, మనం ఒక అంగీకారానికి వచ్చిన దానికి భిన్నంగా వృధా చేసి సమయం లేకుండా పోయిందంటే ఇది సరియైన పద్ధతి కాదు.

దయచేసి ఉపనాయకులైన దేవేందర్ గౌడ్ గారు, రామకృష్ణుడు గారు సలహా చెప్పాలి. మీరు బి.ఎ.సి.కి హాజరయ్యారు కదా, అక్కడ ఏమి అంగీకారానికి వచ్చామో వారికి చెప్పండి. మిగిలిన మిత్రులు నరసింహయ్య గారు కాని, డాక్టర్ విజయ రామారావు గారు కాని, వెంకట రెడ్డి గారు కాని – మనమందరం కలసి ఒక ఏకాభిప్రాయానికి వచ్చిన నిర్ణయాలను సోదర తెలుగుదేశం సభ్యులు ఖాతరు చేయకుండా సభలో ఇట్లా వ్యవహరించడం మంచి పని కాదు. సభను ఆర్డర్‌లోకి తేవలసిందిగా తమరిని కూడా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, నేను కూడా గౌరవ టి.డి.పి. సభ్యులకు విజ్ఞప్తి చేసేదేమంటే, లెజిస్లేటివ్ అఫెయిర్స్ మినిస్టర్ గారు చెబుతున్నారు, మీరూ చెబుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఇష్యూ మీద 304 లిస్ట్ అయి వుంది, వారు చెప్పాల్సిన విషయాలను వారు చెప్పారు. వారి గ్రీవెన్సెస్ చెప్పారు, ఇతర సభ్యులకు సంబంధించిన అవకాశాలు పోకుండా సహకరిస్తే బాగుంటుంది. వారు పడాల్సినంత ఆందోళనా పడ్డారు, ఇప్పటికే 10 నిమిషాలు దాటిపోయింది, దయచేసి ఇతర సభ్యులకు కూడా అవకాశాలు కల్పించాలని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I request all the Floor Leaders to meet me in my Chambers. The House is adjourned for ten minutes.

(The House then adjourned at 10.57 AM).

**('టీ' విరామానంతరం సభ ఉదయం గం.11.28ని.లకు తిరిగి సమావేశమైనది.)**

**( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

శ్రీ కె. ప్రతాపరెడ్డి :- అధ్యక్షా, చేర్యాల నియోజకవర్గం వరగంల్ జిల్లాకి 150 కి.మీ. దూరంలో ఉంది. సన్న, చిన్నకారు రైతులు 60వేల క్వింటాళ్ల పత్తిని పండిస్తున్నారు. చేర్యాలలో కాటన్ కొనుగోలు కేంద్రం లేనందువల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. మధ్య దళారులకు పత్తి పంటను తక్కువ రేటుకి సన్నకారు, చిన్నకారు రైతులు అమ్మాల్సి వస్తోంది. దీని వల్ల

రైతులు విపరీతంగా నష్టపోతున్నారు. గత సంవత్సరం కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారితో నేను మాట్లాడడం జరిగింది. అలాగే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువచ్చినా ఇంత వరకు ఎటువంటి చర్యలు గైకొనలేదు. ప్రభుత్వం కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా వెంటనే కాటన్ కొనుగోలు కేంద్రాన్ని చేర్యాలలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకొన్నాను. సరైన చర్యలు తీసుకొంటాము.
ఉ.11.30

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన అంశం . ఆర్థిక శాఖా మంత్రి గారు కొద్దిగా దృష్టి సారించవలసిన విషయం . ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 1100 పై చిలుకు మండలాలలో మండల పరిషత్ ,ఎమ్.పి.డి.ఓలలో పని చేసే మినిస్టీరియల్ స్టాఫ్ గత వారం రోజులుగా నల్ల బాడ్జీలు పెట్టుకుని పని చేశారు. ఈ రోజు మొత్తం స్టాఫ్ మూక ఉమ్మడిగా సెలవు పెట్టారు. పంచాయతీ మినిస్టరు గారి నోటీసుకు ఈ విషయం వచ్చే ఉంటుంది. ఇది ఆర్థిక శాఖా మంత్రి గారు కూడా చూడవలసిన విషయం. ఇక్కడి స్టాఫ్‌కు మూడు మాసాలకు, 6 మాసాలకు ఒకసారి జీతాలు ఇస్తున్నారు. జి.ఓ.101 ప్రకారం దాదాపు అందరు ఉద్యోగులకూ ప్రతి నెలా జీతాలు ఇస్తున్నారు. ఆఖరికి ఎయిడెడ్ స్టాఫ్‌కు కూడా జీతాలు ఇచ్చే పరిస్థితిలో ఉన్నారు.

మనం తయారు చేసే విధానాలకు, నిర్ణయాలకు సంబంధించి , సంక్షేమానికి సంబంధించి వీరు పని చేస్తున్నారు. మండలాలలో పని జరిగితేనే అది కిందకు గ్రామ స్థాయిలోకి వెళుతుంది. అందుకోసం ఈ విషయాన్ని మనం తప్పనిసరిగా ఆలోచించాలి. అలా ఆలోచించకపోవడం గత పాలకులు చేసిన లోపంగా ఉంది. దీని వల్ల మీకు నష్టం ఏమీ లేదు. కాబట్టి ఫైనాన్సు డిపార్ట్‌మెంట్ దీని గురించి ఆలోచించవలసింది ఏమిటంటే ఎలాగూ డబ్బు ఇస్తున్నాము. అకౌంటబిలిటీ కూడా ఉంది. మనం వాళ్లకు జీతాలు ఇవ్వకపోతే సంక్షేమ కార్యక్రమాలు ఎలా అవుతాయి?

ఈ సందర్భంగా నేను తెలియజేసేదేమంటే వాళ్లను మనం ఎంత కాలం నుంచి ఈ విధంగా చూస్తున్నామో ఆలోచించాలి. స్వీపర్సు పరిస్థితి కూడా అక్కడ ఈ విధంగానే ఉంది. దయచేసి మన ఫైనాన్సు మినిష్టరు గారు 101 జి.ఓ కింద డబ్బులు ఇప్పించి, ప్రతి నెలా వారికి వేతనం ఇవ్వాలి. జీతం అందితే తప్ప వారు పని చేయలేని పరిస్థితులు ఉన్నాయి. ఆ విధంగా ఉండటం, జీతాలు లేకపోవడం మూలంగా వారు పని చేయడం కంటే అక్కడా ఇక్కడా మేయడం చేస్తారు. అవినీతిని మనం ఈ విధంగా పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు అవుతుంది.

రెండవ అంశం దీనిలో పే మెంట్‌కు సంబంధించి ట్రెజరీ సరిగా ఇవ్వకపోవడం వల్ల అనేక రకాల ఇబ్బందులు వస్తున్నాయి. దీనితో వీరు నష్టపోతున్నారు. మన ఇంట్లో భోజనం తిని మంది ఇంట్లో పని చేసే పరిస్థితి అక్కడ ఉంది. దయార్ద్ర హృదయంతో దీనిని మీరు చూడాలి. నేను నిన్న సి.ఎమ్. గారికి ఈ విషయమై నేను ఒక రెప్రిజెంటేషన్ ఇచ్చాను. వారు ఎండార్స్ చేశారు. దయచేసి ఫైనాన్సు మినిష్టరు రియాక్టై అనుకూలంగా ఉండాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు చెప్పిన విషయం ఇదివరకే ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఇప్పుడు మరల వారు ప్రస్తావన చేశారు. పార్షియల్‌గా కొంత పని జరిగింది. మిగిలినది కూడా చేస్తాము.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, నేను ప్రభుత్వానికి తెలియజేయవలసిన విషయం కొత్తగా ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి చెబుతున్నాను. వర్షాలకు పుట్టినిల్లు అడవులు. మరి తుఫానులు , పర్వతాల మీద సాధారణంగా, వర్షాలు ఎక్కువగా

పడతాయి. మొన్నటి తుఫానుకు రాష్ట్రం అంతా అతలాకుతలం అయిపోయింది. ఏజెన్సీ ప్రాంతంలో మంచి నీరు లేక ఈ కుంటలలో, చిన్నచిన్న కుండీల ద్వారా నీరు తెచ్చుకుంటున్నారు. వర్షాలు వచ్చి మొత్తం కొట్టుకు పోయింది. నేటి వరకూ కూడా లోతట్టు ప్రాంతానికి మంచినీటి సౌకర్యం కల్పించబడలేదు. నా నియోజక వర్గం అయితే పూర్తిగా చిన్నాభిన్నం అయిపోయింది. ఇప్పుడు హైదరాబాదు నగరానికి ఎక్కడనించో నీరు తెప్పించి ఇస్తున్నారు. అలాగే జీవగడ్డలైన మా ప్రాంతంలో మంచి నీరు ఇప్పించాలని కోరుతున్నాను. రెండవ విషయం గ్రావిటీ మీద ఇవ్వడానికి అవకాశం ఉంది. ఎందుకంటే మంచి నీరు లేక బావి నీరు త్రాగడం ద్వారా ఆ ప్రాంతాల ప్రజలు జబ్బులకు గురవుతున్నారు. తక్షణమే మంచినీటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : వారు చెప్పిన విషయాలను నేను నోట్ చేసుకున్నాను. అయినా కూడా వారు డీటైయిలుగా రాసి నాకు పంపిస్తే వెంటనే తగు చర్యలు తీసుకుంటాము.

جناب سید احمد پاشاہ قادری-میرے حلقے چارمینار کے اندر بال نگر گرام پنچایت، شاہین نگر کے قریب عثمان نگر، بینار کالونی اور رائل کالونی کے اندر تقریبا چارماہ سے زائد از ڈیڑھ سو گھروں میں پانی جمع ہے جس کی وجہہ سے چار بچوں کی موت بھی واقع ہو گئی ۔ دو لڑکے بینار کالونی میں 10 اکٹوبر 2005ء کو مسٹر عبدالرحیم ' عمر 18 سال اور مسٹر افروز ' عمر 19 سال کا انتقال ہوا اور اُسی طریقہ سے عثمان نگر میں 26 نومبر 2005ء کو دو لڑکوں مسٹر محمد اسمعیل ' عمر 17 سال اور سید صدیق ' عمر 15 سال کا انتقال ہوا ۔ اس تعلق سے میں ضلع کلکٹر رنگا ریڈی سے معائنہ کرنے کو کہا اور منسٹر محمد علی شبیر صاحب سے بھی درخواست کی تھی۔ لیکن میری سمجھ میں نہیں آرہا ہیکہ وہاں پر چار مہینوں سے گھروں میں پانی بھرا ہوا ہے جس کی طرف سے لوگ کافی پریشان ہیں ' وہاں پر گورنمنٹ کی طرف سے کوئی ریلیف بھی نہیں مل رہی ہے نہ ہی کوئی عہدیدار یا کوئی منسٹر یہاں کا دورہ کررہے ہیں ۔ میں نے کلکٹر کی میٹنگ میں بھی کہا تھا کہ اُن لوگوں کو کوئی متبادل جگہ فراہم کریں لیکن کلکٹر رنگا ریڈی نے کوئی مثبت جواب نہیں دیا اور یہ کہا جارہا ہیکہ یہ زمین ایف-ٹی-ایل- کی ہے جبکہ وہاں کے لوگ 5 تا 20 سال سے مقیم ہیں ۔ کیوں اُن لوگوں کو مکانات تعمیر کرنے کی اجازت دی گئی ' اتنے طویل عرصہ تک خاموشی کیوں اختیار کی گئی ' اُسی وقت انہیں مکانات تعمیر کرنے سے کیوں نہیں روکا گیا؟ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس مسئلہ کو فوری حل کیا جائے اگر اس مسئلہ کو نظر انداز کردیا گیا تو ہونے والے نتائج کی ذمہ داری حکومت پر عائد ہوگی ۔

جناب محمد علی شبیر۔ معزز رکن اسمبلی نے میرے علم میں لایا کہ یہ علاقہ ضلع رنگا ریڈی میں ہے پھر بھی میں اریگیشن ڈپارٹمنٹ کے آفیسرس اور متعلقہ ایم-ایل-اے کیساتھ وہاں کا دورہ کروں گا اور وہاں پر جو بھی مسائل ہیں اُن کو حل کرنے کی کوشش کرونگا۔

---

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, 2004 ఆగస్టు 7 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం గుండె జబ్బులు ఉన్న పిల్లలకు ఉచితంగా శస్త్ర చికిత్స చేసి వాళ్ల ప్రాణాలను ఆదుకుంటామని ప్రభుత్వం వారు హామీ ఇచ్చారు. ఆ హామీ ఇచ్చి 16 నెలలు అయింది. హామీ ఇచ్చి ఈ రోజు వరకూ 485 రోజులు పూర్తి అయింది. ఈ 485 రోజులలో ప్రభుత్వం ఎంత మంది పసి పిల్లలకు ఆపరేషన్లు చేయడం జరిగిందో చెప్పవలసిందిగా నేను అడుగుతున్నాను. రాష్ట్రంలో వివిధ జిల్లాలలో గుండె జబ్బులు ఉన్న చిన్నారి పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహించారు. అందులో మన రాష్ట్రంలో 8 వేల మంది పేద పిల్లలకు ఈ గుండె జబ్బులున్నాయని గుర్తించడం జరిగింది. వారికి శస్త్ర చికిత్స చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ విషయమై తగు చర్యలు తీసుకునే నిమిత్తం పూర్తి కాలానికి ఒక ఆఫీసరుపై అకౌంటబిలిటీ పెట్టాలి. ఈ రోజు ఉన్న అధికారులెవరికీ ఆవిధంగా ఎవరికీ ఎలాంటి బాధ్యత లేదు. ఆ విధంగా బాధ్యత గల అధికారిని నియమించాలనే ఆలోచన ప్రభుత్వం చేయాలి. ఈ చిన్న పిల్లలకు సంబంధించిన జబ్బులను గుర్తించేందుకు ఒక ఆఫీసరును నియమించాలి. పేద పిల్లలకు శస్త్ర చికిత్స చేయించుకోవలసిన పిల్లలకు కావలసిన మందులు, వైద్యం, ఆపరేషన్ నిమిత్తం కార్పొరేట్ హాస్పటల్స్‌కు అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, కిషన్ రెడ్డి గారి ఆవేదన అర్థం అయింది. ప్రభుత్వం ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటున్నది. మరొకసారి ఈ విషయమై ఏమేరకు ఆపరేషన్స్, వైద్యం జరిగిందో తెలుసుకుని, మిగిలిన వైద్యం కావలసిన పిల్లలకు ఎప్పటిలోగా వైద్యం చేయగలమో, వైద్యం, ఆపరేషన్లు చేయాల్సి ఉందన్న ఆలోచన కూడా ఈ ప్రభుత్వం తరఫున చేస్తున్నామని తెలియజేస్తున్నాను. నేను వారికి రిప్లై కూడా పంపుతున్నాను.

శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం (సూళ్లూరుపేట) : అధ్యక్షా, రాష్ట్రంలో 2004 సంవత్సరం ఏప్రెల్‌లో ఎన్నికల ఫలితాలు వెలువడేసరికి మే నెలలో వర్షాలు పడి రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఏర్పడుతుందన్న శుభసూచన కలిగింది. మన రైతులు అప్పటి నుంచే మహానందం పొందారు. ఇటీవల నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా సూళ్లూరుపేట నియోజక వర్గంలో చాలా అతలాకుతలం అయింది. తమిళనాడులో వచ్చిన పెను తుఫానులకు , తమిళ నాడు ప్రాంతానికి ఆనుకుని ఉన్న మా నియోజక వర్గం సూళ్లూరుపేటలో బాచీ ఈ వరద నీటికి, వర్షాలకు అతలాకుతలం అయిపోయింది. అక్కడి ప్రజలు జల దిగ్భంధనంలో చిక్కుకు పోయారు.

మాకు ఎగువన ఉన్న చిత్తూరు జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు అక్కడ నుంచి ప్రవహించిన వరద నీటి మూలంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో చాలా గ్రామాలు, లోతట్టు ప్రాంతాలు సుమారు వారం రోజుల వరకూ బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా అక్కడ ఉన్న ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా ఎస్.సి, ఎస్.టి లొకాలిటీస్ లోతట్టు ప్రాంతాలలో ఉన్న వారు వారం రోజుల వరకూ పనులకు వెళ్లడానికి అవకాశం లేకుండా నానా అవస్థలు పడ్డారు.
ఉ.11.40

అదే విధంగా మా ప్రాంతంలో ఎక్కువ మంది మత్స్యకారులు సోదరులు వేటకు వెళ్లడానికి అవకాశం లేకుండా ఈ తుఫాను బీబత్సంలో నానా అవస్తలు పడ్డాము. అక్టోబర్ నుంచి నవంబరు వరకు కురిసిన వర్షాలు మా ప్రాంతం అంతా జలమయం అయ్యింది. నేషనల్ హైవే మీద బస్సులు లేదా లారీలు ప్రయాణం చేసే దానికి అవకాశం లేకుండా పోలీసు యంత్రాంగంతో వాటిని దిగ్బంధం చేయడం జరిగింది. అదే విధంగా రైల్వే కట్టల మీద నీరు ప్రవహించిన దానివల్ల ట్రైన్సు ఆగిపోయాయి. అనేకమైన నష్టాలతో బాధలకు గురైనాము. వీటి అన్నిటి కూడా కారణం కాళంగి నది, స్వర్ణముఖి నదికి సరైన పొల్లుకట్టలు లేనందువల్ల వరదలు వస్తున్నాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే పొల్లుకట్టలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికే తుఫానులో పేదల అందరికి బియ్యం, కిరోసిన్ సరఫరాచేయడం జరిగింది. సుమారు 20 వేల ఎకరాలలో నాటు వేసిన పైర్లు అన్ని కొట్టుకుపోయాయి. అదే విధంగా 1500 ఎకరాలలో నారు మళ్లు వేస్తే అవి అన్నీ కూడా నాశనం అయిపోయాయి. కాబట్టి ప్రభుత్వం రైతులకు ఉచిత విత్తనాలు సరఫరా చేయాలని చెప్పి ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు సుబ్రమణ్యంగారు అనేక డిపార్టుమెంట్సుకు సంబంధించిన నష్టాలు గురించి చెప్పడం జరిగింది. నేను నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా వారితో కలసి నెల్లూరు కలక్టరు గారికి సంబందిత అధికారులకు చెప్పడం జరిగింది. ఈ ఆదివారం నాడు వెళ్లి ఎక్కడైతే భారీ నష్టాలు జరిగాయో ముఖ్యంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో పరిశీలించి రిపోర్టు చేసి మేము యాక్టు చేస్తాము.

శ్రీమతి కె.ప్రభావతమ్మ (రాజంపేట): అధ్యక్షా, శనివారం వచ్చినటువంటి భారీ వర్షాలకు కడప జిల్లాలో ఉన్నటువంటి రాజంపేట నియోజకవర్గం, ప్రక్కనవున్న కోడూరు నియోజకవర్గం అతలాకుతలమైపోయింది. నేను, సోదరుడు ఎంఎల్ఏ ప్రసాదుతో కలసి మా నియోజకవర్గాలలో తిరిగి వచ్చాము. చాల నష్టం జరిగాయి. Traffic was standstill for more than 24 hours. అసలు ట్రాఫిక్ బ్రిడ్జెస్‌కు ఉన్న అప్రోచెస్ అన్ని పోయాయి. ఆర్ అండ్ బి, అగ్రికల్చర్, పంచాయితీరాజ్, ఇరిగేషన్, హార్టీకల్చర్, మున్సిపాలిటి డిపార్టుమెంట్సు అన్నీ విధాల నష్టపోయాయి. ఇప్పుడు మేము రైజ్ చేస్తే మంత్రిగారు నోట్

చేసుకున్నాము అంటారు. అలా కాకుండా మీ ద్వారా ప్రభుత్వాన్నికోరేది ఒకటే, ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ ఉన్నారు, అన్నీ డిపార్టుమెంట్సు ఉన్నాయి. దయచేసి రెస్టోరేషన్ వెంటనే చేయించాలి. ప్రొద్దుతిరుగుడు, మామిడిచెట్లు అప్రూట్ అయిన వాటిని, నిమ్మచెట్లు, బొప్పాయి, అరటి, కొంచెము భారీ ఎత్తున సహాయం చేయాలని, ప్రొద్దుతిరుగుడు వేసింది పోయింది కాబట్టి వాళ్లకి ఫ్రీగా ఇన్‌పుట్సు ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. నోట్ చేసుకున్నాము కాదు చేస్తామని చెప్పమనండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయన్ని నోట్ చేసుకోవడం జరిగింది. కెలామిటిస్ మాన్యూల్ ఒకటి వుంటుంది. ప్రాపర్ యాక్షన్ వుంటుంది. ఎక్కడైనా ల్యాప్సస్ వుంటే అవి అన్నీ రెక్టిఫై చేయడం జరుగుతుంది . పర్దర్ యాక్షన్ ప్రభుత్వం తీసుకుంటుంది.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు): అధ్యక్షా, ఈ సంవత్సరం వచ్చిన పెద్ద వర్షాలు కారణంగా నా నియోజకవర్గంలో ఉన్నటువంటి బయ్యారం పెద్ద చెరువు గండి పడింది. మా నియోజకవర్గం మొత్తం పెద్ద నీటి వనరు అయినటువంటి ఆ యొక్క చెరువు. అది గండి పడి నీరు వెళ్లిపోవడం జరిగింది. మామూలుగా నీరు ఇప్పుడు ఆపు చేసుకోడానికి ఇసుక బస్తాలు వేశారు. దీనితోబాటు చిన్న చిన్న గట్లు కుంటలు తెగిపోయాయి. వీటికి సంబందించి ఇంతవరకు ఏమి చర్యలు తీసుకున్నట్టి ఆధారాలు లేవు,అటువంటి ప్రయత్నాలు కనబడడం లేదు. అట్లాగే బయ్యారం పెద్ద చెరువుకు సంబంధించి అది కాకతీయుల నాటి చెరువు. వీటిలో సిల్టు వచ్చి మొత్తం పూడిపోయి, మొన్న వచ్చిన వరదల వల్ల కట్ట మీద నీరు పార్లి గండి పడటం జరిగింది. అందుకని గండిని త్వరగా పూడ్చడం కోసం ప్రయత్నం చేస్తూ చెరువులో ఉన్న సిల్టును కూడా తీయడానికి కట్టని ఇంకా బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టాలి, దానికి కావలసిన నిధులు కేటాయించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:అధ్యక్షా, టెంపరరీ రిస్టోరేషన్ అది రిలీఫ్ నుంచి చూస్తాము. అది పర్మినెంటు రిస్టోరేషన్ మైనర్ ఇరిగేషన్, డిటేల్డు ఇన్‌ఫర్మేషన్ ఎస్టిమేషన్ అవి అన్ని వుంటే పంపించండి, ఫర్దర్ యాక్షన్ తీసుకుంటాము.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MR. SPEAKER : All the papers are deemed to have been laid on the Table of the House.

"A copy of the Annual Accounts of Andhra Pradesh Electricity Regulatory Commission for the year 2001 -2002, in compliance with sub-para II(5) of Part I of the Schedule under the Andhra Pradesh Electricity Act, 2003."

## ప్రభుత్వ బిల్లు

## 2005, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

Minister for Municipal Administration and Urban Development to move the Motion for leave to introduce the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2005.

SRI CH. RAJESWARA RAO (Siricilla) : Before the Bill is moved, I have a small suggestion. గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు A.P.Municipalities (Second Amendment) Bill, 2005. వారి బిల్లులో చాలా స్పష్టంగా వున్నది. బిల్లులో ఉన్న ఇతివృత్తానికి, ఉద్దేశ్యానికి ఎలాంటి అభ్యంతరం ఎవరికి ఉండడానికి వీలులేదు. రాజ్యాంగబద్ధంగా కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు, మున్సిపాలిటీస్‌కు సంబంధించి అధికారాన్ని మనకు అప్పగిస్తే అక్కడ మనం కార్యక్రమాలు చేయడానికి వీలులేదు కాబట్టి స్పెషల్ ఆఫీసర్‌గా పెట్టుకోడానికి అని వారు సూచిస్తున్నారు. దానికి ఏమి అభ్యంతరం లేదు. శాసన సభయొక్క స్థాయిని దానియొక్క విలువలను కాపాడుకోవలసిన అవసరం మనందరికి వున్నది. ఆ బిల్లు అయిన రాజ్యాంగ భద్ధంగా ఉండాలి రాజ్యాంగ భద్ధంగా కానిConstitutional propriety. ప్రశ్నించే సందర్భం వచ్చింది కాబట్టి నేను మంత్రిగారికి ఇబ్బంది కల్గిస్తున్నాను. ఈ బిల్లులో సెక్షన్ 62 (ఎ) ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటి యాక్టు ఆఫ్ 65 ను సవరిస్తున్నారు. సెక్షన్ 62(ఎ) తరువాత 62 (బి) పెట్టుకుంటున్నారు. దాని ద్వారా స్పెషల్ ఆఫీసర్‌యొక్క టర్మ్ ఏర్పాటు చేసే సందర్భాన్ని 6 నుంచి 4 సంవత్సరాలకు పెంచి 10 సంవత్సరాల వరకు స్పెషల్ ఆఫీసర్ వుండే అధికారం ఇప్పటికి వున్నది. ఈ గిరిజన ప్రాంతాలు కాబట్టి దీనికి మరొక సక్షన్ పెడుతున్నారు. 73, 74 రాజ్యాంగ సవరణ జరిగి ఏ మున్సిపాల్టిలో కమీషనర్ కాని మున్సిపల్ ఎన్నికలు కాని తప్పనిసరిగా 5 సంవత్సరాలకు ఒకసారి జరిగితీరాలి ఎక్స్‌టెషన్ ఇవ్వడానికి వీలులేదు. అత్యవసర పరిస్థితులలో ఎక్స్‌టెషన్ ఇచ్చే ప్రొవిజన్ అందులో వున్నది. 10 సంవత్సరాలు ఎక్స్‌టెషన్ ఇవ్వవచ్చు 1965 చేసిన చట్టంలో ఏర్పాటు చేసుకున్నాము. ఆ నాటి పరిస్థితులు, ఆ నాటి పద్దతులు, ఆ నాటి అలవాట్లకు అది సరిపోయింది ఏమో. ఇవాళ 74 ఎమెండుమెంటు తరువాత సెక్షన్ వున్నది 65 యాక్ట్ యొక్క ఉద్దేశ్యం సెక్షన్ 62 (ఎ)రిడంటెంట్ దానికి ప్రాణం లేదు. దానిని సవరణ చేసే అధికారం మనకు లేదు. కానిస్ట్యూషన్ ప్రొహిబిట్సు అజ్ అందుకొరకు అసలు కానిస్ట్యూషన్ అనుకూలంగా చట్టాన్ని సవరించాలి, 65 చట్టాన్ని సవరించండి. దాని తరువాత మీరు అనుకున్న ఉద్దేశ్యాలు ఉన్నాయి. పోతే ఇంప్రాప్రైటీ అని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, మేము కేంద్రంలో చట్టాన్ని సవరించేంతవరకు ఇక్కడ ఎన్నికలు కాని వేరే కార్యక్రమాలు నిర్వహించడానికి వీలులేదు. అందుచేత గౌరవ సభ్యులు చెప్పినట్టు కానిస్ట్యూషన్‌లో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి కూడా పరిపాలన సౌలభ్యం కోసం ఇవాళ మేము ఈ ఎమెండ్‌మెంటు చేయకపోయినట్లయితే చాలా ఇబ్బందులు వస్తాయి. మేము ఈ ఎమెండుమెంటు చేసేది తాత్కాలికమయిన ఇబ్బందులు అధిగమించి ఈ స్పెషల్ ఆఫీసర్ గడువు పెంచడానికి ఎన్నికల గడువు పెంచడానికి తప్ప మేము వేరే ఉద్దేశ్యం వేరే కార్యక్రమం నిర్వహించడానికి మాత్రం ఈ ఎమెండుమెంటు పెట్టడంలేదు.
ఉ.11.50

అది పెట్టకపోయినట్లయితే చాలా ఇబ్బందులు వస్తాయనేది పెద్దలు రాజేశ్వరరావుగారికి తెలుసు. కనుక ఇది తాత్కాలికమైన ఏర్పాటు తప్ప పర్మనెంట్ కాదనే విషయాన్ని వారికి నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. అందుచే ఈ సవరణకు అనుకూలంగా, ఎమండ్‌మెంట్‌కు అనుకూలంగా తాత్కాలికమైన ఏర్పాటుచేసుకోవ టానికి అనుమతి ఇవ్వాలని నేను గౌరవసభ్యులను కోరుతున్నాను.

MR. SPEAKER: You can move the motion.

SRI K. RANGA RAO: Sir, I beg to move:

> "That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినదానికి వేరే ఏమీ చెప్పను. కాని ఒక్క విషయం చెప్పాలి. మనం ఇంట్రడ్యూస్‌చేసే చట్టాలు, పాస్‌చేసే బిల్స్ రాజ్యాంగానికి లోబడి ఉండాలి. We are not above the Constitution. It will be struck down in the Court of Law. సౌలభ్యం కోసమని అంటున్నారు. ఎక్కడెక్కడ మీకు హర్డిల్స్ వచ్చాయో మీరెందుకు హౌస్‌కు వివరించరు? చట్టాలు తయారుచేయటంలో మనందరకూ కలెక్టివ్ రెస్పాన్సిబిలిటి ఉన్నది. ఫలానా, ఫలానా పరిస్థితిలో హర్డిల్స్ వస్తున్నాయని చెప్పండి. అలాకాకుండా, ఇది ప్రజలకు లాభమా, నష్టామా అనేది చూడకుండా ప్రతి బిల్లు ఇంట్రడ్యూస్ చేసుకుంటూపోతే ఎలా?

శ్రీ కోనేరు రంగారావు: రాజ్యాంగరీత్యా ఉన్న ఇబ్బందులవలన తాత్కాలికమైన ఏర్పాట్లు చేసుకోవటంకోసమై మీ అందరి అనుమతితో ఇది చేస్తున్నాము. We consulted the Law Department. లీగల్‌గా కూడా మేము ఆలోచించాము. మా ప్రయోజనం కోసమో, వేరే ఇంట్రెస్ట్ కోసమో ఈ ఎమండ్‌మెంట్ మేము కోరటంలేదు. సీనియర్ సభ్యులు, ఫ్లోర్‌లీడర్ నర్సింహయ్యగారు దీనిగురించి ఏవిధమైన డౌట్ పడవలసిన అవసరంలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: తెలిసినవాళ్లమైన మేము ఇక్కడ ఉండి కూడా ఈ తెలియని లా డిపార్ట్‌మెంట్‌యొక్క సలహా అంగీకరించమంటే, I am very sorry. లా డిపార్ట్‌మెంట్‌యొక్క సలహా ఇల్లీగల్. ఏ చట్టాన్ని అయితే సవరించబోతున్నామో అది రాజ్యాంగ విరుద్ధం. ఇదివరకే ఆ విషయం తేలిపోయింది. అది redundant లేక dead law. ఆ dead lawను సవరించేది ఏమిటి? దానిని సవరించే అధికారం మీకు లేదు. మీకు అవసరం అనుకుంటే నాకు అభ్యంతరం లేదు. కాని మరో మార్గంలో చేసుకోండి. ఉన్నతమైన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చట్ట వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలు అనుమతించే శక్తి నా అంతరాత్మకు లేదు. అవసరమైన సవరణలుచేసి నాలుగు రోజుల తరువాత సవరణ తీసుకురండి.

MR. SPEAKER: Mr. Komireddi Ramulu garu, can you enlighten the House?

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ఈ సవరణ రాజ్యాంగబద్ధంగానే ఉన్నది. It is not redundant. లా డిపార్ట్‌మెంట్ ఎక్స్‌పర్ట్స్ మొత్తం కేస్ లాస్ ఎగ్జామిన్ చేశారు. ఇది రాజ్యాంగబద్ధం కాబట్టే మంత్రిగారు సవరణను తీసుకువస్తున్నారు. దయచేసి మంత్రిగారిని అనుమతించమని కోరుతున్నాను.

MR. SPEAKER: You have expressed your apprehensions. Minister has clarified that he has taken the opinion of the Law Department and the opinion says that it is well within the limits. The motion is moved and during the time of discussion you speak.

SRI CH. RAJESWARA RAO: There is a way out. నాలుగు రోజుల్లో దానిని సవరించమనండి. మేమంతా దానిని అంగీకరిస్తాము. It is evidently illegal. It cannot be legal. You want to amend dead law.

శ్రీ కోనేరు రంగారావు: ఇప్పుడు మనకు ఉన్నటువంటి ఇబ్బందులను అధిగమించటానికి ఈ ఏర్పాట్లు చేస్తున్నాము. లీగల్ డిపార్ట్‌మెంట్‌నుండి ఒపీనియన్ వచ్చింది కాబట్టి ఆమోదించాలని నేను గౌరవనీయులైన రాజేశ్వరరావుగారికి చెప్పటంలేదు. ఇప్పుడు మేము ఎన్నికలు జరపటానికి అవకాశం లేదు. ఎన్నికలు జరపకుండా, స్పెషల్ ఆఫీసర్ లేకుండా దీనిని రద్దుచేసే అవకాశం మాకు లేదు. మరలా పంచాయితీలు చేయటానికి మాకు అవకాశం లేదు. అందుచే తాత్కాలికమైన ఏర్పాట్లుచేసుకుని పరిపాలనా సంబంధమైన ఇబ్బందులు లేకుండా రాజ్యాంగ సవరణ జరిగేంతవరకు ఈ ఎమండ్‌మెంట్ చేసుకుంటే బాగుంటుంది.

దయచేసి అంగీకరించండి. ఈ ఉన్నతమైన సభయొక్క గౌరవం, విలువలు తెలియక కాదు. అందుచేత ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఈ ఎమండ్‌మెంట్ చేయటానికి అంగీకరించమని రాజేశ్వరరావుగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: ఎమండ్‌మెంట్‌యొక్క ఉద్దేశ్యాన్ని నూటికి నూరుపాళ్లు అంగీకరిస్తున్నాము. మీ అవసరం న్యాయమైనదే. కాని ఒక చనిపోయిన చట్టాన్ని, సజీవంగా లేని చట్టాన్ని మీరు ఎట్లా సవరిస్తామని అంటున్నారు?

MR. SPEAKER: Anything more on that particular aspect?

శ్రీ కోనేరు రంగారావు: అన్ని కోణాలనుండి ఆలోచించాము. దానికి జీవం లేదు కాబట్టే దానికి జీవంపోయటానికి ప్రయత్నిస్తున్నాము. దానికి ప్రాణంపోసి పరిపాలనా సంబంధమైన ఇబ్బందులులేకుండా చేయాలని మేము ప్రయత్నిస్తున్నాము. దానికి అంగీకరించమని కోరుతున్నాము.

MR. SPEAKER: We leave the technicalities. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2005."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Now, we go to 304. The first 304 is to raise the matter regarding "Integrated rural development in rural areas and wardens in municipal areas - Indhiramma Programme." Then we will take up second 304 and also B.C Welfare. This is what we decided. What is that you want,

SRI Y. RAMAKRISHNUDU: What we have decided is different.

## లఘు చర్చ

## అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, రిజర్వేషన్ల గురించి (కొనసాగింపు)

MR. SPEAKER: If you want minorities issue also we will take it up now. There is no problem. We can take up minorities welfare now.

Ms. CHRISTINE LAZARUS (Nominated): Thank you, Mr. Speaker, Sir. Without minorities there will not be majority in our democracy. Regarding 5% reservations it is truly a bold step taken in all earnestness and justice and I am sure that the spirit of reservation for minorities will be upheld in the Supreme Court. This 5% reservation is for Muslim community which truly deserves it. The same is in the case of daliths. The same problem they have. Among the Muslim community the poorest sections have it. I am sure that our Hon'ble Supreme Court will uphold this reservation. The reservation is for education enabling and capacity building of that community because we have untapped their human resources. Many, many young people truly deserve the reservation in education particularly. The minorities account for 20% and we, of course, need proportionate budgetary allocation. The late Sri P.V. Narasimha Rao Government granted us Rs. 500 crores and Andhra Pradesh has still to get its full share. We are one crore people and the amount of Rs. 40 crore budget is certainly not sufficient. I am grateful for the note which has been circulated by the Government. But, unfortunately, awareness about all the schemes is not fully know because of low literacy level. I appeal that district-wise awareness programmes be taken up so that most of these issues are taken up along with the various other minorities in the different districts. The Catholic Bishops' Conference has come forward to help in these awareness programmes along with the Government and I am sure that the Minorities' Welfare Department will take up full advantage out of it.

In so far as education is concerned we find that there are so many issues pending in connection with issue of minority certificate, itself. Different G.Os are issues. Sir, this is very, very important and we find that there are various three member committees constituted for the purpose of setting the things right. I request the Government to please appoint three member committee to look into the G.Os in so far they are related to minority certification as well as their education. Many of our schools exist for 100 years and more and they are running from pillar to post for minority certificates or G.Os. Sir, in connection with this I appeal to stop harassing the principals of our schools. Recently, we have seen in the All Saints School. Because of an accident which is of no fault of the school management the Collector has sent notice to the nuns at mid night. It is really harassment, Sir.

**మ.12.00**

I request you to please ask the Collector and the Commissioner, MCH to please consider while discussing particularly about the nuns. The issue of widening of roads is definitely also the responsibility of minority schools. The nuns have assured us that definitely they will co-operate. Please take it up. The exchange of road can be taken up for widening. But in lieu of building their case can be considered for construction of new class-rooms as well as increase in FSI. The Supreme Court stated that running educational institutions is not doing business or it is commercial. Recognized establishments, religious and charitable institutions with more than 15 years must be issued with permanent minority certificate. Religious and charitable institutions must be exempted from payment of property tax. This is also as per law. I request the Government to please look into this matter. There is also need to promulgate an act for protection of properties belonging to minorities from being sold, leased or developed.

Sir, another point is there are some Christians with S.C origin. The Government at the time of the late Sri T. Anjaiah had recognized the plight of such Christians. He included them in the B.C (B) Group. But, this is certainly not enough. The Government headed by the late Dr. Marri Channa Reddy repealed G.O. Ms. No. 43 and at that time I was Member of this august House. I plead today that a resolution may be passed by this House and sent to Parliament for inclusion of Christians of S.C origin in the Schedule of 1951 Presidential Order just like the Sikhs and the Muslims.

Sir, last but not the least is about the Anglo Indian Community which I represent. Sir, we have separate distinction as minority. I request that this distinction be restored. During 1984 three G.Os were issued for higher education for Anglo Indians and we have just two seats. We need to extend seats to more of the higher educational streams. I request announcement of these streams. We need education for Anglo Indian children. There is a G.O which has been recently revised and updated.

I thank our Chief Minister for being with us at the Anglo Indian Day. He has promised giving housing and education for the poor among the Anglo Indian community.

I thank you for giving me this opportunity.

MR. SPEAKER: I should also thank you for completing your speech within five minutes. You have set a good example for others.

SRI AKBARUDDIN OWAIS(Chandrayanagutta): Mr. Speaker, Sir, this Short Discussion covers two aspects. One is about minority welfare and the second is reservation to minorities. However, I think that the issue has four broad aspects. One is the Congress Party poll promises outlined in the manifesto during 2004 Assembly elections. The second is schemes and programmes implemented by the minority religious institutions and departments. The third is benefit of minorities under the schemes and programmes implemented by other departments and the fourth is reservations. The Note which has been given to us - I am sorry to say that it is exactly the same note which was given to us nine months back. At the time of budget session we have had discussion in minorities welfare. A note was prepared and it was given to us but unfortunately we could not have discussion and the same note is again circulated. Not only it is just the same but this note is not enough or does not give the details as to what and how much amount has been sanctioned and how many people are benefited and how

many schemes have been grounded. No details are given in this note. I would like to express our disappointment on behalf of our party - AIMIM over the casual manner in which the Government seems to treat the subject of minority welfare. During the budget session, the demands of grants of minorities welfare and many other departments were guillotined and passed without any discussion. The lengthy note circulated by the Minorities Welfare Department is just a xerox copy of the note on demands, performance budget for the Minorities Welfare for the year 2005-06 tabled in the Assembly during March this year. I also express my disappointment over the meagre increase in the budgetary allocation of minority welfare department in the current budget allocation. The hike is just about Rs. 10 crores over previous allocation of Rs. 38.98 crores. The total allocation for the Minorities Welfare Department is only Rs. 49.12 crores though the State budget for this year is a massive of Rs. 55,331 crores. The minorities constitute 11% in the State's population but the outlay for the minorities welfare works out not even to 1%. It is just 1/10th of 1% of the State budget. This is a grave injustice done to minorities. I have the Congress election manifesto and in that so many promises are made. I do not want to go into details. I go just point wise. In the Congress Manifesto ten specific promises were made for the minorities. The major promise made is substantial increase in the budgetary allocation for minorities welfare department. But, Sir, there has not been any substantial increase. Sir, at the time of Telugu Desam Party regime the budget allocated was different. The total budget they allocated was Rs. 62 crores. Now, it has been reduced during the Congress Party regime. Another major promise is that specific package of incentives for upliftment of minorities. Till now, no special package for upliftment; of minorities has been announced by the Government. Now, the Government headed by the Congress Party failed to fulfil its two major promises. Sir, in my budget speech I have demanded that Rs. 100 crores should be allocated for the upliftment of the minorities. But, it was not done.

**మ.12.10**

But now my party demands that the Minority welfare Budget allocation should be raised to Rs.500 crore per annum. No special package or incentive is announced as promised in the Congress manifesto, as I said before. The Congress manifesto assured that special measures would be provided for self-employment to minority youth under A.P. State Minority Finance Corporation. But nothing has happened in this regard. The Congress also promised steps to release prompt bank loans to the minorities. There was a Sixteen State level bankers' meeting, which was conducted in the Secretariat. It is so shocking and it is so surprising. Under page 174,as per A.P. State Minority Finance Corporation, minority community action plan for 2005-06 progress as on 31.10.2005, number of units for applications, total in State-- target (physical) is 18752 and financial is Rs.2635.68 lakhs. Sir, 36% of the target is 3798, financial is Rs.489.67 lakhs. Again grounded-- physical is 330 and financial is Rs.26.07 lakhs. Now the point here to be noted is that the Government claims that it has been doing justice to the minorities. But if we have to see the figures the financial target is Rs.2635.68 lakhs. Out of that grounded is only Rs.26 lakhs. Out of Rs.26 crores, only Rs.26 lakhs has been grounded. This shows that it is only about 1%. This needs to be taken care of. In the meeting in Secretariat when the Hon'ble Chief Minister was having presentation by the bankers for all the departments like S.Cs., S.Ts. and B.Cs., agricultural sector and when the minority welfare subject came, the slide was not shown. If I am wrong I may be corrected. I thank the Hon'ble Finance Minister for the meeting. He himself admitted and said that even sanction of minority loans is less than 1%. It should be taken care of. It came in the newspapers also. Further beneficiaries are 752 only. It is quite surprising that only 36% applications sponsored in seven months up to October. Out of that also, only 56% applications were sanctioned. Only 56% sanctioned. See the pathetic state of affairs. Out of 56% sanctioned only 9% sanctioned applications actually got grounded. It is only 9%. Now again it is a more sad state of story. Only 2% targeted beneficiaries were covered in seven months. Only 2%! This is the high claim of the Congress Government. Only 2%! One per cent of targeted bank assistance, actually it is worse.

Sir, I have one more detailed review. It is quite surprising. If we see the figures for the year 2005-06.....Sir, this is not my statement. This is the statement which was given by the Collector, Hyderabad. In this statement showing bankwise and branchwise achievements and grounding particulars under various departments and for Minority Finance Corporation the target is 3311. Sanction is 482. Grounded is Zero. The gap is 3311 because that is the sanction. This is the state of affairs. Is it not a sad state of affairs? Is it not an eye-opener for all those people who claim to say that they are the champions of Muslims? Muslims voted for them and they came to power. I fail to

understand how the bank covered 98% target beneficiaries and disbursed 99% of target to minorities in remaining five months. How can they do it?

Sir, the Congress promised to constitute a separate Minority Women Welfare Corporation. That promise is also forgotten by them. At the recent Coordination Committee of AICC to review the poll promises, Sri Digvijay Singh claims that this promise has been dropped as it was not found to be feasible. Why it was promised and why it was dropped? This is the question which needs to be answered. It was only to get votes of the Muslims and then forget? The Congress takes minorities for a ride, I would say. Will the Government clarity on the fate of its poll promise to establish this separate Corporation? Congress promised to establish I.T.I., politechnic, residential schools for minorities in each district of the State. This promise too is thrown to winds. Where have all the promises gone? Minority Welfare Department has given a note which has mentioned about the schemes that have been carried out by the Minority Welfare Department. What are the schemes? How many people have been benefited? How many schemes have been grounded? What was the amount released? Third quarter is going to come to an end. In the second quarter, what was the Budget given? No, nothing of that sort given. The investment in Minority Welfare Finance Corporation for economic assistance, Thatkal, micro credit scheme remains at last year level. M.I.M. demands direct sanction of loan for self-help schemes for A.P. Minority Finance Corporation.

**మ.12.20**

Sir, M.I.M. demands direct sanction of loans under the employment schemes of A.P.State Minority Finance Corporation. We demanded this. It has also not been accepted. The Minority Finance Corporation implements many schemes. Some are re-named after Indira Gandhi and Rajiv Gandhi. The sanctioned amounts are not mentioned. Where are the beneficiaries? No list of the beneficiaries has been given to us. Why is the note not given to us? It should be given. I want the Government to give all the details of loans already disbursed this year under the schemes like Tatkal, micro credit scheme, self-help group, direct loans under Maulana Abul Kalam Education Loan Scheme etc., I also want to know the details of beneficiaries covered under various schemes in urban and rural training of unemployed muslim youth.

Sir, the Minority Finance Corporation is supposed to organise free health camps for the poor minority women and children. I don't know where the so-called free health camps are conducted. Officers are eating away the money, I would say. Last year Rs.25 lakhs was shown to have been spent on free health camps. I have all the details. But I don't have that much time to give them here. I am just cutting short. Where are those camps conducted? Where is the list of free health camps? Where is the list of voluntary organisations? Where are the details of Maulana Abul Kalam Azad Scholarships that were given?

Recently we had B.Tech. examination at Sultan-ul-uloom Engineering College and Shadan Engineering College and many other minority colleges. Who are sanctioned scholarships there? For a course of four years, only first year scholarships were given. The second year scholarships are not given for one full year. At the time of examination many students were denied opportunity to appear for the examinations because scholarships were not disbursed by the Minority Finance Corporation. Is it not playing with the future of the children? Once the scholarship is sanctioned means, it has to automatically come at the right time. But it never comes. They mentioned so many things. Where are all the details?

Sir, he mentioned about Shadikhanas. I want to know the number of Shadikhanas sanctioned by the Minority Welfare Department. How many of those were constructed? Can the total amount spent on the construction of Shadikhanas justify the number of Shadikhanas constructed? Who is looking after Shadikhanas? How many computer centres are there? Where are the computer centres? What are the computer courses offered? I want to know all the details. I request the Hon'ble Minister please to furnish the district-wise figures. What are the computer courses being offered by the Urdu Academy? Are they up to the mark as per market requirements or not? How many students have been trained? What is the percentage of students who got settled after completion of the training? No

such details are furnished. They say that they are giving pre-metric and post-metric scholarships. Please tell me whether Rs.200/- would be called scholarship? Hon'ble Minister for Backward Classes Welfare is here. I would like to ask him as to what are the pre-metric and post-metric scholarships given to the B.C. students, S.C. students and S.T. students and what is the scholarship amount given to the minorities? It is just Rs.200/- given to minorities. How far is it useful for a student in today's world? Sir, I also want to know....

(Bell)

Sir, I need some more time. I am on the topic only. I am not deviating from it. I want to know from the Hon'ble Minister as to what is the coaching the C.E.D.M., i.e., Centre for Education Development for Minorities is offering to the minorities and where are the centres located and how are they doing publicity and getting the minority students. I want to know how many students have been enrolled and taking the coaching. What is the amount spent on C.E.D.M. per annum? The House wants to know it and also the total number of District Minority Welfare Officer posts in the State.

Sir about Urdu. The Government say that Urdu has been declared as second official language in thirteen districts and that G.O. was issued for the appointment of Urdu Typists and Translators in all the districts. But in the Hon'ble Minister's own district there is no appointment. Out of 13 districts only seven districts have made the appointment. The rest of them do not have that. In respect of those districts where appointment was made, the file was sent to the Finance Minister and he refused it. Is this called justice? What happened to the Muslim Minorities welfare?

SRI G. VINOD : Sir, according to Section 2(n) of the Industrial Disputes Act, 1947, the appropriate Government may, if satisfied that any industry specified in the first schedule can be declared as public utility service, that public emergency or public interest so required they may declare by issuing a notification. The proviso to the said item (vi) contemplates that the period mentioned in the notification shall not exceed six months in the first instance but the period may be extended from time to time by any period not exceeding six months by a like notification.

The State Government has already included services in 100% export oriented units in the State of Andhra pradesh in the first schedule of the Industrial Disputes Act vide GO Ms. No.41, Labour, Employment, Training and Factories (Lab.1) Department, dated 26-10-1995, for enabling the State Government to declare it as public utility service for six months at a time.

The notifications have to be issued every six months which is causing considerable administrative problems and delays. Moreover, the export oriented units feel that there no guarantee that the extension would be given with the result that they are hesitating to set up their units kin the export parks. In the interest of National and State economy, it is necessary that athe services of 100% export oriented units and units located kin export processing zones should be declared as public utility service on a permanent basis to avoid strikes and lockouts without notice by suitably amending section 2(n) of the Industrial Disputes Act 1947.

This Bill seeks to give effect to the above decision.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, ఏదైతే ఈ ఇండస్ట్రియల్ డిప్యూట్ యాక్టు బిల్‌కు అమెండ్‌మెంట్ ప్రభుత్వం తీసుకు వస్తున్నదో దాని వల్ల వచ్చే పరిణామాలను ప్రభుత్వం కొంచెం జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉంది. ఇంతవరకూ పబ్లిక్ రంగ సంస్థలలో మాత్రమే ఈ రకమైన ప్రొవిజను ఉండేది. ఈ రకమైన ప్రొవిజను పబ్లిక్ రంగ సంస్థలలో యూజ్ చేయడం జరిగితే ఇదివరకు ఇది హాస్పటల్స్, లేకపోతే ప్రైవేటు సంస్థలలో మాత్రం ఇది పరిమితమై ఉండేది. ఎందుకంటే, విస్తృతమైన ప్రజాబాహుళ్యం దృష్ట్యా వాళ్లు ఇబ్బందులు పడకుండా ఈ ప్రభుత్వరంగ సంస్థలు స్ట్రైక్సు ఏమైనా చేపడితే ప్రజలు ఇబ్బందులు పడతారని, వాటి మీద కొన్ని అధికారాలను తను దఖలు పరచుకుని, వాటిని అవసరమైన పరిస్థితులలో ఎమర్జెన్సీ సందర్భాలలో ఇంప్లిమెంటు చేస్తోంది. అయితే ఈ వ్యవస్థను మనం పరోక్షంగా ప్రైవేటు రంగ వ్యవస్థకు కూడా దఖలు పరుస్తున్నాము. గుత్తాధిపత్యం కింద ఆ ప్రైవేటు యాజమాన్యం పూర్తిగా కార్మిక సంక్షేమాన్ని మరుగున పరిచే అవకాశం ఉంది. కాబట్టి ఈరోజు ప్రభుత్వం ఏదైతే చెబుతోందో, 100 శాతం ఎక్స్‌పోర్టు ఓరియెంటెడ్ యూనిట్సును ప్రత్యేకంగా ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోన్సు ఉన్నాయో అక్కడికి ఇండస్ట్రీలు రావడం లేదని, కారణం అంతర్జాతీయంగా జరిగే వాణిజ్యంలో ఈ సమ్మెలు, లాకవుట్స్ ఉంటే, అక్కడ ఉన్న వారికి ఉన్నటువంటి కమిట్‌మెంట్సు పరిస్థితులను దెబ్బతీసే పరిస్థితి ఉంది కాబట్టి ఇక్కడికి సంస్థలు రావడం కోసం, మినిమం గ్యారంటీ కోసం ఇది ఉండాలి అంటున్నారు. అప్పుడు అక్కడికక్కడ సమ్మెలు, లాకవుట్స్ జరగవని ప్రభుత్వం చెబుతున్నది. అయితే ఈ చట్టం తీసుకువచ్చే ఉద్దేశ్యం మంచిదే అయినా దీని ద్వారా ప్రైవేటు రంగ సంస్థలకు ప్రభుత్వం బదలాయిస్తున్న అధికారాలు భవిష్యత్తులో చాలా నియంతృత్వ పోకడలు ఆ కంపెనీ మేనేజ్‌మెంటుకు వచ్చే అవకాశం ఉంటుంది. దానిని ఏ విధంగా ప్రభుత్వం భవిష్యత్తులో కంట్రోల్ చేస్తుందనే విషయాలు యాక్టులో లేవు. ఉన్నటువంటి వాటిలో ఒకే ఒక మాట మాత్రమే మెన్షన్ చేశారు. బహుశా ఇది పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ కింద డిక్లేర్ చేస్తున్నాము. యాక్టులో దీనిని చేర్చడం వల్ల వారికి విస్తృతమైన అధికారాలు వస్తున్నాయి. ప్రభుత్వం దీనిని ఏ విధంగా కంట్రోల్ చేస్తుందో మంత్రి గారు కొంత క్లారిటీ ఇస్తే బాగుంటుంది. ఈ బిల్లును తెలుగుదేశం పార్టీ కూడ సమర్థిస్తున్నది, కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని దానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దీనిలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ) : అధ్యక్షా, ఇది ఐడి యాక్టు . దీనిని సవరించాలనే ఉద్దేశ్యంతో మనం సెక్షను 2 ఎన్ఆర్ లో ఈ ప్రొవిజన్‌ను మార్చాలని ఈ చట్టం తీసుకురావడం జరుగుతున్నది. దీని ప్రకారం ఆర్‌టిసి, సింగరేణి, సిమెంటు పరిశ్రమలలో ఇది కూడా వచ్చే అవకాశం ఉంది. ఎంత ఉన్నా ఇపుడు కార్మికులకు సడెన్‌గా అన్యాయం జరిగితే వాళ్లు స్పాంటేనియస్‌గా, డైరెక్టుగా సమ్మెకు పోవడానికి అవకాశం ఉండదు. దీని వల్ల అవకాశం లేకుండా పోతున్నది. సమ్మెకు నోటీసు ఇచ్చి మాత్రమే కార్మికులు పని ఆపడము, సమ్మె చేయడం చేయాలని ఈ యాక్టులో స్పష్టంగా ఉంది. అందుకు పబ్లిక్ యుటిలిటీ సర్వీసులన్న పేరుతో దీనిలో వత్తిడి చేసి, వర్తింప జేసే ప్రమాదం ఉంది. కాబట్టి, ఇది కరెక్టు కాదు. అందుకే దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము. దీని వల్ల కార్మికులకు చాలా నష్టం జరిగే పరిస్థితి ఇప్పుడున్నది. కార్మికులు చాలా నష్టపోతున్నారు. వాళ్లకు ఉద్యోగాలలో కనీస వేతనాలు అమలు అయ్యే పరిస్థితి లేదు. తర్వాత, లేబరు డిపార్టుమెంటు ప్రేక్షక పాత్ర వహిస్తున్నది. ఇలాంటి చట్టం వస్తే మరింత అన్యాయానికి గురయ్యే పరిస్థితి ఉంటుంది. యాజమాన్యాలు చాలా నిరంకుశంగా నిరంతరంగా తమ ఇష్టం వచ్చినట్లు కార్మికుల చేత పని చేయించుకునే పరిస్థితి ఉంది. ఎవరైనా ఏదైనా అన్యాయం జరిగిందని చెప్పడానికి కూడా వీలు లేని పరిస్థితులు దీని వల్ల ఏర్పడతాయి. కాబట్టి, ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని అంటున్నాము. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము. ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి, దీనిని ఉపసంహరించు కోవాలని కోరుతున్నాము.

శ్రీ డి. శ్రీధరబాబు (మంథని) : అధ్యక్షా, ఏదైతే ఎమెండుమెంటు ఈ రోజు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్టు 1947కు సంబంధించిన సవరణ తీసుకురాబోతున్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ప్రత్యేకంగా మరీ టెక్స్‌టైల్ ఎక్స్‌పోర్టుకు సంబంధించిన , ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ టెక్స్‌టైలు ఇండస్ట్రీని అభివృద్ధి చెయ్యడానికి పూర్తి స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో ఈ రాష్ట్రంలో కూడా ఇక్కడ జౌళి రంగాన్ని, ప్రత్యేకంగా చేనేత కార్మికులకు , అదే

విధంగా ఎవరైతే కార్మికులు ఇబ్బంది పడుతున్నారో, గత 5-6 సంవత్సరాల నుంచి మనం నిరంతరంగా చూస్తున్నాము. ఈ టెక్స్‌టైల్ పాలసీలో కొన్ని విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని, ఇక్కడ ఉన్న చేనేత కార్మికులను గాని, పవర్‌లూం కార్మికులను గాని ఆదుకోవాలనే ఆలోచనతో 100 శాతం ఎక్స్‌పోర్టు ఓరియెంటెడ్ యూనిట్సును పూర్తి స్థాయిలో పెంపొందించాలని కార్మికులను ఎంకరేజ్ చేయాలని, ఇక్కడ పెద్ద స్థాయిలో మల్టీ నేషనల్ బేల్స్ ఆంధ్ర రాష్ట్రానికి రావాలన్న సదుద్దేశంతో ఈ నాడు ఈ సవరణను తీసుకువస్తున్నారు. ఇది ప్రోగ్రెసివ్ సవరణ అనే మాట తెలుస్తున్నది.

అదే విధంగా కార్మికులకు చాలా వరకు ఇబ్బంది కలుగుతుందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. కార్మికులకు ఇబ్బంది లేకుండా దానికి సంబంధించిన నోటీసు ఇవ్వడానికి వారికి ఏమైనా ఇబ్బందులు సమస్యలు ఉన్నపుడు పరస్పర ఒప్పందాల ద్వారా వారి ఇబ్బందులను తీర్చడానికి లేబరు డిపార్టుమెంటు సంయమనంతో ముందుకు వచ్చి పని చేయడానికి ఈ సవరణ చేయడం జరిగింది. ఇక్కడ ఉన్న ట్రేడ్ యూనియన్సు హెల్దీ ఎన్విరాన్‌మెంటును క్రియేట్ చేయడానికి ఈ బిల్లును తీసుకురావడం జరుగుతున్నది.

సా.4.40

నేను ఈ బిల్లును సపోర్టు చేస్తున్నానని చెప్పుకుంటూ ఖచ్చితంగా పెద్దలు ఎవరైతే ఉన్నారో ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రీస్‌ని పెంపొందించాలి అంటే ఖచ్చితంగా ప్రొగ్రెసివ్ నిర్ణయాలకు మనందరం కూడా సానుకూలంగా స్పందించి డెఫెనెట్లీ ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుందని చెప్పుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహా రెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా, ఇది చాలా ప్రమాదమైనటువంటి బిల్లు . కార్మికులకు చాలా నష్టం జరుగుతుంది దానివల్ల ఇప్పటికే నష్టం జరుగుతావున్నది. ఇన్ని చట్టాలు ఉన్నా కార్మికులకు ప్రొటక్షన్ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సపోర్టుతో అధికారంలోకి వచ్చింది. కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలు తీసుకురావడం చాలా శోచనీయమైన విషయం . ఈ యాక్ట్‌వల్ల సర్వాధికారాలు కల్గినటువంటి ఎమెండ్‌మెంటు తీసుకొనివస్తున్నారు. దీనివల్ల కార్మికులకు చాలా నష్టం జరుగుతుంది. దయచేసి మంత్రిగారిని రిక్వెస్టు చేసేది ఏమంటే దీనిని విత్‌డ్రా చేసుకోండి. మీరు ఎక్స్‌పోర్టు ఓరియంటెడ్ ఇండస్ట్రీస్‌కి ఎంకరేజ్ చేసే దానికి తీసుకొచ్చామని చెబుతున్నారు. మీరు చిలుకపలుకులు చెబుతున్నారు, మీ చిలుకపలుకులు కార్మికులకు ఉపయోగపడవు. నిజంగా 100 శాతం ఎక్స్‌పోర్టు ఇండస్ట్రీస్ ఈ నాడు సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంటు, ఎన్‌డిఎ, కాంగ్రెస్ గవర్నమెంటు, కార్మికులకు అందరికి కూడా నష్టం చేస్తున్నారు. పోయినసారి తెలుగుదేశం గవర్నమెంటు ప్రయివేటు ఇండస్ట్రీస్‌లో, గవర్నమెంటు ఇండస్ట్రీస్‌లో కాంట్రాక్టు లేబర్‌ను ఇన్‌వాల్వుమెంటు చేశారు. ఇప్పుడు చాలా నష్టపోతున్నారు. ఇదే రేపు వర్తిస్తుంది. లేబర్ మంత్రిగా ఉన్నా న్యాయం జరగకపోతే వ్యతిరేకిస్తాము. ఎవరు ఉన్నా వ్యతిరేకిస్తాము. ఈ చట్టాన్ని ఎవర్జన్సీ మాదిరిగా ఉపయోగిస్తారు. సింగరేణి, వాటర్ వర్క్స్, ఆర్‌టిసి , ఇటువంటి ఇండస్ట్రీస్‌లో సమ్మె లేకుండా చేయాలని ప్రయత్నం తోటి చేస్తున్నారు. ప్రయివేటు ఇండస్ట్రీస్ చాలా మిస్‌యూజ్ చేస్తాయి. ప్రయివేటు ఇండస్ట్రీస్ కార్మికులకు నష్టం కల్పిస్తాయి. కార్మికులకు నష్టమే కాకుండా ఉత్పత్తి కూడా దెబ్బతింటుంది. దీనివల్ల లాభం జరగదు, అవసరం అయితే ట్రేడ్ యూనియన్ లీడర్సును పిలవండి, చర్చించండి, ప్రభుత్వం పునరాలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్: అధ్యక్షా, ఈ రోజు పారిశ్రామిక వివాదముల చట్టం ఎమెండ్‌మెంటు తీసుకురావడం ఇది సరైన పద్ధతిలో లేదు. మా పార్టీ దీనికి వ్యతిరేకం, వాస్తవానికి కార్మికులకు వారి హక్కులను సాధించుకోడానికి అడ్డంకిగా ఈ ఎమెండుమెంటు తీసుకొనివస్తున్నారు. ఇలాంటి చట్టాన్ని, కార్మికుల సంక్షేమం దూరంగా ఉంచే చట్టాన్ని తీసుకురావద్దని కోరుతున్నాను. వాస్తవానికి గత 6 మాసాల కాలంలో ప్రజోపయోగాలకు సంబంధించి వారికి వీలును బట్టి ప్రభుత్వం అవసరం అనుకుంటే ఆత్యవసర పరిస్థితిల్లో ఈ చట్టాన్ని మార్చుకొనే వీలువుంది కాబట్టి దీనిని శాశ్వతంగా ఇలాంటి అవసరాలు దృష్టిలో

ఉంచుకొని వాస్తవానికి కార్మికులకు సంబంధించిన సమస్యలు, వారికి వచ్చే సమస్యలు పరిష్కరించే సందర్భంగా వారి సమ్మెలను పూర్తిగా నిషేధించాలనే ఉద్దేశ్యంతోటే చట్టాన్ని తీసుకురావడం జరుగుతోంది. యాజమాన్యాలకు కొమ్ముకాస్తూ కార్మికులకు ఉన్న సమస్యలను వారి హక్కులను కాలరాచే విధంగా చట్టాన్ని తీసుకురావడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. కార్మికులకు ఉన్న సమస్యలు పరిష్కారం చేయమని మనవి చేస్తున్నాను. సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత15 రోజుల లోపల యాజమాన్యం అక్కడ కార్మికులు కూడా కలసి మాట్లాడే అవకాశం వుంది. ఆ తరువాత సమస్య పరిష్కారం కాకుంటే 40 రోజుల లోపు వారు సమ్మె చేసే అవకాశం వున్నది. కాని అలాంటి అవకాశాన్ని కూడా కాలరాయలని చెప్పి ప్రభుత్వం యాజమాన్యాలకు కొమ్ముకాసే విధంగా ఈ చట్టాన్ని తీసుకురావడం సరైన పద్ధతి కాదు. దీనిని వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, కార్మికుని హక్కు స్ట్రైక్ చేసేది, ఈ హక్కుని ఎవరు హరించజాలరు. కాని హర్యానాలో అయితే హీరోహోండా ఫ్యాక్టరీలో హఠాత్తుగా వాళ్ల స్ట్రైక్‌లో పోయిన తరువాత లాఠీ చార్జీ జరిగింది. తరువాత మల్టీ నేషన్సు వాళ్ల కంపెనీలు వాళ్ల ఇన్‌వెస్టుమెంటు విత్‌డ్రా చేసుకున్న తరువాత బహుశ లేబర్ మంత్రిగారు స్టడీ చేసి క్లాజ్ ఎమెండుమెంటు తీసుకొని వచ్చినట్లు ఉన్నారు. హీరోహోండా కంపెనీ దగ్గర కొట్టిన దృశ్యాలు చూసినట్లయితే భయంకరమైన దృశ్యాలు. అది అయిపోయిన తరువాత వారు చేసింది మేము ఇన్‌వెస్టుమెంటు విత్‌డ్రా చేసుకొని ఫ్యాక్టరీని ఎక్కడికో తీసుకొనిపోతామని అన్నారు. బహుశ వినోద్‌గారు విచారణ చేసి హెల్దీ ఇండస్ట్రియల్ అట్మాసిఫియర్ రావాలన్తి ఈ ఎమెండ్‌మెంటు తెచ్చినట్లు ఉన్నారు. దీనిని పునపరిశీలించాలి లిబరైజేషన్ తరువాత ఫారెన్ ఇన్‌వెస్టుమెంటు అవీ వస్తున్నప్పుడు ఇటువంటి ఎమెండ్‌మెంటు లేనట్లైతే వాళ్లు మేము ఇన్‌వెస్టుమెంటు చేయమని అంటున్నారు. అయితే ఇన్‌వెస్టుమెంటు లేకపోతే స్ట్రైక్ హక్కు ఉండవలసిన అవసరం వస్తుంది. మంత్రిగారు తీసుకొని వచ్చిన ఎమెండుమెంటు ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఉన్నది. కనుక ఎమెండ్‌మెంటును నేను సమర్ధిస్తున్నానని మనవిచేస్తున్నాను. As was rightly pointed out by the Minister... లేకపోతే ఫారెన్ ఇన్‌వెస్టుమెంట్సు రావు కనుక తప్పనిసరిగా ఈ ఎమెండుమెంటును అందరం ఆమోదించాలని మీ ద్వారా అందరికి మనవిచేస్తున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు ఇండస్ట్రీస్ గురించి ఆలోచన చేసినప్పుడు అనేకమైనటువంటి జోన్సు, పార్క్సు మనం కొత్తగా కడుతున్నాము. ఈ రోజు ఎక్స్‌పోర్ట్సు యూనిట్స్ పెరుగుతున్నాయి ఎక్స్‌పోర్ట్సు యూనిట్స్ పెరుగుతున్న కారణంగా దాంట్లో పనిచేసే కార్మికుల సంఖ్య కూడా పెరుగుతుంది. సమస్యలు కూడా ఉత్పన్నం అవుతాయి కాబట్టి స్ట్రైక్ చేయడానికి వీలులేదు. నూరు శాతం ఎక్స్‌పోర్టు యూనిట్స్, ప్రయివేటు యూనిట్స్ కూడా మేనేజ్‌మెంటుకి పూర్తిగా అధికారాలు కట్టబెట్టి మన ప్రభుత్వం చేయిముడ్చుకొని కూర్చొనే విధంగా ఈ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. కాబట్టి ఈ బిల్లు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయమని కోరుతున్నాను. లేకపోతే సెలక్టు కమిటీకి పంపించాల్సిన అవసరం వున్నది. యాజ్ ఇట్ ఈజ్‌గా పాస్ చేసినట్లయితే పూర్తిగా ప్రయివేటు యాజమాన్యాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ పూర్తిగా పరిశ్రమలు నడిచే విధానంలో నియంతృత్వ విధానాలు అవలంభించే అవకాశం వున్నది. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయాలని చెప్పి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.వినోద్: అధ్యక్షా, I will explain it in Telugu. నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాను అండీ, ఈ బిల్లు గురించి ప్రత్యేకంగా ఇన్‌వెస్టుమెంటు అవసరం ఎందుకంటే కార్మికులను ప్రొటక్ట్ చేసే కార్యక్రమున్ని కూడా పెట్టుకున్నాము. మా ఇన్‌టెన్షన్ ఏమంటే కార్మికులకు ఇబ్బంది వద్దు, వాళ్లకి కూడా ప్రొటెక్షన్ ప్లాన్ క్రింద ఒక ఆపర్చ్యునిటి రెండు వారాల టైము కార్మికులకు వున్నది. మేనేజ్‌మెంటు కూడా అదే టైమ్ ఉన్నది. యునాన్‌మస్‌గా 24 గంటలు ఇన్‌స్టాంట్ స్ట్రైక్ చేసి క్లోజ్‌చేస్తే, మేనేజ్‌మెంటు, కార్మికులు, ట్రేడ్‌యూనియన్ నాయకులకు కూడా ఒక ఆపర్చ్యునిటి ఇవ్వాలని ఈ బిల్లు తీసుకొని వస్తున్నాము. ట్రేడ్ యూనియన్ నాయకులందరికి నా మనవి ఏమంటే 60,70,80 దశకంలో ఉన్న ట్రేడ్ యూనిజం ఇప్పుడు ఉన్న ట్రేడ్ యూనిజంకు

చాలా డిఫరెన్సు వున్నది. డిఫరెన్సు ఎందుకంటే ఎవేర్‌నెస్ ప్యాటరన్ చాల ఛేంజ్ అయినది . కార్మికులు పనిచేసే పద్ధతి కూడా ఛేంజ్ అయినది. ప్రొడక్టివిటీ ఇంప్రూవ్ కావాలి, ప్రొటక్షన్ ప్లాన్ కావాలి.

సా.4.50

కార్మికులు సరిగా పనిచేయకపోతే, ఎఫిషియెన్సీ పెరగకపోతే ప్రొడక్టివిటీ రాదు. ఇది రావాలంటే ప్రత్యేకంగా మేనేజ్‌మెంట్, కార్మికులందరూ కోఆపరేట్ చేసుకుని ప్రాక్టికల్‌గా ఒక ప్లాన్ పెట్టుకుని ఫ్యూచర్‌లోకి వెళితేనే ప్రొడక్షన్ బాగా వస్తుంది. అప్పుడే ఆ యూనిట్ సర్వైవ్ అవుతుంది, ఎంప్లాయ్‌మెంట్ పెరుగుతుంది. అందుకనే ఈ బిల్లు తీసుకువచ్చాము. This is the main reason why we brought this Bill.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ముందు ఇంగ్లీష్‌లో, తరువాత తెలుగులో మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కోసం, వారి భద్రత కోసం ఈ బిల్లు తెస్తున్నామని అంటున్నారు. ఇంత ఎంత అధ్వాన్నంగా ఉందంటే "తొడపాశంపెట్టి నవ్వుతున్నట్లుగా" ఉన్నది. ఇది కార్మికుల శ్రేయస్సా? ఆరు మాసాలకు ఒకసారి ఏదో ఒక పద్ధతిలో రెన్యువల్ ఉండటంవలన వారు ఏమిచేస్తున్నారనే దానిపై కొద్దోగొప్పో నోటీస్ ఉంటుంది. ఏదైనా సందర్భం ఉన్నప్పుడు ప్రభుత్వం ఆలోచించటానికి కూడా వీలుంటుంది. ఎప్పుడైనా జాయింట్ మీటింగ్స్‌పెట్టి వీరి లేబర్ ఆఫీసర్స్ పిలిచినా యాజమాన్యంవారు రారు. ఎవరూ పిలిచినా వారు రారు. ఉన్న ఒక్కదాన్ని కూడా తీసేస్తామంటే ఎట్లా? ఆరు నెలలకు ఒక్కసారి మెయింటైన్ చేస్తున్న లిస్ట్ చూస్తామంటే అది కూడా బాగాలేదని తీసేస్తామంటే ఎట్లా? ఇది పులినోట్లో తలపెట్టినట్లు కాదా? కార్మికులకు ఇప్పటికే భద్రతలేక అవమానం జరుగుతోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోలిస్తే మన లేబర్ డెడ్ చీప్. కట్టుబానిసలుగా పనిచేస్తున్నారు. మంత్రిగారూ, what is your hurdle? మీకు వచ్చిన కష్టం ఏమిటి? ఇది ఉండటంవలన ఏ పరిశ్రమలు మనవద్ద పెట్టమని చెప్పారు? మా సోదరులు నాయని నర్సింహారెడ్డిగారు చెప్పారు. పెద్దలు రాజశేఖరరెడ్డిగారిని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను బాగా క్లోజ్‌గా చూశాను. ప్రజలవైపు, కార్మికులవైపు ఈ ప్రభుత్వం ఉన్నదని భావిస్తున్నాను. ఈ చట్టం రావటంవలన మీకు వచ్చే లాభం ఏమిటి? ఇది ఉంటే పెట్టుబడులు పెట్టమని చెప్పిన ఇండస్ట్రియలిస్ట్స్ ఎవరు? ఇటువైపు ఉన్న పెద్దలు కార్మికులకు వ్యతిరేకంగా చేస్తుంటే రాజశేఖరరెడ్డిగారు ముందు లేచి నిలబడ్డారు. కాంగ్రెస్‌పార్టీ ముందు లేచి నిలబడింది. ఇప్పుడు మీరు ఎవరి కోసం చేస్తున్నారు. ఇప్పటికే, సంవత్సరంలోపే అనేక రకాలైన ప్రజా వ్యతిరేక చట్టాలు చేశారు. ఇది ఎవరి కోసం చేస్తున్నారు? మీరు ఎటువైపు పోవాలని అనుకుంటున్నారు? ఈ విషయాలను స్పష్టంచేయాలి.

శ్రీ జి. వినోద్: కార్మికులు ఇబ్బందులుపడవద్దనే మేము ప్రత్యేకంగా ఈ కార్యక్రమం పెడుతున్నాము. ఈ 6 నెలలనే ప్రొవిజన్ కూడా it is only to attract overseas investment. ఇన్‌వెస్ట్‌మెంట్ సరిగా రాకపోతే ప్రొడక్టివిటి, ఎంప్లాయ్‌మెంట్‌లు పెరగవు. గత కొన్ని సంవత్సరాలుగా మనవద్ద ఎంప్లాయ్‌మెంట్ పాటర్న్ ఏవిధంగా ఉందో చూస్తూనే ఉన్నారు. బయటనుండి ఇన్‌వెస్ట్‌మెంట్ రాకపోతే మనకు ఇబ్బందవుతుంది. వెస్ట్‌బెంగాల్‌లో పెద్దలు బుద్దదేవ్ భట్టాచార్యగారు, జ్యోతిబసుగారు they are taking a positive outlook. వెస్ట్‌బెంగాల్ గవర్నమెంట్ అటువంటి స్టెప్ తీసుకుంటే తప్పులేనప్పుడు మనం తీసుకుంటే ఏవిధంగా తప్పవుతుంది? They are looking for productivity. This is purely in the interest of the production, employee and the management. That is why, we are taking this step. We want everyone to support this Bill.

MR. SPEAKER: The question is:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE -2

SRI KOMIREDDI RAMULU: Sir, I beg to move:

"That add the following for Clause 2:
'S.Cs., S.Ts and B.Cs shall enjoy reservations enshrined in the Constitution'."

MR. SPEAKER: Motion moved. The question is:

"That add the following for Clause 2:
'S.Cs., S.Ts and B.Cs shall enjoy reservations enshrined in the Constitution'."

(Pause)

The motion was lost and the amendment was negatived.

MR. SPEAKER: The question is:

"That Clause 2 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER: The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మనం ఈ మధ్యకాలంలో హీరోహోండా కార్మికులకు సంబంధించి జరిగినటువంటి ఘటనలు పార్లమెంట్‌ను ఏవిధంగా కుదిపివేశాయో చూశాము. బానిసలకంటే, కట్టుబానిసలకంటే హీనంగా కార్మికులపై దాడి జరిగింది. ఆ సందర్భంలో యాజమాన్యం ఎంత పాశవికంగా వ్యవహరించిందో చూశాము. ఈ బిల్లు ఎందుకోసమంటే ప్రభుత్వం చెప్పటంలేదు. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఈరకంగా కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకురావటంవలన రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ కలలుగన్న రాజ్యం రాదు. కరుడుగట్టిన కంపెని యాజమాన్యాలకు సంబంధించి ఈ రకమైన ఆలోచనలతో ముందుకు వెళితే మరలా వచ్చేవి చీకటి రోజులే. మీరు రైట్ పాత్‌లో ఉండాలంటే ఈ రకమైన చట్టాలు తీసుకురావద్దని చెబుతున్నాము. అయినా సరే ప్రభుత్వం వినకుండా తన పని తాను చేసుకుంటూ పోతుంటే, కార్మికులకు వ్యతిరేకంగా ఇంతకంటే అమానుషమైన చట్టాలు వేరొకటి ఉండవు. తెలుగుదేశం వ్యతిరేకించినా బీజం అప్పుడు పడింది కాబట్టి గట్టిగా అనలేకపోతున్నారు. ఆ బీజాలను కట్‌చేయాలంటే ఈ ప్రభుత్వం ఆలోచించటంలేదు. ఇది అత్యంత బాధాకరం. ఈ బిల్లు కార్మికులకు అనేక రకాలుగా అన్యాయం చేస్తుంది. కార్మికలోకం ఎక్కడా ఈ ప్రభుత్వాన్ని క్షమించదు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా సి.పి.ఐ. (ఎమ్) పార్టీ తరపున మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. (ఎమ్) పార్టీకి చెందిన శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, డా. రాజశేఖరరెడ్డిగారు రైతు బంధువు, రైతు మిత్రుడు అని చెప్పుకుని అన్ని కార్యక్రమాలు చేస్తున్నారు. ఒక ప్రక్క ఈ కార్యక్రమాలు చేస్తూనే కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలను తీసుకురావటం అనేది మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. మా పార్టీ తరపున ఈ బిల్లును వ్యతిరేకిస్తూ కూర్చుంటున్నాము.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మంత్రిగారు పునరాలోచించమంటే ఆలోచించటంలేదు. నోముల నర్సింహయ్యగారు చెప్పినట్లు ముఖ్యమంత్రిగారు కార్మిక పక్షపాతి. కాని ఇందులో ఎందుకు ఉదాసీనత వహిస్తున్నారో మాకు అర్థంకావటంలేదు. దీనివల్ల స్వీపింగ్ పవర్స్ మేనేజ్‌మెంట్‌కు వస్తాయి. ఆరు నెలలకు ఒకసారి ఉంటే ఏమి ఇబ్బందవుతుంది? అనవసరంగా ఎమండ్‌మెంట్ తీసుకురావటంవలన గవర్నమెంట్ అప్రతిష్ట పాలవుతుంది. అది తెచ్చుకోకూడదని ఒక మిత్రపక్షంగా మేము వారిని రిక్వెస్ట్ చేస్తున్నాము. ఈ బిల్లుపై మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికుల పక్షాన ఉన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత మేనేజ్‌మెంట్ పక్షాన బిల్లు ప్రవేశపెట్టారు. ప్రభుత్వానికి సంబంధించిన, లేబర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారాలను పూర్తిగా ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌కు ధారాదత్తం చేసేవిధంగా చట్టం తీసుకురావటం జరిగింది. మెజారిటీ ఉందనే ఉద్దేశ్యంతో నియంతృత్వ ధోరణిలో ఈ బిల్లును పాస్ చేసుకుంటున్నారు కాబట్టి భారతీయ జనతా పార్టీ తరపున ఈ బిల్లుపై నిరసన వ్యక్తంచేస్తున్నాము.

SRI G. VINOD: Sir, I beg to move:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2005 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 2. 2005, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయభూమి (వ్యవసాయేతర ప్రయోజనాలకై మార్పిడి) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.25 )(ఆమోదించబడినది)

SRI DHARMANA PRASADA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Agricultural Land (Conversion of Non Agricultural Purposes) Bill, 2005 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

**సా.5.00**

(శ్రీ బి.వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీధర్మాన ప్రసాద రావుః స్పీకర్ సర్, ఆంధ్రప్రదేశ్‌లో 1963లో ఒక చట్టం వచ్చింది. ఈ చట్టం నాలా అనే పేరుతో ఉండేది. ఈ నాలా చట్టం వ్యవసాయేతర భూములు చెల్లించే పన్ను కోసం ఉద్దేశించబడింది. ఇది 2000 సంవత్సరంలో ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడు ఒక 5 సంవత్సరములు దాని మీద ఈ పన్నును రద్దు చేసే నిర్ణయం తీసుకుంది. ఇదే కాక సుప్రీంకోర్టు ఒక వ్యాజ్యంలో తీర్పు చెబుతూ వ్యవసాయ భూములు పరిశ్రమల కోసం ఉపయోగించినప్పుడు ఆ పరిశ్రమలకు ఎంత భూమి ఉన్నప్పటికీ కట్టడాలున్న ప్రాంతాన్ని మాత్రమే నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ క్రింద టాక్స్ వసూలు చేయమని తీర్పు చెప్పడం జరిగింది. దాని ద్వారా పన్ను వసూలును కోల్పోవడం వల్ల మన రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌పెక్ట్ చేసిన రెవెన్యూలో 75 శాతం దాని ద్వారా పోయింది. అందువల్ల ఈ చట్టాన్ని ఇంకా ఉంచడం అంత ప్రయోజనకరం కాదని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని దీనిని రిపీల్ చెయ్యాలని దీని స్థానంలో ఇప్పుడు కన్సిడరేషన్‌లోకి తీసుకొన్నబిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దీనిలో అనేక రకాల ప్రయోజనాలున్నాయి. రాష్ట్రంలో ఎంత వ్యవసాయభూమి ఇతర అవసరాల కోసం వినియోగిస్తున్నారనేది తెలుస్తుంది ఒకటి. రాష్ట్రానికి కొంత ఆదాయం దీని ద్వారా చేకూరుతుంది అనేది మరొకటి దీని వల్ల ఈ రెండు ప్రయోజనాలున్నాయి. అదేకాకుండా గ్రాస్‌రూట్ లెవల్‌లో ప్రతి పరిశ్రమను నిర్ధారణ చేసి వారి నుండి ప్రతి సంవత్సరం టాక్స్ వసూలు చేసే దానికి అవసరమైన సిబ్బంది లేకపోవడం కారణంగా ఈ వసూళ్లను చేయకపోవడమే మంచిదని, దానికి అనుగుణంగా వారి నుండి వసూలు చేసే పన్నుకు సంబంధించిన ఆదాయాన్నివన్‌టైం మెజర్ క్రింద ఒకేసారి వసూలు చేసి వారికి వీలు కల్పించాలనే చట్టం ఇది. ఇది చిన్న చట్టం. రాష్ట్రప్రభుత్వానికి ఆదాయం కలిగించేది. బీదరైతాంగానికి ఇబ్బంది లేనటువంటిది. వ్యవసాయభూమి ఇతరత్రా అవసరాల కోసం వెళ్లినప్పుడు మాత్రమే వసూలు చేసే అవకాశం ఈ బిల్లులో ఉంది కనుక పెద్దగా దీనిపై చర్చ లేకుండా అంగీకరించాలని, ఉన్నటువంటి చట్టాన్ని తీసివేసి దాని స్థానంలో తీసుకొచ్చిన చట్టం కనుక దీనిని సభ్యులందరూ ఆమోదించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ పి.కేశవ్ : సార్, మంత్రిగారు బిల్లు యొక్క ఉద్దేశ్యాలను వివరించారు. వలసవాదులకు సాంప్రదాయంగా వచ్చినటువంటి బిల్లులలో ఇది కూడా ఒకటి. బ్రిటీష్ పాలకులు ఇతర దేశాలలో పారిశ్రామికీకరణ జరగకూడదని ఎక్కడా పరిశ్రమలు రాకూడదనే ఉద్దేశ్యంతో వ్యవసాయభూములను వ్యవసాయభూములుగానే ఉంచుతూ వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించకుండా తమకు అనుకూలంగా తమ అనుమతితో జరగాలనే ఉద్దేశ్యంతో ఒక ట్యాక్స్ విధానాన్ని ప్రవేశపెట్టారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాల కోసం ఉపయోగించినప్పుడు, ప్రధానంగా ఆ రోజులలో అనగా ఇండస్ట్రియలైజేషన్ అనేది తొలి దశల్లో ఉండేది. కాబట్టి తమకు తెలియకుండా ఇది జరిగే అవకాశం వుంది కాబట్టి ఆ రకంగా పారిశ్రామికీకరణను అడ్డుకోవాలనే ఒక దురుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన చట్టా నికి వారసత్వంగా ఈ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ చట్టం వచ్చింది. అయితే ప్రభుత్వాలు తమకు ఆదాయవనరులు వస్తున్నాయని చెప్పి ఆనాటి నుండి నేటి వరకు వాటిని అమలుచేస్తూనే వచ్చాయి. అయితే గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలోనే చట్టం రూపంలో కాకపోయినా ఎక్కడైతే పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారో వాటికి ఎగ్జెంప్షన్ ఇస్తూ ఆ రోజులలోనే తెలుగుదేశం ప్రభుత్వం చట్టం అమలు నుండి రక్షణ కల్పించింది. దానికి ఈరోజు పూర్తి రూపంలో చట్టం తీసుకురావడం నిజంగా అభినందనీయము. అయితే దీనిలో ఒకటి, రెండు సూచనలు చేయదలచుకున్నాను. 10 పర్సెంట్ టాక్స్ అనేది పెట్టారు వన్ టైం టాక్స్ క్రింద. బహుశ అంత ఎక్కువ టాక్స్ కట్టడం కష్టమవుతుంది. ఎందుకంటే, కొత్తగా ఏర్పడే పరిశ్రమలకు రిజిస్ట్రేషన్ ఛార్జెస్ 10 టైమ్స్ అప్పుడే పెట్టుకొని ఉంటారు కాబట్టి మళ్లీ 10 పర్సెంట్ టాక్స్ కట్టాలంటే ఇబ్బందికరంగా ఉంటుంది.

కాబట్టి ఈ పర్సెంటేజ్ అఫ్ టాక్స్‌ని మీరు ఏ రకంగానైనా తగ్గించే వెసులుబాటు కల్పిస్తారా అనేది ప్రభుత్వం ఆలోచించాలి. ఈ టెన్ పర్సెంట్ టాక్స్ కూడా ఏ రకంగా వినియోగిస్తారనే విషయంలో కూడా ఒక స్పష్టత వుండాలి.ఎందుకంటే ఈ ట్యాక్స్‌ను వసూలు చేసి అక్కడ ఉన్న స్థానిక సంస్థలకు ఇందులో భాగం ఇస్తున్నారా? ఈ రెవెన్యూ కలెక్షన్ ఒకసారి చేసినతరువాత అది స్టేట్ ఎక్స్‌చెకర్‌కు పోయిందంటే ఇంక స్థానికసంస్థలకు రావడం కష్టం కాబట్టి వాటిని డైరెక్ట్‌గా స్థానిక

సంస్థలకు అందించే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇంకా ఏమైనా మిగిలినట్లయితే లేకపోతే నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ టాక్స్‌ను ఏదైతే వసూలు చేస్తున్నారో అక్కడ వ్యవసాయ భూములను కోల్పోవడం జరుగుతుంది కాబట్టి ఈ రోజున చాలా బీడు భూములుగా మారిపోతున్నాయి. కాబట్టి వాటిని అభివృద్ధి చేయడం కోసం ఈ డబ్బును ఉపయోగించగలిగితే అక్కడ ఒక చక్కని ఆదాయ వనరు వస్తుంది. కాబట్టి ఈ మంచి ఇస్యూ గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఇక దీనిలో ప్రధానంగా రెండు ఎగ్జెంప్షన్స్ ఇచ్చారు. మంచిదే. అలాగే ఈ చట్టం నుండి పశువుల పాకలకు అలాగే గడ్డివాములకు కూడా ఎక్కువ స్థలం ఉంటుంది కాబట్టి వాటిని కూడా పని నుంచి మినహాయించాలని కోరుతున్నాను. అదే విధంగా వ్యవసాయాధార పరిశ్రమ అయినటువంటి పౌల్ట్రీ పరిశ్రమకు సంబంధించి ఎక్స్‌టెన్సివ్‌గా ఏరియా వాడుకుంటారు. పౌల్ట్రీ పరిశ్రమను తీసుకుంటే చట్టం ప్రకారం అది నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ అవుతుంది. ఆ పరిశ్రమను పెట్టిన రైతులు తమ స్వంత భూమిలో ఏర్పాటుచేసుకున్నప్పటికీ ఆ రైతు టెన్ పర్సెంట్ కన్వర్షన్ టాక్స్ కట్టాలంటే వారికి నిజంగా ఇబ్బందికరం అవుతుంది. వ్యవసాయాధార పరిశ్రమలను ప్రభుత్వం ఈరోజు ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఉంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయాధార పరిశ్రమల విషయంలో ఈ యాక్ట్‌ను వర్తింపచేయనట్లయితే ఈ బిల్లును తెలుగుదేశం పార్టీ సమర్థిస్తుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల): అధ్యక్షా, 1963లో ఉన్నటువంటి బిల్లును రిపీల్ చేస్తూ కాంప్రహెన్సివ్ అండ్ వెల్ డ్రాఫ్టెడ్ బిల్లు తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు అన్ని విషయాలతో బాగా డ్రాఫ్ట్ చేశారు. తరువాత కొంతవరకు కోర్టు వరకు కూడా వెళ్లకుండా, దీనిని ఎవరూ క్వశ్చన్ చేయకుండా దీంట్లో కండిషన్స్ క్రియేట్ చేశారు. చాలా మంచి బిల్లు అని నేను అనుకొంటున్నాను. ఎందుకంటే, ఈనాడు పట్టణాల అగ్లామరైజేషన్ క్రింద అనేక మంది వ్యవసాయభూములను ప్లాట్లుగా తయారు చేసి అమ్ముకుంటున్నారు. అనేక మంది ఈ అగ్రికల్చర్‌ల్ ల్యాండ్స్‌ని ప్లాట్స్ క్రింద తయారుచేసి అమ్ముకుంటున్నారు. కాబట్టి ఎవరైతే ఈ బిజినెస్ చేస్తున్నారో, ఎవరైతే రియల్ ఎస్టేట్ బిజినెస్‌లో వున్నారో వారి నుంచి ఈ టాక్స్ విధించి వసూలు చెయ్యడం మంచిదని నేను అనుకుంటున్నాను. టెన్ పర్సెంట్ అని కాకుండా దానిని క్యాటగిరైజేషన్ చేసి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఒక రకంగా గ్రేడ్ వన్ మున్సిపాలిటీలలో ఒక రకంగా, గ్రేడ్ 2 మున్సిపాలిటీలలో ఒక రకంగా ఈ విధంగా టాక్స్‌ను స్లాబ్ సిస్టమ్ రూపంలో విధిస్తే బాగుంటుందని మా సజెషన్. దాని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది. సమాజానికి న్యాయం చేసిన వారమవుతామని నేను మనవి చేస్తున్నాను. ఎగ్జెంప్షన్స్‌కి సంబంధించినంతవరకు కోస్టల్ ఆంధ్రా బెల్ట్‌లో సాల్ట్ ల్యాండ్స్ చాలా ఉన్నాయి. ఆ సాల్ట్ పరిశ్రమల పైన ఆధారపడిన అనేక మంది కార్మికులు ఉన్నారు. ఈ సాల్ట్ ఇండస్ట్రీని (NAOH) సోడియం హైడ్రాక్సైడ్ లాంటివి తయారుచేసే ఇండస్ట్రీస్‌కి కూడా ఈ ఎగ్జెంప్షన్స్ వర్తింపచేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఇక నాలా చట్టానికి సంబంధించినంతవరకు దీనిని 1.4. 2002 సంవత్సరం మొదలుకొని 31.3.2005కు సంబంధించినంత వరకు ఈ నాలా చట్టం ఇండస్ట్రియల్ యూనిట్స్‌కు అప్లై కాదని కొందరు మాట్లాడారు. అయితే మార్చి 2005సంవత్సరం అయిపోయింది. మనం ఇప్పుడు 2005 డిసెంబర్‌లో వున్నాము. కాబట్టి ఇప్పుడు ఈ ఇండస్ట్రియల్ యూనిట్స్‌కి సంబంధించినంతవరకు ఎగ్జెంప్షన్స్ ఉన్నట్లా లేనట్లా? ప్రభుత్వం ఏమి నిర్ణయం చేసిందనేది తెలియవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

సా.5.10

అలాగే lands owned by the State Government కు ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఉంటుందని చెప్పారు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు కేశవ్‌గారు చెప్పినట్లు పౌల్ట్రీ పరిశ్రమ చాలా దీనమైన పరిస్థితిలో ఉంది. వాళ్లకు పన్ను మినహాయింపు కావాలని కోరుతున్నారు. This is also agriculture based industry అని నేను అనుకుంటున్నాను. తప్పకుండా కోళ్ల పరిశ్రమకు మినహాయింపు ఇవ్వవలసిన అవసరముంది. గార్డెన్స్, చిన్నచిన్న ఆర్చిడ్స్ మినహాయింపు ఉన్నప్పటికీ కూడా వారితోబాటు నలభై, యాభై సెంట్లలో కూరగాయలు పండించే వారున్నారు. అటువంటి వారి మీద ట్యాక్స్ వేయడం బాగుండదనే అభిప్రాయం

నాకుంది. తప్పకుండా ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. సాల్ట్ ఇండస్ట్రీస్‌ను ఈ ఎగ్జంప్షన్స్‌లో ఇన్‌క్లూడ్ చేయాలని కోరుతూ, స్లాబ్ సిస్టంను ఇంప్లిమెంటు చేయాలని కోరుతూ, ఈవిధంగా మంచి బిల్లును తీసుకొచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రతాప్‌రెడ్డి : అధ్యక్షా, 1963 యాక్ట్‌ను రిపీల్ చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లును టిఆర్ఎస్ పార్టీ తరపున మేము స్వాగతిస్తున్నాం . కాని ఇది కొన్ని విషయాలలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వుంది కాబట్టి ఇందులో స్వల్ప మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా పది శాతం ఫీజును నిర్ణయించారు . కొత్తగా పరిశ్రమను ఏర్పాటు చేసేటపుడు ల్యాండ్ యూజ్ అనే విషయం వస్తుంది. ఆల్‌రెడీ ల్యాండు యజమాని పది శాతం ఫీజు పేమెంటు చేసి ల్యాండు రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్‌కు మళ్లీ పది శాతం ఫీజు పే చేయాలనడం భావ్యం కాదు, ఇది చాలా ఎక్కువగా ఉంది. ఫీజు అన్నది ఎప్పుడైనా commensurate with the services గా ఉండాలి. ప్రభుత్వమన్నది ప్రజా సంక్షేమం కోసమే ఉంది కాబట్టి ఈ ఫీజును తగ్గించాలి. భూమి వినియోగం మార్పు చేసి ఏదైనా యాక్టివిటీని ప్రపోజ్ చేసినపుడు లోన్లు తీసుకోవడానికి రకరకాల పర్మిషన్లు అవసరం అవుతాయి. భూమి రిజిస్ట్రేషన్‌కు ఎంత ఎమౌంటు అవుతుందో అంతే ఎమౌంటును భూమి వినియోగ మార్పిడికి అడగడం సమంజసం కాదు. భూమి విలువకు, భూమి వినియోగ మార్పిడికి లింక్ పెట్టే అప్రోచ్ సరైనది కాదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ప్రభుత్వం తాను ఇస్తున్న సర్వీసెస్‌కు ప్రపోర్షనేటుగా ఫీజు తీసుకోవాలి. భూమి విలువ ఆధారంగా పది శాతం ఫీజు వసూలు చేయబడుతుందని నిర్ణయించారు. ఇది నామినల్‌గా ఉండేలా తక్కువ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యజమాని ప్రభుత్వ అనుమతి లేకుండా తన భూమి వినియోగాన్ని మార్పిడి చేసుకుంటే that is deemed to have been converted into non-agricultural land అని, దానికి 50శాతం ఫీజు కట్టవలసి ఉంటుందని చెబుతున్నారు. అది చాలా ఎక్కువ . అటువంటి వాళ్లకు నోటీసు ఇచ్చి, టైము ఇచ్చి ఆ టైము లోపల పేమెంటు చేయకపోతే అప్పుడు పెంచే విషయం గురించి ఆలోచించాలి గాని వెంటనే 50 శాతం కట్టాలని అడగడం భావ్యం కాదు, half of the land cost కట్టాలని అడగడం సమంజసం కాదు.

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి. ఈ సందర్భంగా నేను మంత్రిగారిని ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. హైదరాబాదు, వరంగల్, విశాఖపట్నం లాంటి ప్రాంతాలలో అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీస్ ఉన్నాయి. వారి వారి పరిధిలో ఉండే భూమిని అగ్రికల్చర్ ల్యాండ్స్, రెసిడెన్షియల్ ఏరియాస్, ఇండస్ట్రియల్ ఏరియాస్ అని ప్రతిపాదించి మాస్టర్ ప్లాన్స్ తయారు చేయడం జరుగుతోంది. అటువంటి ప్రాంతాలలో యజమానులు ల్యాండ్ యూజ్‌ను ఛేంజ్ చేసినపుడు ట్యాక్స్ కట్టాలా లేదా? క్లారిఫై చేయాలని కోరుతున్నాను. ఏదేమైనా ఈ బిల్లు అవసరం ఉంది, కాని పది శాతం ట్యాక్స్‌ను తక్కువ చేయాలి. అలాగే deemed to have been converted into non-agricultural land అన్నదానికి సంబంధించి కూడా ట్యాక్స్ తక్కువ చేయాలి. ఇండస్ట్రీస్ పెట్టుకునే వాళ్లకు పే చేసే కెపాసిటీ ఉంటుంది గాని రెసిడెన్షియల్ పర్పస్‌కు భూమి వినియోగ మార్పిడి చేసిన వాళ్లు కట్టలేరు. కాని వీళ్లు కూడా కట్టాలని కొంతమంది పెద్దలు చెప్పారు. పట్టణాలలో రెసిడెన్షియల్ పర్పస్‌కోసం ల్యాండు యూజ్‌ను ఛేంజ్ చేసిన వాళ్లకు పే చేసే కెపాసిటీ ఉంటుంది కాబట్టి వారి నుంచి వసూలు చేయవచ్చు. కాని గ్రామీణ ప్రాంతాలలో పే చేసే కెపాసిటీ ఉండదు కాబట్టి వారికి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి మంత్రిగారు స్పష్టమైన అంశాన్ని తెలియజేయవలసిన అవసరం వుంది. వ్యవసాయ భూములను వ్యవసాయేతర ఉపయోగాలకు వాడుకుంటున్నారు, దాని మీద పది శాతం పన్ను వేస్తామని అంటున్నారు. కోర్టుకు వెళ్లిన చోట ఈ రకమైన హర్డిల్స్ వచ్చాయని అంటున్నారు. వ్యవసాయాధారమైన, వ్యవసాయ అనుబంధమైన పరిశ్రమలను ఏదైనా ఒక రైతు పెట్టుకుంటే ఆ భూమి వ్యవసాయ భూమి కాదు, వ్యవసాయేతరమని మీరు అసెస్ చేస్తారా? ఉదాహరణకు పౌల్ట్రీ గాని, వెజిటబుల్ ప్రాసెసింగ్ కాని, వెజిటబుల్స్‌కు సంబంధించిన ఇతరత్రా జ్యూస్ యూనిట్లు

పెట్టడం వల్ల వ్యవసాయోత్పత్తులకు కొంత ధర దొరుకుతుంది. అది లేకపోతే వ్యవసాయోత్పత్తులకు సంబంధించి దారుణమైన పరిస్థితి ఏర్పడుతుంది. వీటి గురించి ఆలోచిస్తున్నారా? ఏదైనా చట్టం తేకముందే ఆలోచించాలి. ఎందుకంటే నిమ్స్ ఆసుపత్రి గురించి ఇక్కడి నుంచి పెద్దలు మా రాఘవరెడ్డిగారు చేసిన ఆర్గ్యుమెంటును చదివినప్పుడెల్లా బాధ కలుగుతోంది. ఈ చట్టాన్ని తెచ్చేముందు క్షుణ్ణంగా ఆలోచించి అర్థం చేసుకోకపోతే వ్యవసాయ అనుబంధ పరిశ్రమల మీద కూడా పెనాల్టీస్ వేయడానికి అవకాశం ఉంది. నాన్‌కన్‌వర్షన్‌కు సంబంధించి ఉన్నటువంటి రైతు దగ్గర నుంచి వసూలు చేయడానికి అవకాశం ఉంది, బయట వాళ్లకు ఇవ్వకుండా అదే రైతు చేసుకున్నా సరే. అటువంటప్పుడు దీనికి మినహాయింపు ఇవ్వాలి గదా! మాటిమాటికి గాకుండా పది శాతం ట్యాక్స్ ఒకేసారి చేస్తామంటున్నారు, అసలు ఎందుకు ఈ ట్యాక్స్? ఎప్పుడైనా ట్యాక్స్‌లు వేస్తే బెనిఫిట్స్ ఇవ్వాలి, ఏదైతే పన్ను వసూలు చేస్తున్నామో ఆ మేరకు సౌకర్యాలు కల్పించాలి. ఇవేమీ ఇవ్వము గాని పన్నులు వేసస్తామంటే ఎలా? మేత మేసి పాలివ్వకపోతే మనం పాడిపశువును ఏమీ అనమా? కటికోనికి అమ్మేస్తాం సార్ ఆ పాడిపశువును. పది శాతం పన్ను వేసి మీరు ఏ రకమైన ప్రయోజనాలు ఇస్తారు? పన్ను వసూలు చేసి స్థానిక సంస్థలకు ఇస్తామంటున్నారు. సార్, ఉదాహరణకు మైనింగ్‌కు సంబంధించిన పరిస్థితిని ఒకసారి పరిశీలిస్తే, ఆ డబ్బంతా వసూలు చేసుకుంటున్నారు గాని అది జిల్లాపరిషత్‌లకు, మండలాలకు రానేరాదు. అది ప్రభుత్వ ఖజానాలోనే ఉంటోంది. గతంలో ఈ విషయం గురించి చాలా సార్లు మొత్తుకున్నాం సార్ . మీరు వసూలు చేస్తున్న ఈ ట్యాక్స్‌ను స్థానిక సంస్థలకు ఇవ్వండి, వారి అవసరాలకు ఇవ్వండి, ఈ విషయాన్ని ఆలోచించ వలసిన అవసరం ఉంది.

ప్రభుత్వం ఇండస్ట్రీస్‌కు ప్రోత్సాహకాలు ఇచ్చి ఏర్పాటు చేస్తోంది. అది మంచిదే. విజయవాడ పరిసరాలలో, మంగళగిరి ప్రాంతంలో చూస్తే ఆల్‌రెడీ ప్రభుత్వం పరిశ్రమల కోసం తీసుకున్న భూములు వున్నాయి. పారిశ్రామికవేత్తలు తీసుకున్న తర్వాత ఆ భూమి నాన్‌ట్రాన్స్‌ఫర్‌బుల్ కాదు, ఎవరికైనా ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు . లక్షలు, కోట్ల రూపాయలు వస్తున్నాయి వాడికి . లక్ష రూపాయలకు తీసుకుని యాభై లక్షలకు అమ్ముంటున్నాడు. రైతుకు తక్కువ ఇచ్చి వాడికి ఎక్కువ ఇవ్వడమన్నది కాకులనుగొట్టి గద్దలకు వేయడం కాదా? మంగళగిరి పరిసర ప్రాంతాలలో ఆ రకమైన భూమి చాలా ఉన్నప్పటికీ ఇంకా తీసుకోవాలనే ప్రయత్నం చేస్తోంది ప్రభుత్వం . దాంతో చుట్టు ప్రక్కల ప్రభుత్వం పరిశ్రమల కోసం భూమి తీసుకుంటోందనే విషయం వెల్లడైంది. అక్కడ ఆల్‌రెడీ ప్రభుత్వం తీసుకున్న భూమి ఉంది. అది పెద్దలకు ఉపయోగపడుతోంది, మాకు నష్టం జరుగుదోందని అంటున్నారు. ఈ రకంగా అనేక విధాలైన అంశాలు వస్తాయి మీ పరిపాలనలో . దీనికి సంబంధించి ఒక స్పష్టమైన పద్ధతిలో మనం బిల్లు గాని, చట్టం గాని తయారుచేసినపుడే ప్రయోజనం ఉంటుంది. మనం చేసిన చట్టాలే మన ప్రజల మెడకు గుది బండలా తయారైతే అది గుది కట్టినట్లుగా ఉంటుంది. ఈ విషయాన్ని ఒకసారి ఆలోచించమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, ఈ బిల్లును మేము సమర్థిస్తున్నాం . అయితే ఈ బిల్లు వల్ల ఎంత ఆదాయం వస్తున్నదన్నది కాదు, వచ్చే ఆదాయంతో మన రాష్ట్రం పూర్తిగా అభివృద్ధి చెందుతుందా అన్నది ప్రశ్నార్థకం . ఆదాయం వస్తుంది, కాదనడం లేదు. ఈ ఆదాయంతో మన రాష్ట్రం లో సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నది కూడా కాదు. మన రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని చూస్తే, ఇప్పుడు నిరుద్యోగం మన రాష్ట్రంలో ఎక్కువగా ఉంది. ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేయవలసిన అవసరం ఉంది. పరిశ్రమలకు కూడా ఎక్కువ రాయితీలు ఇవ్వాలని అంటున్నారు. అలా ఇవ్వకపోతే పరిశ్రమలు ప్రక్క రాష్ట్రాలకు పోతున్నాయనే విషయాన్ని మనం ఇక్కడ డిస్కస్ చేస్తున్నాం . ఈ మధ్యనే కేంద్ర మంత్రి దయానిధిమారన్ పరిశ్రమలకు ఎక్కువ రాయితీలు ఇచ్చి వాటిని తమ రాష్ట్రమైన తమిళనాడుకు తీసుకెళుతున్నారని చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్య కాలంలో ఈవిషయానికి సంబంధించి మన రాష్ట్ర ఎంపిలను, మంత్రులను ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రిగారిని, సంబంధిత మంత్రిగారిని కలిసి వచ్చారు. ఇటువంటి పరిస్థితులలో పరిశ్రమలకు భూమి ఇచ్చి, ప్రోత్సాహకాలు ఇచ్చి ఏర్పాటు చేసి మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని అంటున్నారు. ఏదేమైనా ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని, ఎవ్వరికీ నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ బిల్లుకు సంపూర్ణంగా మా పార్టీ తరపున మద్దతు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, చూచాయగా సభ్యులందరూ ఈ బిల్లును ఆహ్వానించారు. అయితే వారి తాలూకు చిన్నచిన్న అపోహలను మాత్రం వ్యక్తం చేశారు. వ్యవసాయాధారిత పరిశ్రమలకు మినహాయింపు ఉంటుందా, లేదా అనే ఆందోళన వ్యక్తం చేశారు. తప్పకుండా వ్యవసాయాధార పరిశ్రమలకు సంబంధించి క్లాజు-7 లో ఒక ప్రొవిజను వుంది. From time to time ప్రభుత్వం ఈ విషయాలను పరిగణలోకి తీసుకుని వారికి మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంటుంది. తప్పకుండా ఇటు వంటి పరిశ్రమలకు వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

సా.5.20

పది శాతం కాకుండా ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క రకమైన పర్సెంటేజ్ ఉంటే బాగుంటుందని గాదె వెంకటరెడ్డిగారు అభిప్రాయం వ్యక్తం చేశారు. మూలాధారం నుండి బేసిక్ వాల్యూ తీసుకుంటున్నాము కనుక కార్పోరేషన్‌లో నేచురల్‌బేసిక్ వాల్యూ ఎక్కువ ఉంటుంది. మున్సిపాలిటీలలో అలాగే చిన్న చిన్న ప్రాంతాలలో బేసిక్ వాల్యూ తగ్గుతుంది కాబట్టి బేసిక్ వాల్యూ మీద ఆధారపడితే బాగుంటుందనే అభిప్రాయానికి రావడం జరిగింది.

శ్రీ గాదె వెంకట రెడ్డిః అగ్రి కల్చర్ ల్యాండ్ మీద వున్న బేసిక్ వాల్యూ మీద పది శాతం అనేది ప్రశ్న కాదు. కార్పోరేషన్‌లో పది శాతం కాదు. కార్పోరేషన్‌లో కాని , అర్బనైజేషన్‌లో ఎక్కువ ఉంటుంది కనుక ఆటోమేటిక్‌గా ఆ బేసిక్ వేల్యూకు ఈ బేసిక్ వాల్యూకు డిఫరెన్సు ఉండదు. బేసిక్ వేల్యూ ఫర్ అగ్రికల్చరల్ ల్యాండ్ అనేది ఒకటే వుంటుంది. I request you to consider this. That is my personal opinion.

శ్రీ పి. కేశవ్ః స్పీకర్ సర్, మేము మాట్లాడుతూ రెండు విషయాలు స్పష్టంగా అడిగాము. అగ్రికల్చర్ బేస్డ్ ఇండస్ట్రీస్ అంటే పౌల్ట్రీ , వ్యవసాయ ఉత్పత్తులకు వాల్యూ పెంచే అగ్రికల్చర్ జ్యూసెస్ మొదలగువాటికి ఎగ్జమ్షన్ ఇవ్వమన్నాము. మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు "May be notified by the Government from time to time." టైమ్ టు టైమ్ అనేది ఎప్పుడూ రాదు. మరల పారిశ్రామిక వేత్తలు మన అధికార యంత్రాంగం చుట్టూ తిరగడంతోనే సరిపోతుంది. నిరుత్సాహం వస్తుంది. కాబట్టి మంత్రిగారు అఫీషియల్ అమెండమెంట్ మూవ్ చేసి అగ్రికల్చ ర్ బేస్డ్ ఇండస్ట్రీస్‌కు అంటే క్యాటిల్ షెడ్సుకు, గడ్డివాములకు ఇచ్చినట్టు, అగ్రికల్చర్ బేస్డ్ ఇండస్ట్రీస్‌కు ఇస్తే ప్రభుత్వం చాలా ఉదాత్తంగా బిహేవ్ చేసినట్టు ఉంటుంది. పది శాతం రెవిన్యూను లోకల్ బాడీస్‌కు ఇస్తారా? భూమిని సేకరించిన చోట లోకల్ బాడీస్‌కు ఇస్తున్నారా? దాని మీద స్పష్టత రావాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అగ్రిక ల్చర్ ల్యాండ్సుకు యూనిఫార్మ్ రేటు ఉండడం అనేది కరెక్ట్ కాదు. డిఫరెంట్ రేట్సు ఉంటాయి. మూలాధారిత రేటు వేరు వేరుగా వుంది కనుక అవసరం లేదని భావిస్తున్నాము. వేరు వేరు రేట్లు ఫిక్స్ చేయడం జరిగింది కాబట్టి వేరు వేరు ప్రాంతాలకు వేరు వేరు రేట్లు పెట్టడం సమంజసం కాదని ప్రభుత్వం భావిస్తుంది. రూల్సు ఫ్రేమ్ చేసినప్పుడు నోటిఫై చేస్తాము అన్న దానికి ప్రభుత్వానికి అలాంటి పరిశ్రమల మీద చాలా శ్రద్ధ ఉంది. వాటిని ప్రొటెక్ట్ చేసే ఆలోచన వుంది. ప్రభుత్వానికి పేద వారిని ప్రొటెక్ట్ చేయాలని ఆలోచన ఉంది. నాలా యాక్ట్‌కి సంబంధించి ఉదాహరణకు ఉప్పు పరిశ్రమ ఉంది. ఉప్పు పరిశ్రమకు నాలా ఎఫెక్ట్ ఐంది. చాలాసార్లు దానిగురించి రాష్ట్రం అంతా గొడవ పెట్టినా మీరు ఎగ్జమ్షన్ ఇవ్వలేకపోయారు. ఉప్పు పరిశ్రమ చాలా క్రైసిస్‌లో ఉంది. బీద రైతాంగానికి, బీద కార్మికులకు సంబంధించి ఎగ్జమ్షన్ ఇవ్వాలని ఆలోచనఈ ప్రభుత్వానికి ఉంది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కలిగించేది. రాష్ట్ర ప్రభుత్వానికిఆదాయం వచ్చే వాటికి ప్రతి దానికి ఎగ్జమ్షన్ ఇవ్వడం సాధ్యం కాదు. స్థానిక సంస్థలకు డెవలప్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేసుకునే అవకాశం ఉంది. లే అవుట్ ఏది వచ్చినా ఆ రూట్ అభివృద్ధి కోసం స్థానిక సంస్థలకు చెల్లించవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కాకుండా స్థానిక సంస్థలకు ఇచ్చే అవకాశం ఈ చట్టంలో ఎక్కడా ఉండదు. అటువంటివి ప్రభుత్వం కన్సిడర్ చేయదలచుకోలేదు. సర్వీసెస్‌కు సంబంధించి ప్రభుత్వ సర్వీసెస్ అన్నారు. ప్రతి టాక్సుకు సర్వీసెస్ చూపించాలంటే కష్టం . రాష్ట్ర ప్రభుత్వ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ప్రతి వాళ్లు

ఉపయోగించుకుంటున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి ప్రభుత్వానికి ఆదాయం ఉండాలి. డిమాండ్సు ఎలా ఉన్నాయో దానికి తగ్గ ఆదాయం పెద్దల దగ్గర నుండి తీసుకుని బీదలకు ఎగ్జంప్షన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. పేద రైతులకు, చిన్న చిన్న కార్మికులకు సంబంధించినవి ఇందులో ఉంటాయి. రైతులకు సంబంధించి పెద్దవాడు చెల్లించే పన్ను ఇది. చిన్న చిన్న మార్పులు వస్తే ప్రాక్టికల్‌గా తేడాలు వస్తే చూద్దాము. ఇది ప్రజానీకానికి అభ్యంతరం కాదు. ఈ బిల్లును పాస్ చేయడానికి అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారు అంగీకరించమని కాదు. టైమ్ టు టైమ్ దీనిని గవర్నమెంట్ పరిశీలన చేయడానికి వీలుందని, ఈ బిల్లు రేపు రాబోయే చట్టంలో ఉందని చెబుతున్నారు. ప్రతి చట్టంలో ఎక్సెప్షన్సు ఉంటున్నాయి. ఎక్సెప్షన్స్ ఎవరు వాడుకుంటున్నారో మీకు బాగా తెలుసు. సామాన్య వ్యవసాయాధారిత పరిశ్రమ పెట్టే చిన్న పౌల్ట్రీ ఫార్మర్ వ్యవసాయానికి సంబంధించిన జ్యూస్ వ్యవసాయాధారిత పరిశ్రమలు పెట్టిన వారు, మీ బ్యూరోక్రట్సుకు ఫైలు ఇచ్చి మండల స్థాయి నుండి ఇక్క డి వరకు వస్తాడా? ఒక్క మాట పెట్టండి. దాని వల్ల మీకు ఇబ్బంది ఉండదు. భేషజాలకు వెళ్లకండి. మొత్తం తయారుచేసే చట్టం బ్యూరోక్రట్సు చేతులలోకి వెళ్లడానికి ఎలా ఉంటుందో తెలుసు. ఇది తప్పు ఉందని రైతు మరల కోర్టుకు వెళ్లాలి. మీరు కూడా ఇంతకు ముందు ప్రతిపక్షంలో ఉన్నారు. అప్పుడు మీరు ఎన్ని చెప్పినా వారు(తెలుగుదేశం పార్టీ ) వినలేదు. అందుకే వారు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షం వైపు వచ్చింది. అందుకే మీరు ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఆలోచించి ప్రజలకు మేలు జరిగేలా చేయండి. లేదంటే మీరు ఎటువైపు వెళతారో ఆలోచించుకోండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఇది కొత్తగా ప్రజల మీద రుద్దేటువంటి పన్ను కాదు. వసూలు చేసే చట్టాన్ని మనం తీసి వేస్తున్నాము. రెవిన్యూని పేదలకు మినహాయించి , సాంప్రదాయిక వృత్తులకు మినహాయించి కష్టాలలో ఉన్న పరిశ్రమలకు మినహాయించి , కొద్ది మంది పెద్దవారి మీద వేసి రీగెయిన్ చేసే చట్టం . జనం మీద రుద్దే పన్ను కాదు. ఉన్న దానిని తీసి వేస్తున్నాము. ఆ సెక్షనును తప్పించి, ఇది ధనవంతులకు పరిమితమైన చట్టము. 7– డి ప్రకారం సంప్రదాయ పరమైన వృత్తితో ఇమిడియున్నట్టి కుటీర పరిశ్రమల కొరకు ఒక ఎకరమునకు మించకుండ సొంతదారుచే వినియోగించబడు వారికి ఇంకా లిబరలైజ్ చేసి వీలైతే సజెషన్సు తీసుకుని రూల్సు ఫ్రేమ్ చేసినప్పుడు లిబరల్‌గా చేస్తాము. బీదలకు వ్యవసాయాధారిత కుటీర పరిశ్రమలకు ఎగ్జమ్షను ఉంటుంది. కేవలం ఇది పరిశ్రమలకు సంబంధించి కొన్ని లేఅవుట్సుకు సంబంధించి లాస్ ఐన రెవిన్యూస్‌ను తీసుకునేది. కొత్తగా వేసే పన్నుకాదు. ప్రజల మీద రుద్దే పన్ను కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మినిస్టరుగారు అఫీషియల్ అమెండమెంట్ మూవ్ చేయకున్నా, రూల్సు ఫ్రేమ్ చేసినప్పుడు అగ్రిక ల్చర్ బేస్డ్‌కు ఎగ్జమ్షన్ ఇస్తామని ఫ్రేమింగ్ ఆఫ్ రూల్సులో పెడతామని హామీ ఇవ్వాలి. రూల్సు ఫ్రేమ్ చేసిన తరువాత టేబుల్ మీద పెడతారు కాని అది ఎవరూ చదవరు. అందుకని ప్రామిస్ చేస్తే బాగుంటుంది. He can keep up that promise. ఫ్రేమింగ్ ఆఫ్ రూల్సులో అది మనకు బాగా ఉపయోగ పడుతుంది. లోకల్ బాడీస్‌కు అమౌంట్ ఇస్తే బాగుంటుందని మా అభిప్రాయం . లోకల్ బాడీస్‌కు ప్రస్తుతం స్టాంప్ డ్యూటీ తగ్గించాము. అందువల్ల వారికి ఆదాయం రావడం లేదు. కాబట్టి లోకల్ బాడీస్ గురించి ఆలోచన చేయండి. క్లాజ్–5 లో స్వీపింగ్ పవర్సు టు ది ఆర్‌డిఒ ఇచ్చాము. ఆర్‌డిఒ కన్‌వర్టెడ్ ల్యాండ్ క్రింద అతను బావించినట్లయితే అతను స్ట్రెయిట్ అవే 50 శాతం అప్లికే షన్ పెట్టుకోకున్నా ఫరవాలేదు. ఇటువంటి నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ క్రింద భావిస్తే అతను నోటీసు ఇచ్చి ఆటోమాటిక్‌గా 50 శాతం పెనాల్టీ వేసి పెనాల్టీ రికవరీ కూడా ల్యాండ్ రెవిన్యూ దీని క్రింద వసూలు చేయడానికి పవర్సు ఇస్తున్నాము. అది మిస్‌యూజ్ కాకుండా ప్రాపర్‌గా సేఫ్‌గార్డ్ చేయాలని మినిస్టరుగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఇది నాలా చట్టంలో వసూలు చేసిన రెవిన్యూ స్థానిక సంస్థలకు ఉండేది కాదు. రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ లూజ్ అయింది. ఆ రెవిన్యూను గెయిన్ చేయాలని తీసుకువచ్చింది. స్థానిక సంస్థలకు ఇవ్వడానికి అవకాశం లేదు. 7-డి లో క్లియర్‌గా ఉంది. వ్యవసాయాధారిత సంప్రదాయ కుటీర పరిశ్రమలకు ఎగ్జమ్షన్ వస్తుంది. నాలా ఉప్పు పరిశ్రమ ఉంది. భారీయెత్తున ఉప్పు పరిశ్రమ క్రైసిస్‌లో ఉంటే ఎగ్జమ్షన్ ఇస్తామని గతంలో ముఖ్యమంత్రిగారు వారిని కలిసినప్పుడు ప్రామిస్ చేశారు.

సా.5.30

ఇట్లాంటివన్నీ తీసుకోవడం జరుగుతుంది. ఎరియర్స్ గురించి వెంకటరెడ్డి గారు అడిగారు. ఎరియర్స్‌కు సంబంధించి ఎమెండ్‌మెంట్ యిచ్చాము. రెవిన్యూ రికవరీ చట్టం క్రింద ఎరియర్స్ వసూలుచేయడం జరుగుతుంది. ఎవరినీ వొదిలేది లేదు. టైమ్ టు టైమ్ ఎగ్జమ్షన్స్ యిచ్చే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుంది. పరిశ్రమ క్రైసిస్‌లో వున్నప్పుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడుతూ ఆర్‌డివోలు విచ్చలవిడిగా దుర్వినియోగం చేసే అవకాశం వుంటుందని అన్నారు. ఆ విధంగా దుర్వినియోగం చేసే అవకాశం వుండదు. రూల్స్‌లో కట్టుదిట్టంగా అన్నీ పొందుపరచడం జరుగుతుంది.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) Bill, 2005 (LA Bill No,25 of 2005) be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

CHAIRMAN : Now, I will put the Clauses to vote.

" There is one Official Amendment to Clause-2 and it is before the House"

Now, the question is :

" In sub-clause (b) of Clause-2 delete the following :
"but does not include the Farm Houses and Resorts>"

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN : Now, the question is :

" Clause-2 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-2 as amended was added to the Bill.

CHAIRMAN : There are no amendments to Clause-3 to 5 and they are before the House. Now, the question is :

" Clauses-3 to 5 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-3 to 5 were added to the Bill.

CHAIRMAN: There is one official amendment to Clause-6 and it is before the House.

Now, the question is :

" In sub-clause(4) of Clause-6 for the words " as if it were an arrear of land revenue "substitute" as per the provisions of the Andhra Pradesh Revenue Recovery Act, 1864."

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN : Now, the question is :

" Clause-6 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-6 as amended was added to the Bill.

CHAIRMAN : There is one Official Amendment to Clause-7 and it is before the House.

Now, the question is :

" In sub-clause (c) of Clause-7 of the words " to be used" substitute "used."

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN : Now, the question is :

" That Clause-7 as amended do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clause-7 as amended was added to the Bill.

CHAIRMAN There are no amendments to Clauses-8 to 14 and they are before the House. Now, the question is :

" Clauses-8 to 14 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-8 to 14 were added to the Bill.

CHAIRMAN : There is one official amendment to Clause-15 and it is before the House. Now, the question is :

" For sub-clause (2) of Clause 15 substitute the following:

(2) upon such repeal,

a) the provisions of Section-8 of the Andhra Pradesh General Clauses Act, 1891 shall apply ;

b) all the outstanding arrears from individuals/institutions under the Andhra Pradesh Non-Agricultural Lands Assessment Act, 1963 as on the date of commencement of this Act shall be recovered under the provisions of the Andhra Pradesh Revenue Recovery Act, 1864."

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN : Now, the question is :

" Clause-15 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-15 as amended was added to the Bill.

CHAIRMAN : There are no amendments to Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I will request the Minister to move the Bill for Passing.

SRI DHARMANA PRASADA RAO : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) Bill, 2005 be Passed."

CHAIRMAN : Motion moved. Now, the question is :

" That the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) Bill, 2005 be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

### 3. 2005, ఆంధ్రప్రదేశ్ జీవన ఎరువుల (మానిటరింగు, నాణ్యత నియంత్రణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.30)(ఆమోదించబడినది)

SRI N. RAGHUVEERA REDDY : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Bio-Fertilizers (Monitoring and Quality Control) Bill, 2005 be taken into Consideration."

CHAIRMAN : Motion moved. Now, Discussion and Consideration of the Bill. First, the Minister will explain the salient features of the Bill.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, బయో ఫెర్టిలైజర్స్ గత 30 సంవత్సరాలుగా ప్రమోట్ అవుతూ వున్నా, యింతవరకు వీటని నియంత్రించడం కోసం భారత ప్రభుత్వంలో గాని మన రాష్ట్రంలో గాని యింతవరకు చట్టం లేదు. చాలా నాసిరకమైన , నిర్దిష్ట ప్రమాణం లేని బయో ఫెర్టిలైజర్స్ వస్తున్నాయనేది ప్రభుత్వం దృష్టికి వచ్చింది. కానీ ఇంతవరకు ఏ చట్టం లేనందున యిబ్బందులు ఏర్పడినాయి. అందువల్లనే దీన్ని అరికట్టడానికి, మార్కెట్‌లో ఎటువంటి ప్రమాణాలు లేని జీవన ఎరువులు రాకుండా చూడడానికి ప్రధానంగా ఈ చట్టం తీసుకువచ్చాము. భారతదేశం మొత్తంమీద ప్రప్రథమంగా మన రాష్ట్రంలో ఈ చట్టం తీసుకురావడం జరిగింది. ది బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు కొన్ని ప్రమాణాలను నిర్ధారించారు. ఇప్పటివరకు నాలుగు బయో ఫెర్టిలైజర్స్ రైజోబియం, అజటోబ్యాక్టర్, అజోస్పిరిలియం, ఫాస్పేట్ సాల్యుబిలైజింగ్ బ్యాక్టీరియా,ఈ నాలుగు బయో ఫెర్టిలైజర్స్ యిప్పుడు వున్నాయి. అన్ని విధాలుగా రైతుకు యిబ్బంది కలుగకుండా చేయడం కోసం, వీటి ధరలు నిర్ణయించడంలోను, ఎవరైనా తప్పు చేస్తే , వాటిలో వుండవలసిన యిన్‌గ్రేడియెంట్స్ లేకపోతే పెనాల్టీ విధించడంలోను , లేదా రైతులకు అర్థం అయ్యే విధంగా లేబుల్ మీద ఏవిధంగా సూచించాలనేది గాని, ఎవరు మ్యాన్యుఫ్యాక్చర్ చేస్తున్నారనేది రిజిస్టర్ చేసుకోవడంలోగాని , వీటన్నింటికి సంబంధించి చర్యలు తీసుకుంటున్నాము. నవంబర్ మూడవ తేదీనాడు మన ముఖ్యమంత్రిగారు రాజేంద్రనగర్‌లో ఒక ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. దాని ద్వారా కావలసిన టెస్ట్‌లు చేయడం జరుగుతుంది. ఏయే టెస్ట్‌లు చేయాలి, పరిశీలనాధికారులు ఎవరు వుండాలనేది, వీటన్నింటిమీద చట్టం తీసుకురావడం జరుగుతోంది అధ్యక్షా. అదేవిధంగా పెనాల్టీస్ ఏవిధంగా వుండాలనేది క్లియర్‌గా వుంది.

సా 5.40

ఒక సంవత్సరం జైలు శిక్ష 50 వేల రూపాయల జరిమానా. మొదటి సారి వారు అపరాధం చేస్తే ఉంటుంది. రెండవ సారి అపరాధం చేస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా అన్నది. ఈ రోజు బయో ఫెర్టిలైజర్స్ అదే విధంగా ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ఎక్కువగా ప్రమోట్ చేయవలసిన అవసరం ఉంది. బయో పెస్టిసైడ్స్ వల్ల 20 శాతం రసాయనిక ఎరువులు తగ్గించడానికి వీలు ఉంటుంది. ఇప్పటికిప్పుడైతే ఆర్గానిక్ మెన్యూర్స్‌కు సంబంధించి మనం చట్టం తెచ్చే పరిస్థితి లేదు. కారణం ఇంకా ఏ విధమైన కాంబినేషన్ ఇందులో నిర్దేశించబడలేదు. కాబట్టి ఇప్పటికిప్పుడే మనం తీసుకురాలేము. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు ఎప్పుడైతే నిర్దేశిస్తారో,అప్పుడు చట్టం తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. First time in the Country ఈ చట్టం తీసుకు వస్తున్నాము. ఇది కేవలం రైతులు మోసపోకుండా వారిని రక్షించడానికి ఈ చట్టం తీసుకు వస్తున్నాము. గౌరవ సభ్యులందరూ దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు):- అధ్యక్షా, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులలో బయో ఫెర్టిలైజర్స్‌కి ప్రాధాన్యత పెరుగుతున్న పరిస్థితి మనం చూస్తున్నాము. అలాగే రకరకాలైన టెక్నిక్స్ వస్తున్నాయి. ఇంటిగ్రేటెడ్ పెస్ట్స్ మేనేజ్‌మెంట్ లాంటివి. ఇటువంటి పరిస్థితులలో ఈ చట్టం తీసుకురావడాన్ని మేము ఆహ్వానిస్తున్నాము. కాకపోతే ఈ చట్టంలో కొన్ని అంశాలు మంత్రి గారు ఆలోచించాలని చెప్పి నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిలో ప్రత్యేకమైన కంట్రోలు మెకానిజం ఒకసారి చూస్తే governed by notification ఎవరైతే బయో ఫెర్టిలైజర్స్ మాన్యుఫాక్చరర్స్ ఉన్నారో వారి డిస్ట్రిబ్యూషన్ కానీ లేదా ఏ విధంగా ఏ ఏ ప్రాంతాలలో ఇది సరఫరా చేయాలి ఏ విధంగా చేయాలి అన్న నియంత్రణ ప్రభుత్వం చేతులలో ఉండడం అన్నది సమంజసం కాదని నా విజ్ఞప్తి.

ఎందుకంటే మనం చూస్తున్నాము. రకరకాలైన సంస్థలు మాన్యుఫ్యాక్చరర్స్ ఏజెన్సీస్ వచ్చినప్పుడు వాటిని స్వేచ్ఛగా వ్యాపారం చేసుకుని మనకు ఉన్న రిస్ట్రిక్షన్స్‌కు అనుగుణంగా వ్యాపారం చేసుకునే అవకాశం కలిగించాలి కానీ ఏ విధంగా సరఫరా చేయాలి క్వాంటిటేటివ్ రిస్ట్రిక్షన్స్ కానీ, ప్రాంతాల వారీ రిస్ట్రిక్షన్స్ కానీ ఉండడం అన్నది సరైనది కాదు. ఆ విధంగా ఉండేట్లయితే దీనిని దుర్వినియోగం చేసే అవకాం ఎక్కువగా ఉంటుంది అని కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఒకసారి చూసినా కూడా ఇక్కడ కొన్ని అప్లికేషన్ పెట్టుకునే దానిలో వారికి పర్మిషన్స్ ఇచ్చే దానిలో కానీ రెన్యువల్ దానిలో చూస్తే మీరు ఒక నెల ముందు పెట్టుకోవాలని చెప్పారు. ఒక నెల రోజులలో రెన్యువల్ కోసం పెట్టుకున్న తరువాత దానికి సంబంధిత అధికారి రెన్యూ చేయకపోతే వారు కనుక అదే విధంగా వ్యాపారం చేస్తే సెక్షన్ 7 క్రింద పొందుపరిచారో వాటికి వ్యతిరేకంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఇది సరైనది కాదని నా అభిప్రాయం. ఎందుకంటే రెన్యువల్ కోసం పెట్టుకున్న నెల లోపల అప్లికేషన్ ఫైల్ చేసినా నెల లోపల దానికి అనుమతి ఇవ్వడమా ఇవ్వకపోవడమా అన్న బాధ్యత అధికారుల మీద ఉంటుంది. ఆ విధంగా చేయకుండా అనుమతి ఇవ్వకుండా ఉంటే నెల రోజులు దాటిని తరువాత వ్యాపారం చేసుకునే వ్యక్తులు వ్యాపారం చేసుకోకూడదు అంటే దీనిని అధికారులు దుర్వినియోగం చేసే అవకాం ఉంటుంది. దానిని లేకుండా చేయాలని చెప్పి కూడా నేను మంత్రి గారిని కోరుతున్నాను. నెల రోజుల లోపల అప్లికేషన్ పెట్టుకున్నా నెల రోజులలో రెన్యువల్ ఇవ్వకపోతే దానిని ఆటోమ్యాటిక్‌గా రెన్యువల్ అయినట్లుగా కన్సిడర్ చేసే విధంగా మీరు దీనిలో ఇవ్వా లని చెప్పి పొందుపరచాలని చెప్పి నేను మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మీరు ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీ గురించి చెప్పారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీ కంట్రోలర్‌ను నియామకం చేయడం అదే విధంగా రిజిస్టరింగ్ ఆథారిటీస్ ఏరియా వారీ అథారిటీస్‌ను నియమించడం ఇన్‌స్పెక్టర్స్, బయో ఫెర్టిలైజర్స్ ఇన్‌స్పెక్టర్స్ నియామకాల గురించి మాట్లాడారు. ఇప్పటికే వ్యవసాయ శాఖలో సరిగా ఉద్యోగస్థులు లేని పరిస్థితి. అగ్రికల్చర్‌లో క్రింది స్థాయిలో ఏ.ఇ.ఓలు ఏ.ఓ లు వివిధ స్థాయిలలో జాయింట్ డైరెక్టర్స్ కావచ్చు, డెప్యూటీ డైరెక్టర్లు కావచ్చు చాలా పోస్టులు ఖాళీగా ఉన్న పరిస్థితి. ఏదైతే ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీ క్రియేట్ చేయాలనుకుంటున్నారో వారికి ఏ విధంగా మెషినరీ తీసుకోబోతున్నారు? వ్యవస్థలో ఉన్న కొంతమందిని తీసి ఈ నియామకాలు అప్పచెప్పబోతున్నారా? లేదా కొత్త నియామకాలు చేసి వారిని దీని క్రింద నియమించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? మీరు కొత్తగా నియామకాలు చేయకుండా ఉన్న వారికి అధికారాలు ఇచ్చే పరిస్థితి ఉందా? ఇప్పటికే చాలా ఖాళీలు ఉండి సరైన విధంగా పోలేని పరిస్థితిలో ఇది వ్యవశాయ శాఖకు మరింత భారం అయ్యే అవకాశం ఉంటుంది. అదే విధంగా నేను మంత్రి గారిని అడుగుతున్నాను. కొంతమందిని మీరు ఇన్‌స్పెక్టర్స్‌కు, బయో ఫెర్టిలైజర్ ఇన్‌స్పెక్టర్స్‌కు క్వాలిఫికేషన్స్ దీనిలో చెప్పారు. మీరు నియామకం చేయదలచుకున్న కంట్రోలర్ కానీ రిజిస్టరింగ్ అథారిటీస్‌ను డిజిగ్నేట్ చేయదలచుకున్న వారికి ఏ విధంగా అర్హతలు ఉండాలి? వారికి కావలసిన క్వాలిఫికేషన్స్, వారిని ఏ ప్రాతిపదికన మీరు నియామకం చేయబోతున్నారు అన్నది ఎక్కడా ఈ బిల్లులో స్పెసిఫిక్‌గా లేదు. దానిని గురించి తెలియచేయాలి. మీరు కొంతమంది గురించి స్పెసిఫై చేశారు కాని క్వాలిఫికేషన్స్ ప్రధానంగా ఉండవలసిన కంట్రోలర్‌కు, రిజిస్ట్రార్‌కు ఇక్కడ చట్టంలో పొందుపరచలేదు. దానిని మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ఇక్కడ బయో ఫెర్టిలైజర్స్ ఎనలైజ్ లేబరేటరీస్ అని చెప్పారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఇచ్చిన స్పెసిఫికేషన్స్ ప్రకారం వీటిని చెక్ చేస్తారు. ల్యాబ్స్‌లో సాంపుల్స్ చెక్ చేయాలి. మన దగ్గర ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి? రీజినల్ అథారిటీస్‌ను క్రియేట్ చేసి క్రింది ఇన్‌స్పెక్టర్స్‌ను క్రియేట్ చేసి రాష్ట్ర వ్యాప్తంగా వారు ఉన్నప్పుడు ఏ విధంగా ల్యాబ్ ఫెసిలిటీస్ కల్పిస్తున్నారు? బయో ఫెర్టిలైజర్స్ చాలా వరకు స్పూరియస్ ఎక్కడైనా పట్టుకున్నప్పుడు కూడా వాటి నాణ్యత పరీక్ష చేయడానికి లేబరేటరీస్ లేవు. సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయకుండా సరైన లేబరేటరీస్ క్రియేట్ చేయకుండా చట్టం తెచ్చినందువల్ల ఫలితం ఉండదు అన్నది గుర్తు పెట్టుకోవాలని తెలియజేస్తున్నాను. మీరు నూతన చట్టాన్ని తెచ్చే ముందు దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను ఖచ్చితంగా క్రియేట్ చేసే విధంగా అవసరం అయితే అదనపు డబ్బులు ఇచ్చి అయినా సరే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసినప్పుడు మీరు తయారు చేసిన చట్టానికి నిజమైన ఫలితం వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. అదే

విధంగా దీనిలో ఇక్కడ ఇంకో ప్రొవిజన్ కూడా ఉంది. అధికారులు తీసుకున్న నిర్ణయాలు ఏవైతే ఉన్నాయో వాటిని ఎక్కడా కూడా క్రింది స్థాయిలో ఇన్‌స్పెక్టర్ లెవల్లో అపీల్ చేసుకుంటే తరువాత రీజినల్ అథారిటీసుకు రావాలి. రీజినల్ అథారిటీస్ నుంచి కంట్రోలర్‌కు రావాలి. కంట్రోలర్ యొక్క నిర్ణయం పైన ఎక్కడా ఏ కోర్టులో కూడా పోకూడదని ఇవ్వడం జరిగింది. ఇది సరైనది కాదని నా అభిప్రాయం. ఎందుకంటే ఇక్కడ ఉన్న మన రాజ్యాంగ పరిధిలో మన వ్యవస్థలో ఉన్న వ్యక్తులు ఎక్కడైనా కొన్ని పొరపాట్లు జరిగినప్పుడు ఎవరైనా వ్యక్తి తప్పుడు నిర్ణయం చేసినప్పుడు దానిలో ఎక్కడా కూడా రెమిడీ లేని విధంగా ఏ కోర్టుకు వెళ్లకూడదు అన్నది ఈ చట్టంలో రావడం అన్నది సరైనది కాదు. ఖచ్చితంగా రిలీఫ్ ఉండవలసిన అవసరం ఉంది. ఎక్కడైనా క్రింది స్థాయిలో కంట్రోలర్ వరకు వెళ్లే అవకాశాం ఉంటుంది . కంట్రోలర్ యొక్క నిర్ణయాలు సరిగా లేనప్పుడు వారు మాన్యుఫాక్చరింగ్ ఏజెన్సీ కావచ్చు, ఇతరులు కావచ్చు ఎవరినీ సంప్రదించే అవకాశం లేకుండా చేయడం అన్నది ఈ చట్టంలో సరైనది కాదు.

సా.5.50

ఆయొక్క డిస్క్రెషనరీ పవర్స్ కంట్రోలర్ పరిధిలో వుంచడం సరికాదు. కాబట్టి ఖచ్చితంగా రాజ్యాంగ పరిధిలో లీగల్ రెమెడీని కనీసం ఆ స్థాయిలో కల్పించవలసిన అవసరం వుంది. లీగల్ ప్రొసీడింగ్స్‌కు వెళ్లే విధంగా , ఎవరికైనా అన్యాయం జరుగుతే అప్పీలు చేసుకునే విధంగా దీన్ని సవరించాలని మంత్రిగారిని కోరుతున్నాను. అల్టిమేట్ పవర్ దీనిలో ఏదయినా వుంటే ప్రభుత్వం దగ్గరే పెట్టుకునే పరిస్థితి వుంది. మన వ్యవస్థలో క్రింద స్థాయిలో చిన్న విషయం గురించి అవగాహన లేకుండా క్లారిఫికేషన్ ప్రభుత్వానికి వస్తే , ప్రభుత్వ యంత్రాంగం నుండి క్రింది స్థాయికి వెళ్లడానికి ఎంత సమయం పడుతుందో మనకు తెలియంది కాదు. బయో ఫెర్టిలైజర్స్ విషయంలో రైతాంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో వుంచుకొని చట్టాన్ని తేవడాన్ని మేము సమర్థిస్తున్నాము. ఈ అంశాలన్నీ ప్రభుత్వం యొక్క చెప్పుచేతల్లో, అధికారులయొక్క చెప్పుచేతల్లో వుండాలి, వారి నిర్ణయాలు పూర్తిగా సమర్థనీయం అన్న విధంగా ప్రొవిజన్స్ కొన్ని వుండడం సరి కాదు. డిస్క్రెషనరీ పవర్స్ అధికారుల చేతిలో వుండడం మంచిది కాదు. వీటన్నింటి సంబంధించి మార్పులు తీసుకురావాలని గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జలగం వెంకటరావు: అధ్యక్షా, అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ జీవన ఎరువుల చట్టం 2005 ప్రవేశపెట్టినందుకు వ్యవసాయ శాఖామాత్యులను అభినందిస్తున్నాను. మన దేశంలోనే మొట్టమొదటిసారి ఇట్లాంటి చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టంవల్ల జీవన ఎరువులకు సంబంధించి , వాటిని ఏవిధంగా వాడాలో, టెస్ట్స్ ఏవిధంగా చేయాలో, ఏవిధంగా అమ్మాలో, ధరలు ఎలా నిర్ణయించాలో, వీటన్నింటిని ప్రభుత్వం పరిశీలిస్తుంది. తద్వారా రైతులకు అన్యాయం జరగకుండా కల్తీ లేని, నాణ్యమైన జీవన ఎరువులు దొరికే అవకాశం వుంది. ఈ చట్టంలో ముఖ్యంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం ఎరువులు వున్నదీ లేనిదీ టెస్ట్ చేయడానికి కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్, లేబరేటరీ రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసినట్లుగా మంత్రిగారు చెప్పారు. అటువంటి లేబరేటరీస్ మిగతా ప్రాంతాలలో కూడా పెట్టాలని కోరుతున్నాను. జీవన ఎరువులను ఎక్కువగా ఉపయోగించడం కోసం కావలసిన ఎడ్యుకేషన్ రైతులకు చేకూర్చవలసిన అవసరం వుంది. రైతుసభల ద్వారా వారిని ఎడ్యుకేట్ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. పెనాల్టీ క్లాజెస్‌కు సంబంధించి రైతులను మోసగించే మోసగాళ్లను ప్రభుత్వం ఎలా శిక్షించవచ్చో ఆలోచించి ఆ క్లాజులు పెట్టినందుకు అభినందిస్తున్నాను. కల్తీ, విత్తనాలు ఎరువుల ద్వారా రైతులను మోసం చేసే వారికి ఇది గుణపాఠంగా వుండాలని అనుకుంటున్నాను. ప్రైస్ రెగ్యులేషన్ ద్వారా జీవన ఎరువులను ఏ ధరలకు, ఎలా అమ్మాలో నిర్ధారించడం ద్వారా రైతులను కాపాడడానికి అవకాశం ఏర్పడుతుంది. తద్వారా రైతుల ఉత్పాదనలను ఎక్కువ ధరకు మన ప్రాంతాలలో అమ్ముకోవడానికి, ఎక్స్‌పోర్ట్ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. తద్వారా రైతుల ఆదాయం, జీవన ప్రమాణం పెరిగే అవకాశం వుంటుంది. ఇప్పటివరకు ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్డర్ మాత్రమే వుండగా, అందులో బయో ఫెర్టిలైజర్స్ గురించి ఏమీ పేర్కొనలేదు. ప్రప్రధమంగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ చట్టం తెస్తున్నందుకు గర్వంగా వుంది. ఈ చట్టంలో

వున్న అన్ని అంశాల ద్వారా రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతోంది. దీన్ని అందరూ ఆమోదించాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

*డాక్టర్ కె. నగేష్ (ఆలేరు): అధ్యక్షా, దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్ర శాసనసభ ద్వారా చట్టం తీసుకురావడం కోసం ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు ఈ ప్రభుత్వాన్ని హృదయపూర్వక ంగా అభినందిస్తున్నాను. బయోఫెర్టిలైజర్స్, రైజోబియం, అజొటోబ్యాక్టర్, అజోస్పిరిలియం, పి.యస్.బి., యివన్నీ తయారుచేయడానికి మీరు చేసిన రూల్స్ చక్కగా వున్నాయి. పేజ్ నంబర్ 86లోని సెక్షన్ 17లో ఏమి చెప్పారంటే పంటలకు ఉపయోగించడం కోసం తప్ప జీవన ఎరువులను యితరత్రా ఉపయోగించడం నిషేధం అని చెప్పారు. ఆ జీవన ఎరువులను ఉపయోగించే కంజూమర్‌ను ఎవరు సెలెక్ట్ చేస్తున్నారు? మీరు యిచ్చే లేబుల్స్ మీద యిన్ని సజీవ కణాలు వుండాలని లిస్ట్ యిస్తారు. వీటిని ఉపయోగించడానికి ఆరు నెలల వ్యవధి అని వ్రాసి పెట్టారు. ఆరు నెలల వ్యవధిని గుర్తించి రైతులకు మీరు యిస్తున్నారా? లేకపోతే గుర్తించడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందా? ఎరువులను తయారుచేసేవారే రైతులను సెలెక్ట్ చేసుకుంటారా అనే పాయింట్ కూడా పెట్టి వుంటే బాగుండేది. ఆరు నెలల లోపల అంటే తయారు చేసిన తరువాత కంజూమర్ కన్సెంట్ తీసుకుని ఎలా ఆర్డర్స్ ప్లేస్‌చేస్తున్నారు? ఉపయోగించే రైతులు యింతమంది వున్నారని ఖచ్చితంగా చెప్పివుంటే ఈ బిల్లుకు మంచి విలువ వుండేది. పిహెచ్ 6.5, 7.5 అని చెబుతున్నారు. మనకున్న ఈ పరిస్థితుల్లో సమ శీతల ఉష్ణ పరిస్థితి వుందా? రైతులువుండే ప్రాంతంలో స్టోర్ చేసుకునే డీలర్స్‌ను పెట్టుకునే పరిస్థితి వుందా? వీరికి సరియగు సదుపాయాలు, కోల్డ్ స్టోరేజ్, డివిజన్‌వైజ్, రీజియన్‌వైజ్ పెట్టి, రైతులను సెలెక్ట్ చేసి చేస్తున్నామనేది నిర్దేశకాలు చేస్తే బాగుండేది. ఇప్పుడే మంత్రిగారు చెప్పారు రాజేంద్రనగర్‌లో మంచి ల్యాబ్ పెట్టామని. వాటి ద్వారా చేసే అవకాశం, కంట్రోల్ చేసే అవకాశం వుంటుందా? మన దేశంలో మొత్తం తొమ్మిది ల్యాబ్స్ వున్నాయి. రెండు సంస్థల నుండి కన్సాలిడేటెడ్‌గా, కన్‌ఫర్మేటివ్‌గా , యిన్‌ఫర్మేటివ్‌గా అందరి సర్వీసెస్ తీసుకుంటున్నామా? ఈ సర్వే చేసేటప్పుడు ప్రభుత్వపరంగా కంట్రోల్‌లో వుంటే వారు దాన్ని కూడా చూసి రెక్టిఫై చేసి సర్టిఫికేట్ యిస్తే రైతులకు, డీలర్స్‌కు సమస్యలు రాకుండా , ఎవరు మెజిస్ట్రేట్ దగ్గరకు పోకుండా వుంటారు. మరలా ఎమెండ్‌మెంట్ కొరకు శాసనసభ దగ్గరకు రావలసిన అవసరం వుండదు. దీన్ని మంత్రిగారు గమనంలోకి తీసుకోవాలి. కంజూమర్ అనే దానికి సంబంధించి క్లారిటీ వుంటే బాగుండేది. మన దగ్గర వుండే పెద్ద రైతులలో కొందరికే టెక్నికల్‌గా, ఎడ్యుకేషనల్‌గా, నాలెడ్జ్, హైటెక్ నాలెడ్జ్ వుంటుంది. యింటర్‌నేషనల్ కాన్సెప్ట్ గల రైతు బయో ఫెర్టిలైజర్స్‌ను కరెక్ట్‌గా ఉపయోగించి చక్కటి ఫలసాయం అందుకునే పరిస్థితి వుంటుంది. మన ప్రాంతంలో చిన్న రైతులు, సన్నకారు రైతులు ఎక్కువ. 80 శాతం చిన్న, సన్నకారు రైతులు, 20 శాతం పెద్ద రైతులు వుంటే, అందులో 10 శాతం మంది టెక్నికల్‌గా బయో ఫెర్టిలైజర్స్‌ను ఉపయోగించే నాలెడ్జ్‌గలవారు వున్నారు. మిగతా వారిని ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం వుంది. వీటిని గమనంలోకి తీసుకోవాలని కోరుతూ, టిఆర్‌యస్ పార్టీ తరఫున మద్దతు యిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్ స్వాగతించవలసిన బిల్. కేంద్ర పార్లమెంట్‌లో యింతకుముందు ఈ రకమైన బిల్లు ఒకదానిని ఇంట్రడ్యూస్ చేసిన పరిస్థితి వుంది. ఒక విషయం గమనించాలి అధ్యక్షా. వ్యవసాయం అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశం . ఈ రాష్ట్రానికి సంబంధించి ఏ యిబ్బంది వచ్చినప్పటికీ కేంద్రం నుండి, పార్లమెంట్ నుండి యిన్‌స్ట్రక్షన్స్ రావాలనే సాచివేత వైఖరి ప్రభుత్వానికి సరికాదు. ఈ రకమైన చట్టం తెచ్చి , బాధ్యత తీసుకుంటామని చెప్పడం స్వాగతించవలసిన అంశం . ఈ సందర్భంగా ప్రభుత్వం గమనించవలసిన అంశం ఏమంటే , జీవ సంబంధమైన క్రిమి సంహారక మందులు యిప్పటికే వచ్చాయి. మార్కెట్‌లో రెండు సంవత్సరాలకు పూర్వం అమెరికా నుండి దిగుమతి చేసుకున్న పెస్టిసైడ్స్ పంట మీద చల్లుతే వాటి ప్రభావం కనీసం పంటల మీద 20 రోజులవరకు వుండేది.

సా.6.00

---

* An asterisk before the name indicates confirmation by the Member.

దానిని బయట నుండి మనం ఇంపోర్ట్ చేసుకుని ప్యాకేజ్ చేస్తూ ఉంటే, అదే ధరలో ప్యాకేజ్ చేసి పూర్తిగా నకిలీ కూడా సప్లయ్ చేశారు. రైతుల నుండి లక్షలాది రూపాయలను దోపిడీ చేసి కోటీశ్వరులయ్యారు. రైతులు మాత్రం బాకీలపాలై, ఆత్మహత్యలకు గురయ్యారు. అందుకని కల్తీ పురుగు మందులను అరికట్టడంలో ఇది ఒక మంచి ప్రక్రియ. మంచి ప్రక్రియ అయినప్పటికీ, దీనికి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉండవలసిన అవసరం ఉంది. పటిష్టమైన యంత్రాంగం యొక్క యాజమాన్యంలో మాత్రమే సామాన్య రైతులకు ఉపయోగపడుతుంది. ఇప్పటికే వచ్చింది. రైతులు వాడుతున్నారు. సార్, మేము ఇంతకు ముందు మోనోక్రోటోఫాస్, మరొకటి, మరొకటి రసాయనిక సంబంధమైన పెస్టిసైడ్స్ వాడితే, వారం తరువాత అది పనిచేయకుండా పోయేది. జీవ ప్రక్రియ సంబంధమైనటువంటి వాటితో చేసిన మందులు వాడటం వల్ల కనీసం 15 నుండి 20 రోజుల వరకు పంట మీద ఏ తెగులు ఆశించకుండా ఉండేది. అందుచేత ఈ రకమైన ప్రక్రియతో తయారుచేసేటటువంటి వాటిలో ప్రభుత్వ పాత్ర గణనీయంగా ఉండాలి సూపర్‌వైజ్ చేసే విషయంలో గాని, మాన్యుఫ్యాక్చర్‌కు సంబంధించి గాని. లేకపోతే నష్టం జరుగుతుంది. ఈ బిల్లులోని లాస్ట్ పేజీలో ఆరు అంశాలున్నాయి. వీటిని బేరీజు వేసుకునే ఈ బిల్లు ఉంది. ఇవి చాలా ప్రధానమైన అంశాలు. మేము అనేది ఏమిటంటే, ఈ బిల్లుకు సంబంధించి ప్రభుత్వం ఏదో కొంత మంది ప్రయివేట్ వ్యక్తులు చేస్తారులే అనుకుంటే అది నామమాత్రంగా మిగులుతుంది. రైతు అప్పుల భారానికి గురవుతున్నాడు కల్తీ ఎరువులు, కల్తీ పురుగు మందులు, కల్తీ విత్తనాల వల్ల. ఇప్పటికే మోన్‌శాంట్‌కు సంబంధించి మనం బి.టి. వాడుతున్నాం. నేను అనేదేమిటంటే, వీటన్నింటిని అరికట్టడానికి ఇంకా ప్రభుత్వం ఎక్కువగా చొరవ చూపిస్తే ఉపయోగం జరుగుతుంది. వ్యవసాయ శాఖ మంత్రిగారికి తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే గత రెండు సంవత్సరాల నుండి వాడినటువంటి పెస్టిసైడ్స్ ఎన్ని ఉన్నాయో ఒకసారి చూడమనండి. ఈసారి దాంట్లో 20 శాతం పెస్టిసైడ్స్‌తోనే రైతాంగం బయట పడ్డారు. అందుకని దాదాపు 80 శాతం ఖర్చు తగ్గిపోయింది. కాబట్టి మీరు ఇంటర్‌డ్యూస్ చేస్తున్న ఈ బిల్లుతో ఆ రకమైన ప్రయోజనం రావడానికి వీలుంది. కాని మీరు ఏదో పద్ధతిలో కాస్త కనుమరిగినట్లుగా ఉంటే దొంగలు ఇల్లు దోచుకొనిపోయినట్లుగా ఉంటుంది. ప్రభుత్వం వైపు నుండి మీ పార్టిసిపేషన్ ఏమిటి? దీనికి ఏ రకమైన **answerability** ఉంటుంది? ప్రయివేట్ వ్యక్తే ఆన్సరబుల్ అంటే నష్టం జరుగుతుంది. సార్, గతంలో చాలాసార్లు చెప్పాము, పాలకులు వినిపించుకోలేదు. విత్తనాల తయారీకి సంబంధించి, యూనివర్సిటీలకు సంబంధించి, గవర్నమెంట్‌కు సంబంధించి అజమాయిషీ లేకుండా పోతే కల్తీ విత్తనాలు వస్తాయి అని చెప్పాము. ఎవరి దగ్గర పండించినా సర్టిఫికేషన్ ఇస్తే అది సర్టిఫైడ్ సీడ్ అవుతుంది. రైత నాశనం అవుతాడని చెప్పాము. అందుకని మీరు ఇప్పుడు ఆలోచించవలసింది ఏమిటంటే, ప్రభుత్వ యాజమాన్యంలో ఎక్కడైనా సరే ఈ ప్రక్రియతో మనం ఎంతో కొంత ప్రొడక్షన్ ఇస్తే, మన ప్రొడక్షన్స్‌కు ధీటుగా ప్రయివేట్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ యొక్క ప్రొడక్షన్ కూడా ఉండాలి. అప్పుడు మాత్రమే మనం అన్ని రకాలుగా సక్సెస్ అవుతాము. ప్రయివేట్ వాళ్లకు వరం కావద్దని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇప్పటికే జీవసంబంధమైన ఎరువులను వాడుతున్నారు. ఉదాహరణకు కంపోస్టు ఎరువులను వాడుతున్నాము. ఆకులు తెచ్చి, మాగాణిలో వేసే వాళ్లము. దాంతో చాలా ఉపయోగం కలిగి పంట వచ్చేది. ఆ విధంగా మనుష్యులకు హానికరంగా ఉంటుందని చెప్పి రసాయనిక ఎరువులను, రసాయనిక క్రిమి సంహారక మందులను ప్రక్కన పడేసి జీవసంబంధ ఎరువుల వాడకానికి అంటే వెనుకటి పద్ధతుల్లోకి వచ్చాము. ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి వచ్చి ఉండాలి. మన పత్తికి సంబంధించి గత రెండు సంవత్సరాలకు పూర్వం, గత సంవత్సరం కూడా అంతర్జాతీయ మార్కెటులో ప్రమాణాలను చూసినపుడు రసాయనిక సంబంధమైన కంటెంట్స్ ఎక్కువగా ఉన్నాయని చెప్పి మనల్ని అతి తక్కువ రేటుకు దోపిడీ చేసే కార్యక్రమానికి వచ్చారు. రిజక్టు చేసే కార్యక్రమానికి వచ్చారు. అందుకని ఈ పద్ధతితో రసాయనిక సంబంధమైన పద్ధతి తగ్గిపోయింది. ప్రభుత్వం ఆ రకంగా అజాగ్రత్తగా ఉంటే నష్టం జరుగుతుందని చెప్పి నేను చెప్పదలచుకున్నాను.

ఏదేమైనా సరే ఈ బిల్లు రైతాంగానికి ప్రయోజనం కల్గించే బిల్లు. దీంట్లో ప్రభుత్వ పార్టిసిపేషన్ ప్రధానంగా ఉండవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ నియంత్రణ ఉండవలసిన అవసరం ఉంది. ప్రభుత్వానికి సంబంధించి ఎక్కడెక్కడయితే ఈ అవకాశాలు ఉన్నాయో వాటిని ఉపయోగించుకోవాలి.

ఈరోజు వర్మీ కంపోస్ట్ చూడండి. దానిని మీరు ఇస్తున్నారు. కాని ఆశించిన లక్ష్యాలు సాధించలేకపోతున్నారు. అందుకని సూపర్‌విజన్ దగ్గర మీరు విఫలమవుతున్నారు. అందుకని నేను తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే, ఎ.ఓ.లు చాలా చోట్ల లేరు. మండల వ్యవసాయ అధికారులు చాలా తక్కువుగా ఉన్నారు. అసలు గ్రామీణ వ్యవసాయ అధికారులకు సంబంధించి గత ప్రభుత్వం వేయి, పద్నాలుగు వందల మందిని పెడితే, వాళ్లను తీసేశాము వారికి క్వాలిఫికేషన్లు లేవని. మరి క్వాలిఫైడ్ వాళ్లను అయినా మనం పెట్టించి చేశామా అంటే, సూపర్‌వైజ్ చేసే పరిస్థితి లేదు. ఆ రకంగా అపాయింట్ చేసే పరిస్థితులు లేవు. దాంతో రైతు ఎవరినో ఒకరిని సలహా అడిగే పరిస్థితి వస్తోంది. ప్రక్క రైతునో, చదువు వచ్చిన రైతునో లేకపోతే, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అమ్మే దుకాణదారునో సలహా అడిగే పరిస్థితి వస్తోంది. అప్పుడు ఆ వైపు నుండి తప్పుడు సలహా రాకుండా, శాస్త్రీయమైన సలహాలు ఇచ్చి రైతును ఆదుకునే విధంగా మన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని చెప్పి,ఈ బిల్లులో ఉన్న కంటెంట్స్ ప్రకారం ప్రభుత్వం తగిన విధంగా వ్యవహరించాలని తమరి ద్వారా మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి. వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులకనుగుణంగా వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాలనే అభిప్రాయంతో ప్రభుత్వం ముఖ్యంగా వ్యవసాయ శాఖామాత్యులు ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని సిపిఐ ఆహ్వానిస్తోంది.

గతంలో రసాయనిక ఎరువుల, క్రిమి సంహారక మందుల ఉత్పత్తిలో, వాడకంలో నియంత్రణ లేకపోవడం వల్ల చాలా ఇతోధికంగా ఎరువులు వాడే దశకు వచ్చాము. దాని వల్ల భూసారం తగ్గిపోవడం, కలుషిత వాతావరణం ఏర్పడటం, ఆహారపదార్థాల్లో నాణ్యత తగ్గడం మొదలైన అనుభవాలను గతంలో చూశాము. ఇంతకు ముందు అనేక రాజకీయ పక్షాల వారు వెలిబుచ్చినట్లుగా, వాటి మీద సరైన నియంత్రణ లేకపోవడం వల్ల, కల్తీ క్రిమిసంహారక మందులు తయారుకావడం, తయారుచేసే వాళ్లు కోటీశ్వరులు కావడం, వాడిన వాళ్లు దివాళా తీసి, ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనల గురించి మనందరికీ తెలుసు. అందువల్ల ఈ దశలో వాటన్నింటికి పరిష్కార మార్గంగా ఈరోజు ప్రభుత్వం జీవ ఎరువులు, జీవ క్రిమిసంహారక మందుల నియంత్రణ, నాణ్యత బిల్లును తీసుకుని వచ్చి రైతుల్ని చైతన్యవంతుల్ని చేయడానికి చర్యలు తీసుకుంటున్నది. వాటిని వాడటానికి ప్రభుత్వం ఈ బిల్లులో అనేక సూచనలు చేసింది. అయితే ఆ సూచనలు అమలుకావాలంటే వాటికి తగినంత వ్యవసాయ సిబ్బంది అవసరం. కాని అనేక ఎ.ఓ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దృష్ట్యా ఈ సిబ్బంది కొరత లేకుండా,ఆ ఖాళీలన్నింటిని నింపి, చట్టాన్ని పకడ్బందీగా రైతులకు సహకరించే పద్ధతిలో అమలుచేయాలని, అందుకు మా పార్టీ మద్దతు ఇస్తుందని ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, ఈ బిల్లులో చాలా టెక్నికాలిటీస్ పెట్టారు. ఏ విధంగా రసాయనాలు వాడాలి,ఏ విధంగా ప్యాకింగ్‌లు చేయాలి అని ఇంత టెక్నికాలిటీస్‌తో బిల్లును ఎందుకు తయారుచేశారో అర్థం కావడం లేదు. లా డిపార్టుమెంట్ ఈ బిల్లును స్క్రూటినీ చేసిందా లేదా? లేకపోతే అగ్రికల్చర్ డిపార్టుమెంటే డైరుక్టుగా ఈ బిల్లును మూవ్ చేసిందా? యాక్ట్ అంటే మీకు తెలుసు అధ్యక్షా, అందులోని ప్రతి వర్డింగ్, ఫుల్‌స్టాపులు, కామాలు చాలా జాగ్రత్తగా పొందుపరచాలి. ఏ ఒక్కటి తేడా వచ్చినా లిటిగేషన్‌కు స్కోప్ ఉంటుంది. కనుక యాక్ట్ తయారీలో చాలా జాగ్రత తీసుకోవలసిన అవసరం ఉంది ఆఖరికి ప్యాకింగ్ ఎట్లా ఉండాలో కూడా ఇందులో చెపుతున్నారు. 75 నుండి 100 మైక్రో మిలియన్ల మందం గల పాలిథీన్ బ్యాగ్స్ వాడాలని, అదే విధంగా ఎటువంటి మెటీరియల్ వాడాలో చెపుతున్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ప్యాకింగ్ మెటీరియల్ వచ్చిందనుకోండి, అప్పుడు మీరు చెప్పిన ఈ మెటీరియల్ వాడటానికి వీల్లేని పరిస్థితి ఏర్పడుతుంది ఈ చట్టం వల్ల. మీరు ఇందులో స్పెసిఫిక్‌గా చెపుతున్నారు ఏది వాడాలో. ఇంత మినిమమ్ క్వాంటిటీ వాడాలని కూడా చెపుతున్నారు. మీరు అంత మైన్యూట్‌గా వెళ్లారని నేను ఒకసారి సభ దృష్టికి తేదలచుకున్నాను అధ్యక్షా.

అదే విధంగా మీరు చూస్తే, శాంపిల్సు కలెక్షనుకి స్టెయిన్‌లెస్ స్టీల్‌నే వాడాలని అన్నారు. రేపు ఇంతకంటే బెటర్ మెటీరియల్ రావచ్చును. అప్పుడు యాక్టులో చెప్పిన విధంగా కలెక్టు చేయలేదు కాబట్టి శాంపిల్ పనికిరాదనే పద్ధతి ఉంటుంది. అలాగే 10 నిమిషాల తర్వాత దానిని బాగా ఊపాలన్నారు. అది 10 నిముషాలు కావచ్చు, 15 నిముషాలు కావచ్చు. ఈ విధంగా చిన్న చిన్న టెక్నికాలిటీస్ ఎందుకు దీనిలోకి తెచ్చారో అర్థం కావడం లేదు. దీని యూసేజ్ ఎట్లా ఉండాలి? వాడకం దార్లకు direction for the use of bio-fertilizers అని యాక్టులో పెట్టుకోవాలి. తర్వాత ఎట్లా వాడుకోవాలి, ఎక్స్‌పెయిరీ డేట్లు, సన్‌లైటులో ఎక్స్‌పోస్ చేయవద్దు అంటూ, is it necessary all these things in the Act?

నా ఎక్స్‌పీరియెన్సు ఒకటి చెబుతాను. రెవెన్యూ డిపార్టుమెంటుని కంప్యూటరైజ్ చేసేప్పుడు టోటల్‌గా కంప్యూటరైజు చేసి, స్టేట్‌లో ఇంట్రడ్యూస్ చేశాము. ఒకతను లిటిగేషను వేశాడు. కంప్యూటర్ అనే మాట యాక్టులో ఎక్కడా పెట్టలేదు, కాబట్టి రిజిస్ట్రేషన్సును ఆపేయ్యాలని అన్నాడు. యాక్టులో క్లియర్‌గా చేతిరాతతో దస్తావేజులు రాయవలెను, లేక టైపు కొట్టవలెను అని ఉంది తప్ప కంప్యూటర్ అన్న మాట వాడలేదు. కాబట్టి కంప్యూటర్‌తో రిజిస్ట్రేషను చేయకూడదని అడ్డు పెట్టారు. తర్వాత కంప్యూటర్ అనే మాట యాక్టులో చేర్చవలసి వచ్చింది.

కనుక ప్రతి చిన్న దానికీ ఇంత డీటెయిల్డుగా, ఫెర్టిలైజర్సు, దానికి కావలసిన క్వాంటిటీ, కెమికల్సు, ప్యాకింగు, దానికి కావలసిన టెస్టింగ్ మెటీరియల్, దానిలో ఏ మెటీరియల్ వాడాలి, డైరెక్షన్సు – ఇన్ని అవసరమా యాక్టులో? దీనిని ఆలోచించాలి. Regulation is required. ఇంత టెక్నికాలిటీస్‌లోకి పోతే రేపు లిటిగేషన్సు రావడానికి భవిష్యత్తులో అవకాశం ఉంటుంది. యాక్టు శాశ్వతంగా ఉంటుంది. భవిష్యత్తులో మెటీరియల్ ఛేంజ్ కావచ్చు. స్పెసిఫై చేసి, రూల్సులో పెట్టుకోండి. ఇంత పెద్ద పుస్తకం పెట్టి, యాక్టు పాస్ చేయించుకుంటున్నారు. దానిలో లీగల్ లిటిగేషన్సుకి స్కోప్ ఇస్తున్నారు. మంత్రి గారి దృష్టికి తెస్తూ, దీనిని ఏ విధంగా సరి చేసుకుంటారని అడుగుతున్నాను.

శ్రీ పి. శశిధర రెడ్డి : అధ్యక్షా, ప్రధానంగా ఎరువుల వాడకాన్ని నెమ్మదిగా తగ్గిస్తూ జీవ సంబంధమైన పదార్థాలు, ఎరువులను వినియోగంలోకి తీసుకురావడానికి, ముఖ్యంగా రైతుకు ఆర్థిక భారం తగ్గడానికి ఉద్దేశించబడింది ఈ బిల్లు. ప్రధానంగా ఇప్పుడు వాడుతున్న ఫెర్టిలైజర్సు వల్ల ఎంతో ఆర్థిక భారం రైతు మీద పడుతోంది. ఆ భారం రైతుకు పడకుండా, హెల్తుకి నష్టం కలగకుండా తెచ్చిన ఈ బిల్లును సంపూర్ణంగా స్వాగతిస్తూ, ఇది ప్రధానంగా రైతు సంక్షేమ ప్రభుత్వం. ఇది పూర్తిగా రైతుకు సంబంధించి, రైతు పై పడే ఆర్థిక భారాన్ని పూర్తిగా తగ్గించే బిల్లు కాబట్టి దీనిని స్వాగతిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలు. నరేంద్ర గారు, జలగం వెంకటరావు గారు, నగేష్ గారు, నరసింహయ్య గారు, వెంకటరెడ్డి గారు, దేవేందర్ గౌడ్ గారు, శశిధర రెడ్డి గారు అందరూ ఏకగ్రీవంగా దీనిని సపోర్టు చేశారు. వాళ్లందరికీ ధన్యవాదాలు కాకపోతే కొన్ని సూచనలు చేశారు. మాట్లాడిన వాళ్లు, మాట్లాడని వాళ్లు అందరూ దీనిని బలపరిచారు. కొన్ని సజెషన్సు, కొన్ని వాళ్లకున్న అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రైస్ రెగ్యులేషను ప్రభుత్వమే ఎందుకు ఉంచుకుంది, ఎంత వరకూ అది సమంజసం అన్నారు. ఉంచుకోకపోతే ఇప్పటికే బి.టి. కాటన్ సీడ్ చూస్తున్నాము. మాన్యుఫేక్చరింగ్ కాస్టు రూ.400 కంటే ఎక్కువ కావడం లేదు. రూ.1800 కి అమ్ముతూ వుంటే ప్రేక్షకపాత్ర వహిస్తున్నాము. అలా కాకూడదని ధరను నియంత్రించే పరిస్థితి ప్రభుత్వమే తీసుకోవాలని, కేవలం రైతు సంక్షేమం కొరకు చేస్తున్నది.

అదే విధంగా డిస్ట్రిబ్యూషన్ కంట్రోల్ కూడా. ఈ రోజు దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము. ప్రచారం చేస్తున్నాము. రైతులలో అవగాహన కల్పిస్తున్నాము. ఒకసారి చూస్తే ఈ రోజు ఈ కెమికల్ పెస్టిసైడ్సు అనేవి 1999-2000 వ సంవత్సరంలో 5,054 మెట్రిక్ టన్నులు వాడే వాళ్లం. అది రానురాను తగ్గి 2004-05 టన్నులకు తగ్గింది. ఆ విధంగా సగానికి సగం పెస్టిసైడ్సు కన్సంప్షను తగ్గింది. ఈ సంవత్సరం ఇంకా బాగా తగ్గిపోతుంది. ఖరీఫ్‌కు 800 మెట్రిక్ టన్నుల పెస్టిసైడ్సు మాత్రమే ఉపయోగించాము. దీనిని బట్టి దీని ప్రాధాన్యత అర్థం అవుతుంది. భవిష్యత్తులో బయోఫెర్టిలైజర్సు గాని, బయో పెస్టిసైడ్సు గాని, ఆర్గానిక్ ఫెర్టిలైజర్సు గాని చాలా ప్రాధాన్యత కలిగిఉంటాయి. అందువల్ల ఎవరో వాళ్లకు ఇష్టం వచ్చినట్లు ఆ డిస్ట్రిబ్యూషనును పెట్టుకోకుండా ప్రభుత్వమే కంట్రోల్ చేసి, కెమికల్ ఫెర్టిలైజర్సును నియంత్రించే అధికారం ప్రభుత్వం వద్ద ఉంది. ఈ ఉద్దేశ్యమే తప్ప ఇంకొకటి కాదు.

అదే విధంగా రిజిస్ట్రేషను చేసే అధికారి ఎవరన్నారు. కమిషనరు అగ్రికల్చర్ రిజిస్ట్రేషన్ చేసే అధికారి. ఇన్స్‌పెక్షను చేసే అధికారాలు ఎవరికుంటాయన్నారు. మండల స్థాయిలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్. Invariably, he is a graduate in Agriculture. అతని తర్వాత అపీల్ జాయింట్ డైరెక్టరు వద్ద ఉంటుంది. ఈ పర్పస్ కోసమై డైరెక్టరేట్‌లో ఉంటారు. దీనిలో కోర్టుకు పోకూడదని ఏమీ లేదు. కోర్టుకు కూడా వెళ్లవచ్చు. With all good faith కోర్టుకు పోవలసిన అవసరం లేదని అన్నాం. కోర్టుకు పోకుండా మేము నియంత్రించలేము. మండల అగ్రికల్చర్ ఆఫీసర్సు నుంచి అపీల్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది.

ల్యాబ్ ఏర్పాటు చేసుకోలేదని సూచన చేశారు. రాజేంద్రనగరులో ఒక చక్కని లేబరేటరీని బయో ఫెర్టిలైజర్, బయో కెమికల్స్‌కు సంబంధించి ముఖ్యమంత్రి గారు రైతులకు అంకితం చేశారు. దీని ద్వారా ఎక్స్‌పోర్ట్సుకు అవకాశం ఉంటుందా అన్నారు. ఖచ్చితంగా ఉంటుంది. ఈ పెస్టిసైడ్సు రెసిడ్యూస్ ఎక్కువ ఉన్నందువల్ల అనేక సందర్భాలలో మనం ఎక్స్‌పోర్టు చేసినవి రిటర్న్ అయినవి కూడా చూశాం. అలా కాకూడదనే ఉద్దేశ్యంతో ఎక్కువ ప్రమోట్ చేస్తున్నాము. ఈ రోజు తప్పకుండా దాని ఉపయోగం ఉంటుంది. పట్టణ ప్రాంతాలలో అయితే ఈ రోజు పెస్టిసైడ్సు రహితంగా పండించిన వాటికి బయోపెస్టిసైడ్సు, బయో ఫెర్టిలైజర్సుతో పండించిన వాటికి ఎక్కువ డిమాండు ఉంది. భారతదేశంలో పండించిన వాటికే కాకుండా ఇతర దేశాల నుంచి దిగుమతులైనవి కూడా చూస్తున్నాము. వీటిని అగ్రిమెంటులో నియంత్రించడానికి అవకాశం ఉంటుంది.

6 నెలల ఎక్స్‌పెయిరీ ఎట్లా తెలుస్తుంది అన్నారు. లేబుల్ మీద డేట్సు స్పష్టంగా వేస్తున్నారు. ఏ తేదీన ఎక్స్‌పెయిర్ అవుతుందో, ప్రమాణాలు కూడా ఏది ఏలా ఉండాలని, ఉదాహరణకి, ప్రతి గ్రాము క్యారియర్‌కు కోటి నిర్దిష్టమైన జీవ సూక్ష్మ కణాలు ఉండాలి అని. పి.హెచ్. అనేది 6.5 నుంచి 7.5 వరకూ ఉండాలని. ఎక్స్‌పెయిరీ వ్యవధి కూడా 6 నెలలు ఉండాలి. 6 నెలల లోపున దీనిని ఉపయోగించాలని పెట్టాము. దీనిని తయారు చేసే వారికే కాక ఉపయోగించే వారికి కూడ బాధ్యత ఉంటుందని తెలియజేయడానికి లేబుల్స్‌లో స్పష్టంగా ఉండాలని చట్టంలో తీసుకురావడం జరిగింది. వాడకంలో రైతాంగాన్ని ఎడ్యుకేట్ చేయాలని సూచించారు. తప్పకుండా ఆ ప్రక్రియ ప్రారంభించాము. రైతు చైతన్య యాత్రలో గాని, సదస్సులో గాని సైంటిస్టులు 700 మంది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇద్దరు ముగ్గురును అగ్రికల్చర్ యూనివర్సిటీ వారిని ఎలొకేట్ చేయడం జరిగింది.

సా.6.20

నకిలీలను నివారించాలని అన్నారు. ఈ చట్టం ప్రధానోద్దేశ్యం నకిలీలను నివారించాలనే. డిపార్ట్‌మెంట్ యాక్టివ్‌గా వుండాలని అన్నారు, అది ఖచ్చితంగా చేస్తాము. ఇప్పటికే కొంతవరకూ చేసాము, ఇంకా మీ ఎక్స్‌పెక్టేషన్స్‌కు తగినట్లుగా చేస్తాము. ఇక ఆర్గానిక్‌ఫెర్టిలైజర్స్, మాన్యూర్స్‌కు సంబంధించి మాట్లాడారు. ఈ ఆర్గానిక్‌ఫెర్టిలైజర్స్, మాన్యూర్స్‌కు సంబంధించి ఎవరూ డెఫైన్ చేయలేదు. ప్రత్యేకించి మనకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు చేయాలి కాని ఇంత వరకూ ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్,

మాన్యూర్స్‌కు సంబంధించి ఏమీ రాలేదు. ఆ విధంగా వచ్చినట్లయితే కనుక దానికి అనుగుణంగా ఒక చట్టం కూడా తీసుకురావడం జరుగుతుంది.

ఇక స్టాఫ్ తక్కువగా వున్నారన్నారు. మీ దృష్టికి ఈ సందర్భంగా తీసుకువస్తున్నాను, మొన్ననే 272 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆర్డర్స్ ఇచ్చాము, అందులో 230 మంది జాయిన్ అయ్యారు, మిగిలిన వారు 20 వ తేదీ లోపల జాయిన్ కాబోతున్నారు. మరొక 156 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇస్తున్నాము. 491 ఎ.ఇ.ఒ. పోస్టులను నింపుకునేందుకు కలెక్టర్లకు పర్మిషన్ ఇచ్చాము, వారు అప్పుడే నోటిఫికేషన్లు కూడా ఇచ్చారు. ఈ నెలాఖరుకల్లా అన్ని పోస్టులూ ఫిలప్ అవుతాయి, వేకెన్సీలు ఏమీ వుండవు.

ఇంకొక అప్రెహెన్షన్ ఏమిటంటే ఈ బిల్లు లా డిపార్ట్‌మెంట్‌లో స్క్రూటినైజ్ అయిందా అని అడిగారు. లా డిపార్ట్‌మెంట్‌లో స్క్రూటినైజ్ అయింది, మేము తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలూ కూడా తీసుకోవడం జరిగింది. ఇంత తీవ్రంగా వుండాలా అన్నారు. దాని ఉద్దేశ్యం లివింగ్ ఆర్గానిజమ్ అనేదానిని మనం నిర్దేశించేది కాదు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు ఎవైతే స్టాండర్డ్స్ నిర్దేశించారో, వాటిని అక్కడ వుంచడం జరిగింది. ఇవన్నీ వాడకందారు కంటే మాన్యుఫాక్చరర్ చాలా జాగ్రత్తగా వుండాలనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. సభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించినందుకు, సపోర్ట్ చేసినందుకూ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, వారు చేసిన సూచనలను రూల్స్ ఫ్రేమ్ చేసేటపుడు క్రోడీకరించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. దీని ద్వారా రైతుకు నకిలీ బాధ లేకుండా నాణ్యతతో, ఖర్చు తగ్గించే విధంగా కెమికల్ పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ బారి నుంచి రక్షించి, ఆర్గానిక్ అండ్ బయో ఫెర్టిలైజర్స్‌ను, పెస్టిసైడ్స్‌ను ప్రమోట్ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య మాత్రమే ఇదని తెలుపుకుంటూ, మరొకసారి అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఇప్పటికీ మినిస్టర్‌గారు దీనికి టోటల్ డిటెయిలింగ్ వుండాలనే ధోరణిలోనే మాట్లాడుతున్నారు. ఈ యాక్ట్ వల్ల వచ్చే ఇబ్బందుల గురించి మీకు భవిష్యత్తులో తెలుస్తుంది. ఇప్పటికీ మీరు ఒక సింగిల్ వర్డ్‌తో మెన్షన్ చేయవచ్చు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు మెన్షన్ చేసినట్లుగా అని మీరు ఒక్క పదం పెట్టేస్తే సరిపోతుంది తప్ప ఇంత డిటెయిల్డ్‌గా అక్కర లేదని నా అభిప్రాయం. మీరు ప్యాకింగ్ మెటిరియల్‌తో సహా, వాడే మెటీరియల్‌తో సహా స్పెసిఫై చేసారు, ఎన్ని గ్రాములు వుండాలని కూడా మీరే పేర్కొంటున్నారు. రేపు ఫ్యూచర్‌లో ఎన్నో రకాలైన కంపోజిషన్స్‌తో, రకరకాలైన ప్యాకింగ్స్‌తో వస్తాయి.

అందువల్ల లేనిపోని లిటిగేషన్లు వస్తాయి. స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేసేలా చూడడానికి కొన్ని ఆర్గనైజేషన్స్ వున్నాయి. ఆ స్టాండర్డ్స్‌ను మెయిన్‌టెయిన్ చేసేలా చూసే బాధ్యత వారిది. ఏ స్టాండర్డ్స్‌నైతే వారు సర్టిఫై చేస్తారో, ఆ స్టాండర్డ్స్‌లో వుండాలని ఒక్క మాట పెడితే సరిపోతుంది తప్ప మనం ఇక్కడ కెమికల్ ఇంజనీర్లులాగ కూర్చొని టెక్నికల్ డిటెయిల్స్ చూడనక్కర లేదు. ఇంత స్పెసిఫిక్‌గా యాక్ట్‌ను పాస్ చేయడం వల్ల ఫ్యూచర్‌లో ప్రాబ్లమ్స్ వస్తాయి. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ వున్నారు. భవిష్యత్తులో బయో ఫెర్టిలైజర్స్ వాడకం బాగా పెరగవలసిన అవసరం వుంది. ఎంటైర్ వరల్డ్‌లో పెరుగుతోంది, మన దగ్గరా పెరగాలి. ప్రైస్ రెస్ట్రిక్షన్ గవర్నమెంట్ దగ్గర పెట్టుకుంటే మన అఫిషియల్స్ లెక్కలు వేసి, ఇంతకంటే ఎక్కువ అమ్మడానికి వీలు లేదని స్టాండర్డైజ్ చేసేస్తారు. అందువల్ల మార్కెట్‌లోకి కొత్త కంపెనీలు రావు కాబట్టి కాంపిటీషన్ వుండదు. మార్కెట్‌లో కాంపిటీషన్ రాకపోతే ఎక్స్‌పాన్షన్‌కు స్కోప్ పోతుంది. మనం పోటీ ప్రపంచంలో వున్నాము. Let the market forces take their own forces.

ఇంకా కొన్ని సీడ్స్ గురించి చెప్పారు. ఆ సీడ్స్‌కు కొన్ని లిమిటేషన్లు వున్నాయి. మనం పేటెంట్ రైట్ అని ఇవ్వడం లేదు. మీరు చేసిన దాంట్లో పేటెంట్ వున్నపుడు, మీ ప్రైస్ డిటర్మినేషన్‌లో ఇబ్బందులు ఏర్పడతాయి. పేటెంట్ లేనపుడు, మార్కెట్‌లో ఎవరైనా ఎంటర్ అయ్యే అవకాశం వున్నపుడు, ఆ స్కోప్‌ను మీరు క్లోజ్ చేసేస్తే, ప్రైస్ ఫిక్సేషన్ గవర్నమెంట్ చేతిలో పెట్టుకుంటే ఎట్లా కాంపిటీషన్ వస్తుంది ? ఇది కొంచం ఎన్‌లైటెన్ చేయాలని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఈ చట్టం తయారు చేయడానికి దాదాపు ఒక సంవత్సరం పట్టింది. ఇదేదో రాత్రికి రాత్రి మేము చేసింది కాదు. దీని గురించి మేము అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్టులతో మాట్లాడాము, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వ్యవసాయ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్ చాలా వున్నాయి, వారితో మాట్లాడాము, అధికారులతో మాట్లాడాము, లా డిపార్ట్‌మెంట్స్‌నూ, కేంద్ర ప్రభుత్వం వారినీ కూడా సంప్రతించాము. ఇవన్నీ చేసిన తరువాతే ముందుకు వెళ్లడం జరిగింది. ఈ రోజు బయోటెక్నాలజీ ఎంత సూక్ష్మమైందో అంతే సమానమైంది బయో ఫెర్టిలైజర్స్ అనేది కూడా. అందుకోసం ప్రతి టెక్నికల్ యాస్పెక్ట్ కూడా ఇందులో పొందుపరచకపోతే దీని మెయిన్టెయినబిలిటీలో ఇబ్బందవుతుందని వీరందరూ బాగా లోతుగా ఆలోచించి, చర్చించిన తరువాతనే మాకు గైడ్ చేసారు. ఈ టెక్నికల్ టెరమ్స్ నాకూ తెలియవు. నేను మంత్రయిన తరువాత నాకు అన్నీ తెలిసిపోయాయని చెప్పడానికి నేను తయారుగా లేను. అనేక సందర్భాలలో అనేక రౌండ్స్ టాక్స్ జరిగాయి. We did not leave any stone unturned. వారు చెప్పిన తరువాత అన్ని జాగ్రత్తలూ తీసుకోవడం జరిగింది. అందువల్ల ఏ ఇబ్బందీ వుండదని అనుకుంటున్నాను.

మన రాజ్యాంగాన్నే 100 సార్లు మార్చుకున్నాము. తప్పని పరిస్థితి వచ్చినట్లయితే సవరించుకునేందుకు మనకు స్వేచ్ఛ వుంటుంది. ఇక రెండోది ప్రైస్ ఫిక్సేషన్ విషయానికి సంబంధించి, మరీ ఎక్కువగా వుంది, ఇష్టం వచ్చినట్లుగా పెడుతున్నారని మా దృష్టికి వచ్చింది. ఎక్కడో ఒక చోట కంట్రోల్ పెట్టాలి. ఏదో పెద్దన్నయ్య పాత్ర ప్లే చేయాలని కాదు. స్టాండర్డ్‌గా వుండే కంపెనీలు రావాలి, నకిలీలు, సబ్ స్టాండర్డ్‌గా వుండేవి రాకూడదని తీసుకొచ్చాము. ప్రైస్ నిర్దేశించి, మార్కెట్‌కు రాకుండా చేయడానికి కాదు. ఖచ్చితంగా వాటిని ప్రమోట్ చేస్తాము. ఈ మార్కెట్‌లో ఎవరైతే సర్వైవ్ అవుతారో, వారే చేసుకోగలుగుతారు. ఏదో ఒక చోట నియంత్రించకపోతే తప్పవుతుందనే ఉద్దేశ్యంతో చాలా జాగ్రత్తగా ఆలోచించి తీసుకొచ్చాము. దీనిని అన్ని కంపెనీలనూ ప్రమోట్ చేయడానికే తీసుకొచ్చాము తప్ప, డిస్కరేజ్ చేయడానికి కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను, వారికి వున్న అపోహలను తొలగించడానికే ఈ విషయాలను చెబుతున్నాను.

MR. SPEAKER: The question is:

"That the Andhra Pradesh Bio-Fertilizers (Monitoring and Quality Control) Bill, 2005 (LA.Bill No. 30 of 2005) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: Now I shall put the clauses to vote. There is one Non-Official amendment to Clause 2.

SRI G. KISHAN REDDY: I beg to move that:

"In sub-clause 10 (iii) for the words "on the label is not displayed" substitute "on the lable is not displayed (including publishing in Telugu and Urdu)"

MR. SPEAKER: Motion moved. Now the question is that:

"In sub-clause 10 (iii) for the words "on the label is not displayed" substitute "on the lable is not displayed (including publishing in Telugu and Urdu)"

(PAUSE)

The Amendment was lost.

MR. SPEAKER: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

MR. SPEAKER: There are no amendments to Clauses 3 to 8 and they are before the House.

The question is:

"That Clauses 3 to 8 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 3 to 8 were added to the Bill.

MR. SPEAKER: There is one Non-Official amendment to clause 9.

SRI KOMIREDDI RAMULU: I beg to move that:
"For the words "30 (thirty) days" substitute "15 (fifteen) days"

MR. SPEAKER: Motion moved. Now the question is that:

"For the words "30 (thirty) days" substitute "15 (fifteen) days"

(PAUSE)

The Amendment was lost.

MR. SPEAKER: The question is:

"That Clause 9 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 9 was added to the Bill.

MR. SPEAKER: There are no amendments to Clauses 10 and 11 and they are before the House.

The question is:

"That Clauses 10 and 11 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 10 and 11 were added to the Bill.

MR. SPEAKER: There is one Non-Official amendment to clause 12.

SRI KOMIREDDI RAMULU: I beg to move that:

"Add the following as sub-clause (3) after sub clause (2)
"However, farmers or DWACRA Groups who manufacture Bio-fertilizer in the traditional means get exemption from all the above."

MR. SPEAKER: Motion moved. Now the question is that:

"Add the following as sub-clause (3) after sub clause (2)
"However, farmers or DWACRA Groups who manufacture Bio-fertilizer in the traditional means get exemption from all the above."

(PAUSE)

The Amendment was lost.

MR. SPEAKER: The question is:

"That Clause 12 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 12 was added to the Bill.

MR. SPEAKER: There are no amendments to Clauses 13 to 34 and they are before the House.

The question is:

"That Clauses 13 to 34 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 13 to 34 were added to the Bill.
సా.6.30

**NEW CLAUSE 35**

There is one Official Amendment for adding the following as Clause 35 after Clause 34:

"35. The Andhra Pradesh Bio-fertilizers (Monitoring and Quality Control) Ordinance, 2005 is hereby repealed"

The question is:
"that The Andhra Pradesh Bio-fertilizers (Monitoring and Quality Control) Ordinance, 2005 is hereby repealed" is before the House"

(Pause)

The Motion was adopted and the official amendment was added to the Bill.

**CLAUSE 1**

There is one Official Amendment to Clause 1 given notice of by Sri N. Raghuveera Reddy, Minister for Agriculture.

For sub-clause (3) of Clause 1 substitute the following:

"(3) it shall be deemed to have come into force with effect on and from the 21st November, 2005"

The question is:

"(3) it shall be deemed to have come into force with effect on and from the 21st November, 2005" is before the House

(Pause)

The Motion was adopted and the official amendment as amended was added to the Bill.

**<u>CLAUSE 2, ENACTING FORMULA AND LONG TITLE</u>**

There are no amendments to Clause 2, Enacting Formula and Long Title and they are before the House

(Pause)

The Motion was adopted and the Clause 2, Enacting Formula and Long Title do stand part of the Bill.

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Bio-Fertilisers (Monitoring and Quality Control) Bill, 2005 be passed"

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Bio-Fertilisers (Monitoring and Quality Control) Bill, 2005 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

### 4. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (మూడవ సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.36)(ఆమోదించబడినది)

SRI K.LAXMINARAYANA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Third Amendment) Bill, 2005 be taken into consideration"

MR.CHAIRMAN: Motion moved.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :– అధ్యక్షా, ఇది చిన్న అమెండ్‌మెంట్. 1996వ సంవత్సరంలో, '12 'ఎ'ని చట్టములో ఇన్‌కార్పోరేట్ చేశారు. కోఆపరేటివ్ లయబిలిటీస్ అండ్ ప్రాపర్టీస్‌ని, నాన్ కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి ట్రాన్స్‌ఫర్ చేయడానికి 1996వ సంవత్సరంలో '12 'ఎ'ని ఇన్‌కార్పోరేట్ చేశారు. దీంట్లో ఉన్న రూల్స్‌లో క్లాజ్ 'హెచ్' లో 'బెస్ట్ ఆఫర్' కి ఒక డెఫినిషన్ ఇవ్వకపోవడం వల్ల, హై కోర్టు డివిజన్ బెంచ్ యొక్క ఆర్డర్ పై 'బెస్ట్ ఆఫర్' అనే దానికి ఒక డెఫినిషన్ ఇవ్వడం జరిగింది. ఇంతకు

ముందు బెస్ట్ ఆఫర్ మీన్స్ 'బెస్ట్ సాటిస్‌ఫైడ్' అని ఉండడం వల్ల రిజిస్ట్రార్‌కి డిస్క్రిమినేటీవ్ అధికారాలు ఉండేవి. ఇప్పుడు వాటిని తిసి వేసి, ఈ అమెండ్‌మెంట్ ద్వారా ఆఫర్ మీన్స్ 'హయ్యస్ట్ ఆఫర్' అనే దానికి ఒక డెఫినిషన్ శ్యాటిస్‌ఫై చేస్తున్నారు. ఈ అమెండ్‌మెంట్ ద్వారా చేస్తున్నారు. ఈ అమెండ్‌మెంట్ పై డిస్కషన్ చేయాల్సిన అవసరం ఉందని నేను అనుకోవడం లేదు. ఈ బిల్‌ని ఏకగ్రీవంగా ఆమెదించాలని కోరుతున్నాను.

శ్రీ కె. కళావెంకటరావు :- మేము ఈ బిల్‌కి సపోర్టు తెలియజేస్తున్నాము. డిస్కషన్ లేకుండా ఆమోదించాల్సిందిగా కోరుతున్నాము.

The question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Third Amendment) Bill, 2005 be taken into consideration"

(Pause)

The Motion was was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 1, ENACTING FORMULA AND LONG TITLE**

There are no amendments to Clauses 2 & 1, Enacting Formula and Long Title and they are before the House.

(Pause)

Clauses 2 & 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

SRI K.LAXMINARAYANA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Third Amendment) Bill, 2005 be passed"

MR.CHAIRMAN: The question is"

"That the Andhra Pradesh Co-operative Societies (Third Amendment) Bill, 2005 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on Friday, the 09th December, 2005.

(The House then adjourned at 6.36 p.m. to meet again at 8.30 a.m. tomorrow i.e. on Friday, the 09th December, 2005.)